



నేటి దినపత్రిక

సూర్య

ఉత్తరాంధ్ర

ఆదివారం 15-12-2024 పేజీలు 11

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం


## వైభవంగా శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి

# నిత్య కల్యాణం





విశాఖపట్నం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్

దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణం శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింప జేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమ శాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచ నాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధా రణ, నూతన మిగతా 2లో

# ప్రతి ఒక్కరూ ఇంధన వనరులను పొదుపు చేయాలి

## ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి



విశాఖపట్నం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్

ఇంధన వనరులను పొదుపు చేయాలని, రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేసుకోవాలని ఏపీఈపీడీసీఎల్ వినియోగదారులకు సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి పిలుపిచ్చారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను పురస్కరించుకొని సీఎండీ విద్యుత్ పొదుపుకు సంబందించిన గోడపత్రికలు, కరపత్రాలను శనివారం సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ భావితరాల అవసరాల దృష్ట్యా ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరూ ఇంధన వనరులను వృధా చేయరాదని, విద్యుత్ పొదుపు తప్పనిసరిగా పాటించాలని వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని 11 జిల్లాల్లో విద్యుత్ పొదుపు వారోత్సవాలను డిసెంబర్ 14 నుంచి 20 వరకు పెద్దఎత్తున నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యుత్ మిగతా 2లో

## ఎన్నికైన సభ్యులంతా రిజర్వాయర్లు,

# చెరువుల అభివృద్ధికి కృషి చెయ్యాలి..

## స్పీకర్ అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్

రాష్ట్ర వ్యాప్తంగా సాగు నీటి సంఘాల ఎన్నికలు జరిగాయి. అనకాపల్లి జిల్లాలోని నర్సీపట్నం నియోజకవర్గంలో నీటి సంఘాల ఎన్నికలు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 365 మంది సభ్యులు ఏకగ్రీవంగా గెలుపొందారు. ముఖ్యంగా తాండవ రిజర్వాయర్ మేజర్ ప్రాజెక్టుకు సంబంధించి 13 సెగ్మెంట్లలో 153 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నర్సీపట్నం పరిధిలోని రావణపల్లితో పాటు 36 నీటి సంఘాలలో 212 మంది కూడా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. గెలుపొందిన సభ్యులు స్పీకర్ అయ్యన్న పాత్రుడుని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు వారిని స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఎన్నిక కాబడిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, కొత్తగా ఎన్నికైన మిగతా 2లో

# లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వర న్యాయం

## జిల్లా కోర్టు ఇన్చార్జి ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగేశ్వరరావు




విశాఖపట్నం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్

దేశ అత్యున్నత న్యాయ స్థానం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న లోక్ అదాలత్‌ల ద్వారా బాధితులకు సత్వర న్యాయం లభిస్తుందని, ఇలాంటి వేదికలను కక్షిదారులు తప్పక సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కోర్టు ఇన్చార్జి ప్రధాన న్యాయ మూర్తి, నాల్గో అదనపు సెషన్స్ జడ్జి ఎం. నాగేశ్వరరావు పేర్కొన్నారు. బాధితులకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకు గాను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిత్యం పని చేస్తోందని గుర్తు చేశారు. జాతీయ లోక్ అదాలత్ ప్రారంభోత్సవ కార్యక్రమం స్థానిక కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవాసదన్ వద్ద శనివారం ఉదయం జరిగింది. జిల్లా కోర్టు ఇన్చార్జి మిగతా 2లో

# పైడిభీమవరం పారిశ్రామిక వాడకు కొత్త జీవం

## మంత్రి కొండపల్లి శ్రీనివాస్



2లో

# ఉపమాకలో 16వ తేదీ నుండి ధనుర్మాసోత్సవాలు

నక్కపల్లి ,డిసెంబర్ 14, మేజర్‌న్యూస్

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతముపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈనెల 16వ తేదీ సోమవారం నుండి ధనుర్మాస ఉత్సవములు ప్రారంభం అవుతాయి. దీనిలో భాగంగా 16వ తేదీ ఉదయం గరుడాద్రి పర్వతంపై వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి మూల విరాట్‌కు ప్రత్యేక అభిషేకము అనంతరము ధనుర్ లగ్న ప్రవేశమును మిగతా 2లో





# టూరిజం అభివృద్ధికి ఆంధ్ర - కాశ్మీర్ పరస్పర సహకారం



విశాఖపట్నం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్

టూరిజం రంగంలో కాశ్మీర్ పర్యాటకులను ఎంతగా ఆకర్షిస్తుందో ఆంధ్రప్రదేశ్ కూడా అదేవిధంగా అందరి దృష్టిని తనవైపు మరలచుకుంటుందని కాశ్మీర్‌కి చెందిన ట్రావెల్ ఏజెన్సీ సంఘ నేతలు ఐటో చైర్మన్ (కాశ్మీర్) నజీర్ షా, ఏడిటిఓఐ చైర్మన్ (కాశ్మీర్) మీర్ అన్వర్ అభిప్రాయపడ్డారు. ఎత్తైన మంచు కొండలు, చూడ చక్కని ప్రదేశాలు, జలపాతాలు, అడ్వెంచర్ టూరిజంతో కాశ్మీర్ అలరారుతుంటే ఆంధ్రప్రదేశ్ అన్ని రకాల హంగులతో పర్యాటకులను ఆకట్టుకుంటుందన్నారు. శనివారం ఉదయం హోటల్ గ్రీన్ పార్క్‌లో జరిగిన సమావేశంలో ఈ ప్రతినిధులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో టెంపుల్ టూరిజం, అడ్వెంచర్ టూరిజం, హిల్ టూరిజం, బీచ్ టూరిజం, స్పా టూరిజం, డెస్టినేషన్ వెడ్డింగ్ లకు విపరీతంగా ఆదరణ పెరిగిందన్నారు. విశాఖలో తాము మూడు రోజులు పాటు పర్యటించామని మిగతా 2లో



కేంద్ర రోడ్లు రవాణా జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరిని శనివారం కలిసి పినగాడి నుంచి కె.కోటపాడు, దేవరాపల్లి కలుపుతూ పాడేరు వరకు ఉన్న రోడ్డుని ఫోర్ లైన్ రోడ్డు కింద అభివృద్ధి చేయాల్సిందిగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ మాడుగుల శాసన సభ్యులు బండారు సత్యనారాయణమూర్తి కోరారు. (విశాఖపట్నం - మేజర్‌న్యూస్)

# ఉక్కు కార్మికులపై తక్షణం యాజమాన్య వైఖరి మారాలి




విశాఖపట్నం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్

ఉక్కు ఉత్పత్తులపై అకుంఠిత దీక్షతో పనిచేస్తున్న ఉక్కు కార్మికులపై తక్షణం యాజమాన్యం తన వైఖరిని మార్చుకోవాలని స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్ డిమాండ్ చేశారు. నేడు ప్లాంట్‌లో సిఎంఎస్ పాయింట్ వద్ద స్టీల్ సిఐటియు ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జె అయోధ్యరామ్ మాట్లాడుతూ ప్రభుత్వ యాజమాన్యాలు ఉత్పత్తికి అనుకూల పరిస్థితులను కల్పిస్తే ఉక్కు కార్మికులు తమ అనుభవాన్ని రంగరించి అద్భుత ఫలితాలు సాధిస్తారు అని నేడు నిరూపితమైందని ఆయన అన్నారు. కనుక కార్మికులను ఆర్థికంగా కృంగదీస్తూ వారిపై ఆధిపత్యాన్ని చెలాయించాలనే కుతంత్రాన్ని ఇప్పటికైనా స్వస్తి పలకాలని ఆయన అన్నారు. యాజమాన్యం తక్షణం తన వైఖరిని మార్చుకొని కార్మికులకు న్యాయంగా చెల్లించాల్సిన జీతభత్యాలను తక్షణం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అందులో భాగంగానే 18 వ తారీకు జరిగే మహిళల ధర్నాలో పెద్ద ఎత్తున ఉక్కు మహిళలు పాల్గొనే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం తన వాగ్దానాలను మరచి కేంద్రంలోని బిజెపి విధానాలను సమర్థించడం అత్యంత సోచనీయమని ఆయన అన్నారు. స్థానిక పార్లమెంట్, అసెంబ్లీ సభ్యులు స్టీల్ యాజమాన్యంపై రాజకీయ ఒత్తిడిని పెంచి పరిశ్రమ, కార్మికులకు అనుకూల నిర్ణయాన్ని తీసుకునే విధంగా కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తద్వారానే మిగతా 2లో





నగర పరిధిలో డాబాగార్డెన్స్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెన్నై షాపింగ్ మాల్ ను శనివారం ఉదయం సినీనటి శ్రీ లీల ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో చెన్నై షాపింగ్ మాల్ యజమానులతో పాటు ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. (విశాఖపట్నం - మేజర్‌న్యూస్)

## వైభవంగా శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి ..

(మొదటి పేజీ తరువాయి)

యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీ యంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం స్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## ప్రతి ఒక్కరూ ఇంధన వనరులను పొదుపు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వినియోగదారుల్లో విద్యుత్ పొదుపు పై అవగాహన పెంచేందుకు ఎల్ఈడి బల్బుల వినియోగం, ఇంధన పొదుపు చిట్కాలు, స్టార్ రేటెడ్ గృహోపకరణాల వినియోగపు ప్రయోజనాలు, విద్యుత్ పొదుపు పై అవగాహనా ర్యాలీలు, కళా ప్రదర్శనలు, పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు, కళాశాల విద్యార్థులకు సదస్సులు పెద్దఎత్తున నిర్వహించాలని, అదేవిధంగా ఈపీడీసీఎల్ ఉద్యోగులంతా రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేసుకొనేవిధంగా చర్యలు తీసుకోవాలని 11 జిల్లాల ఎస్ఈ లకు ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం సర్కిల్ సూపరెంటెండింగ్ ఇంజనీర్ జి.శ్యాంబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పోలాకి శ్రీనివాసరావు, బి.కె.నాయుడు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సుమన్, పి.జ్యోతి, సి.హెచ్.రామభద్రశాస్త్రి, తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికైన సభ్యులంతా రిజర్వాయర్లు..

(మొదటి పేజీ తరువాయి)

సభ్యులు రిజర్వాయర్లు, చెరువుల గేట్ల మరమ్మతులు, కాలువల లైనింగ్ పనులు, ఆనకట్టల అభివృద్ధి వంటి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ద్వారా మంజూరు చేయించేందుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ శాఖ, చెరువుల విషయంలో నిర్లక్ష్యం వల్ల రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని స్పీకర్ అన్నారు. ఈ స్ఫూర్తితో పార్టీ నాయకులు, కార్యకర్తలు పంచాయతీ ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

## ఉపమాకలో 16వ తేదీ నుండి ధనుర్మాసోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

అనుసరించి ఉదయం 6-57 నిమిషములకు విశేష ప్రసాద నివేదనలు అనంతరము ధనుర్లగ్న ప్రవేశ ఘంటానాదం జరుగుతుంది. అదేవిధంగా సోమవారం నుండి జనవరి 14వ తేదీ వరకు 30 రోజులపాటు శ్రీదేవి భూదేవి సమేత కల్కి వేంకటేశ్వర స్వామి వారు శ్రీ గోదాదేవి అమ్మవారు ఉత్సవమూర్తులతో ప్రతిరోజు రెండు వాహనములతో ఒకే సమయంలో 30 రోజులపాటు గ్రామ తిరువీధి సేవలు తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. అలాగే స్వామివారి ఆలయంలో గోదాదేవి అమ్మవారి వ్రత దీక్షలో భాగంగా ముప్పై రోజుల పాటు తిరుప్పావై సేవాకాలము లు నిర్వహించడం జరుగుతుంది. ఈ ప్రత్యేక ఉత్సవములలో భాగంగా జనవరి 10వ తేదీ శుక్రవారం నాడు స్వామివారి ఉత్సవ మూర్తులకు రంగనాథుని అలంకరణ చేసి ఆలయంలో గల వివిధ ఉత్సవమూర్తులతో సాయంత్రం ఒకేసారి 8 వాహనములతో గ్రామ తిరువీధి సేవ నిర్వహించడం జరుగుతుంది. ముక్కోటి ఏకాదశి నుండి పది రోజులు రాపత్తు అధ్యయన ఉత్సవములలో భాగంగా నాలాయిర సేవా కాలములతో రాత్రి పూట వాహన సేవలు నిర్వహించడం జరుగుతుంది. జనవరి 19వ తేదీ ఆదివారం అధ్యయన ఉత్సవములు చివరి రోజు స్వామివారి ఉత్సవ మూర్తులకు వైకుంఠ వాసుని అలంకరణలోనూ భగవద్ రామానుజులు నమ్మాళ్వార్ స్వాముల వారిని సప్పరం వాహనంలోనూ అది ష్టింప చేసి శ్రీ నమ్మాళ్వార్ వారి పరమపదనోత్సవంలో భాగంగా ఎదురెదురు వాహనములతో గ్రామ తిరువీధి సేవా కార్య క్రమం నిర్వహించడం జరుగుతుంది. జనవరి 20వ తేదీ సోమవారం రాత్రి శ్రీ నమ్మాళ్వార్ వారి మోక్షోత్సవంలో భాగం గా భగవద్ రామానుజుల వారిని శ్రీ నమ్మాళ్వార్ వారిని వాహనంలో వేంచేపు చేసి శ్రీ వైష్ణవ స్వాములు వాహనం మోయుచుండగా ప్రాకార వాహన సేవ నిర్వహించడం జరుగుతుంది. జనవరి 13వ తేదీ సోమవారం మధ్యాహ్నం 11 గం టలకు గోదాదేవి అమ్మ వారి పుష్ప తోటలో గోదా రంగనాదుల వార్షిక కళ్యాణోత్సవం జరుగుతుంది. 14వ తేదీ మంగళ వారం ఉత్తరాయణ పుణ్య కాలంలో భాగంగా స్వామివారి తిరువీధి సేవా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. జనవరి 15వ తేదీ బుధవారం కనుమ పండుగ విశేష పర్వదినంలో భాగంగా స్వామివారి ఉత్సవ మూర్తులకు రాజాధిరాజా అలం కరణ నిర్వహించి సాయంత్రం ఐదు గంటలకు భక్తుల గోవింద నామస్మరణల మధ్య గరుడాద్రి పర్వతం చుట్టూ గిరి ప్రదక్షిణ ఉత్సవము నిర్వహించడం జరుగుతుంది. అనంతరం స్వామివారి పుష్కరిణి బంధుర సరస్సు వద్ద గల లంక వారి మండపము వద్ద కరిమకర సంవాదోత్సవము తీర్థ ప్రసాద వినియోగం అనంతరం గ్రామ తిరువీధి సేవ నిర్వహించడం జరుగుతుంది.

## టూరిజం అభివృద్ధికి ఆంధ్ర - కాశ్మీర్ పరస్పర సహకారం

(మొదటి పేజీ తరువాయి)

సాగరతీరం ఎంతో అందంగా, ఆహ్లాదంగా కనిపించిందని అన్నారు. ఆహ్లాదంగా కనిపించిందని అన్నారు. అదే విధంగా కైలాసగిరి, ఋషికొండ, తోట్లకొండ, భీమిలి తదితర ప్రాంతాలను సందర్శించామని నజీర్ షా, అన్వర్ లు పేర్కొన్నారు. కైలాసగిరి కొండపై ఉన్న రైలు మార్గాన్ని ,రైలును ఆధునికరించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే కైలాసగిరి కొండపై, ఋషికొండ వద్ద విపరీతమైన చెత్త పేరుకుపోయిందని, వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాల్సిన అవసరం ఉందని తాము గ్రహించినట్లు చెప్పారు. ఆంధ్ర నుంచి ప్రత్యేక వేలాది మంది పర్యాటకులు కాశ్మీర్ కి వచ్చి ఆనందంగా గడుపుతున్నారని, ఇకపై కాశ్మీర్ నుంచి ఆంధ్రకు పర్యాటకులను పంపించే బాధ్యత తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కన్నెగంటి విజయ మోహన్, జిల్లా టూరిజం అధికారి జ్ఞాన వేణి తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన టూరిజం పాలసీని అమల్లోకి తీసుకొచ్చిందని, దానివలన టూరిజం ప్రాజెక్టులలో పెట్టుబడులు పెట్టే వారికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ విశాఖలో అరకు, పాడేరు, లంబసింగి, సీలేరు తదితర ప్రాంతాలు దేశవ్యాప్తంగా పర్యాటకులను అమితంగా ఆకర్షిస్తున్నాయని అన్నారు. ఆంధ్ర ఊటీగా అరకుకు ఎనలేని ఖ్యాతి లభించింది అన్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం టూరిజం అభివృద్ధికి చేస్తున్న కృషిని కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ క్రైమ్ జర్నలిస్ట్, రేస్ ఈవెంట్ మేనేజ్మెంట్ కంపెనీ అధినేత దాడి రవికుమార్ పలువురు ట్రావెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వర న్యాయం

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలన్నదే న్యాయ వ్యవస్థ అంతిమ లక్ష్యమని, ఆ దిశగా న్యాయమూర్తులు సేవలందిస్తున్నారని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ బాధితులకు అండగా నిలుస్తూ న్యాయ సహాయం అందిస్తోందని గుర్తు చేశారు. లోక్ అదాలత్ లాంటి వేదికల్లో పౌర శిక్షాస్మృతి, నేర శిక్షాస్మృతి పరిధిలోని రాజీకాగలిగిన కేసులు, మోటారు ప్రమాదాల కేసులు, రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు పరిష్కారానికి వస్తాయన్నారు. ప్రభుత్వ సంస్థలు, బీమా కంపెనీలు, బ్యాంకులు, ఇతర ప్రభుత్వ రంగ సంస్థలు, కక్షిదారులు ఇలాంటి వేదికలను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.వి. శేషమ్మ, ,శాశ్వత లోక్ అదాలత్ ఛైర్మన్ జి. వల్లభ నాయుడు, ఫ్యామిలీ కోర్టు జడ్జి కె. రాధారత్నం, బార్ అసోసియేషన్ కార్యదర్శి డి. నరేష్ కుమార్, ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కు కార్మికులపై తక్షణం యాజమాన్య వైఖరి మారాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ స్టీల్ ప్లాంట్లో భవిష్యత్ తరాలకు ఉపాధి అవకాశాలను కల్పించగలుగుతుందని ఆయన అన్నారు. కనుక ఆ దిశగా జరిగే ప్రజా ఉద్యమాలను బలపరుస్తూ స్టీల్ కార్మిక వర్గం ప్రజలను చైతన్య పరచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా సిఐటియు అధ్యక్షులు కె ఎం శ్రీనివాస్ స్టీల్ సిఐటియు నాయకులు పి శ్రీనివాసరాజు, బి అప్పారావు, కె గంగాధర్, కృష్ణమూర్తి, టి వి కె రాజు, కె వి సత్యనారాయణ, పుల్లారావు, కె బాలశౌరి, మహేష్, భానుమూర్తి, శ్రీనివాస్, దేముడు నాయుడు, లాంబ్రెట్, డి సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, వి ప్రసాద్ తదితరులతోపాటు వివిధ విభాగాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## పైడిభీమవరం పారిశ్రామిక వాడకు కొత్త జీవం

శ్రీకాకుళం, డిసెంబర్ 14 , మేజర్‌న్యూస్

రాష్ట్రంలో పారిశ్రామిక రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోందని తద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడి రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. పైడి భీమవరంలోని డాక్టర్ రెడ్డీస్ లాబరేటరీస్ లో ఎచ్చెర్ల, రణస్థలం, పూసపాటిరేగ, భోగాపురం మండలాలలోని వివిధ పరిశ్రమల ప్రతినిధులతో శనివారం ఆయన స్థానిక ఎమ్మెల్యే ఎన్ ఈశ్వరరావు, భోగాపురం ఎమ్మెల్యే లోకం మాధవి లతో కలసి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పారిశ్రామికవేత్తలు వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు సమావేశం ఏర్పాటు చేశామని, ప్రాధాన్యత క్రమంలో వాటిని పరిష్కరిస్తామని, ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారికి భరోసా ఇచ్చినట్లు చెప్పారు. పైడి భీమవరం పారిశ్రామిక వాడలో మంచినీటి లభ్యత పట్ల ఆందోళన వ్యక్తమవుతోందని, తారక రామ ప్రాజెక్టు పనులను పూర్తి చేసి ఆ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. వ్యర్థ జలాల నిర్వహణ కోసం చిన్న పరిశ్రమలన్నీ కలిసి ముందుకు వస్తే కేంద్రం ఇచ్చే 70 శాతం గ్రాంట్ తో ట్రీట్మెంట్ ప్లాంట్లను నెలకొల్పవచ్చని, వ్యర్థ జలాలను శుద్ధ జలాలుగా మార్చి స్థానిక అవసరాలకు వినియోగించుకోవచ్చని, ఆ దశగా పరిశ్రమలు ప్రయత్నించాలని కోరారు. యువతలో నైపుణ్య అభివృద్ధికి ప్రత్యేకంగా ప్రణాళిక రూపొందిస్తున్నామని, పైడి భీమవరం పారిశ్రామిక వాడలో ప్రస్తుతం 30 వేల మంది ఉద్యోగులు పనిచేస్తుండగా ఆ సంఖ్యని 50 వేలకు పెంచడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. శ్రీకాకుళం ఇండస్ట్రియల్ సెక్యూరిటీ అండ్ సేఫ్టీ కౌన్సిల్ (సిస్కో)ను పూర్తిస్థాయిలో పనిచేసేలా ఆదేశించినట్లు వివరించారు. పారిశ్రామిక వాడలో కాలుష్య నియంత్రణ కోసం కఠినమైన ఆంక్షలను విధించినట్లు మంత్రి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ 2047 లో భాగంగా రాష్ట్రానికే తలమానికమైన పైడి భీమవరం పారిశ్రామిక వాడను మరింత అభివృద్ధి చేసేందుకు రోడ్ మ్యాప్ రూపొందించినట్లు వివరించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు విస్తృత ప్రాధాన్యమిస్తున్నామని చెప్పారు.

## ప్రశాంతంగా సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహణ

అనకాపల్లి, డిసెంబర్ 14 , మేజర్‌న్యూస్

జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. నోడల్ అధికారి మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ త్రినాధం ఎన్నికల వివరాలు తెలియజేస్తూ శనివారం జిల్లాలో గల తాండవ రిజర్వాయర్ పరిధిలో 16 సంఘాలకు, రైవాడ, కోనాం, పెద్దేరు మధ్యతరహా ప్రాజెక్టు పరిధిలో 28 సంఘాలకు, చిన్న తరహా ఆయకట్టు సంఘాలు 256 కలిపి మొత్తం 300 సంఘాలకు ఎన్నికల నిర్వహించగా, 281 సాగునీటి సంఘాలకు ఏకగ్రీవంగా ఎన్నిక జరిగిందని, ఎనిమిది సంఘాలకు ఎన్నికలు నిర్వహించారని, 11 సంఘాలకు ఎన్నికలు వాయిదా పడినట్లు తెలిపారు.

## చట్టాల్ని ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదు!

### - ఎమ్మెల్యే మత్స్యలింగం హెచ్చరిక

అరకులోయ, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్



చట్టాలను ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని గిరిజనేతరులకు అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం. మత్స్యలింగం హెచ్చరించారు. ఇష్టారా జ్యంగా వ్యవహరిస్తున్న గిరిజనేతర వ్యాపారులను గాడిలో పెట్టేందుకు స్థానిక అక్షయ్ ఇన్ హొటల్లో ప్రత్యేకంగా శనివారం సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరకులోయ మండల కేంద్రంలోని గిరిజనేతర వ్యాపారులను ఉద్దేశించి శాసనసభ్యుడు రేగం. మత్స్యలింగం మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా గిరిజనులకు సంక్రమించిన చట్టాలు,హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తే చట్టపరమైన చర్యలకు బాధ్యులు కాక తప్పదన్నారు.రాజ్యాంగం కల్పించిన చట్టాలకు లోబడి గిరిజనేతరులు వ్యాపార లావాదేవీలు కొనసాగించి జీవించవచ్చని, అయితే చట్టాలకు విరుద్ధంగా వ్యవహరించి వక్రమార్గంలో వ్యాపారాలు చేసి ధనర్జనయే ధ్యేయంగా పెట్టుకుంటే మాత్రం సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. అరకులోయలో గిరిజనేతరులు స్వలాభాపేక్షతో నిబంధనలకు విరుద్ధంగా,గౌరవ మర్యాదలు పాటించకుండా వ్యాపారాలు కొనసాగిస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని,ఇక్కడి వ్యాపారుల వ్యవహార శైలిపై ప్రభుత్వం ఉన్నతాధికారులకు ఫిర్యాదులు కూడా అందినట్టు తెలిసిందని ఆయన చెప్పారు.జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఖ్యాతిగాంచిన అరకులోయ అభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన గిరిజనేతర వ్యాపారులు చట్టాల ఉల్లంఘనకు పాల్పడుతుండడం శ్రేయస్కారం కాదన్నారు.ఈ ప్రాంతంలో స్వేచ్ఛాయుతమైన జీవనాన్ని కొనసాగిస్తున్న గిరిజనేతరులు తప్పుడు మార్గాలను విడనాడి ఆదివాసులతో మమేకమై వ్యాపార లావాదేవీలు కొనసాగించి జీవించాలని ఆయన సూచించారు.అరకులోయ పరిసరాల్లో విడిది చేసే పర్యాటకులకు ఇచ్చే గదుల అద్దె ధరలను అదుపులోకి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, భోజనం,అల్పాహారం ధరలను సైతం తగ్గించాలని, ప్రైవేటు వాహనాల ధరలను క్రమబద్ధీకరించాలని, హొటల్లు, దుకాణాల పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవాలని, ఫుట్ పాత్లపై ఏర్పాటు చేసుకున్న దుకాణాలను స్వచ్ఛందంగా తొలగించి సహకరించాలని, పర్యాటకులు,గిరిజనుల పట్ల మర్యాదగా మెలగాలని వ్యాపారులకు ఆయన సూచించారు. ముఖ్యంగా ఈ ప్రాంతం వ్యాపారులు లేబర్ యాక్ట్ ప్రకారంగా ఒకరోజు సెలవు దినంగా ప్రకటించి దుకాణాలు,హొటళ్లు మూతపడే విధంగా చూడాలన్నారు.కొద్దిరోజుల తర్వాత శ్రీ వేంకటశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి నూతన కమిటీని ఏర్పాటు చేస్తామని,అదేవిధంగా వర్తక సంఘం కొత్త కమిటీని ఏర్పాటు చేసుకోవాలని ఆయన చెప్పారు. గిరిజనేతర వ్యాపారులకు ఏదైనా సమస్యలు ఎదురైతే నేరుగా తనను సంప్రదించి ఆ సమస్యలను సునాయాసంగా పరిష్కరించుకోవచ్చని ఎమ్మెల్యే రేగం.మత్స్య లింగం తెలిపారు.

### శంకర్ ఫౌండేషన్ వారి సహకారంతో

## ఉచిత నేత్ర వైద్య శిబిరం



విశాఖపట్నం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్

శంకర్ ఫౌండేషన్ వారి సహకారంతో, భీముని పట్నం ఉన్నత పాఠశాలలో, శ్రీ స్వామి వివేకానంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 150 మంది నమోదు కాగా, 40 మంది ఆపరేషన్ల నిమిత్తం ఎంపికయ్యారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ గంట నూకరాజు మాట్లాడుతూ, ఈ భీమునిపట్నం ప్రాంతంలో కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినందుకు రమణ మాస్టర్ గారికి, వివేకానంద సంస్థ వారికి, శంకర్ ఫౌండేషన్ వారికి అభినందనలు తెలియజేశారు. విశాఖపట్నం ప్రాంతంలోనే కాకుండా అన్ని ప్రాంతాల్లోన అలాగే మన్యం ప్రాంతాల్లో కూడా శంకర్ ఫౌండేషన్ వారి సహకారంతో కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వివేకానంద సంస్థ అధ్యక్షులు అప్పారావు తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో శంకర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్. రాజు మరియు భీమిలి పట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొన్నగంటి. రమణ గారు, సుభాషిణి గారు, వివేకానంద సంస్థ ముఖ్య సభ్యులు ఈశ్వరరావు, సంస్థ సభ్యులు త్రినాధరావు ,రాము, సంస్థ మహిళ సభ్యులు ఉమాదేవి, రత్న, సుజాత, కనకమహాలక్ష్మి మొదలైన వారు పాల్గొన్నారు.

## 40 ఏళ్ల స్నేహం-సావనీర్ ఆవిష్కరణ




విశాఖపట్నం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్

సెయింట్ ఆంథోనీ పాఠశాల ఆవరణలో శనివారం పూర్వ విద్యార్థులు సందడి చేశారు. దేశం నలుమూలల నుంచి వచ్చిన 1984 బ్యాచ్ విద్యార్థులు రెండు రోజుల పాటు ఉత్సవాలు జరుపుతున్నారు. శనివారం ఉదయం "40 ఏళ్ల స్నేహం " ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రచురించిన సావనీర్‌ను పూర్వ ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఆనాటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో పూర్వ విద్యా ర్థుల సంఘం అధ్యక్షుడు డివి చలం మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో గడిచి న రెండు దశాబ్దాలలో చేపట్టిన వివిధ కార్యక్రమాలు వివరించారు. పాఠశాల పూర్వ ఉపాధ్యా యులు కె.చంద్రశేఖరం, రాధాప్రసాదరావు, మరియాదాస్, జోజిబాబు, డి. కొండలరావు, ప్రసాదరావు మాట్లాడారు. అనంతరం పాఠశాల ఆవరణలో నాలుగు సెక్షన్ల విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎస్ శివ శంకర్, కె. గురునాధరావు, విక్రమాదిత్యవర్మ, ఆనంద్, రత్నకుమార్, బెనర్జీ తదితరులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు 40 ఏళ్ల స్నేహం కార్యక్రమం కొనసాగుతుంది.

## విశేష అలంకరణలో వెంకటేశ్వరుడు..



నరసన్నపేట, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్

నరసన్నపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర దేవస్థానంలో మార్గశిర శనివారం సందర్భ ముగా విశేషంగా స్వామివారిని అలంకరిం చారు. ఉదయం నుండి సాయంత్రం వరకు స్వామివారిని దర్శించుకున్న భక్తులు, భక్తుల గోత్రనామాలతో స్వామివారికి అర్చన కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదములు అందించిన ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి సాయి కృష్ణమాచార్యులు.

## యువతలో పోటీతత్వం పెంపొందించాలి

### క్విజ్ విజేతలకు బహుమతులు

విశాఖపట్నం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్




యువతలో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు క్విజ్ పోటీలు దోహదపడతాయని అభ్యుదయ రచయితల సంఘం జిల్లా కార్యదర్శి ఉప్పల అప్పలరాజు పేర్కొన్నారు. విశాఖ పుస్తక మహోత్సవంలో భాగంగా శనివారం టర్నర్స్ చౌల్ట్రీ లో విశాలాంధ్ర బుక్ హౌస్, వీ డెంటల్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో "వీ క్విజ్ " పేరుతో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. భారత రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో భారత రాజ్యాంగం ప్రధాన అంశంగా ఈ పోటీలు జరిగాయి. నగరంలోని వివిధ కళాశాలకు చెందిన విద్యార్థులు ఏడు గ్రూపులుగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఏ.వి.ఎన్. కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రాజెక్ట్ ఆఫీసర్, జువాలజీ హెచ్.ఓ.డి. డాక్టర్ ఎ. అర్చన క్విజ్ నిర్వహణలో అత్యంత ఉత్కంఠ భరితంగా సాగింది. కె. ప్రసన్నకుమార్ రూపొందించిన ప్రశ్నావళి పోటీదారుల్లో ఉత్సాహాన్ని నింపింది. వీ డెంటల్ హాస్పిటల్ డైరెక్టర్ కె.ఎం.కె. రమేష్ విజేతల వివరాలు ప్రకటించారు. డాక్టర్ వి. ఎస్. కృష్ణ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు ప్రథమ స్థానం, విశాఖ ఉమెన్స్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ విద్యార్థినిలు ద్వితీయ స్థానం, మిస్సెస్ ఎ.వి.ఎన్. కాలేజీ విద్యార్థులు తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. విజేతలకు అతిథులు బహుమతులు బహుమతులు. సర్టిఫికెట్లు అందజేశారు. నెలరోజుల పాటు విశాఖ పుస్తక మహోత్సవాన్ని నిర్వహించడంతోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు కృషి చేసిన విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ పి.ఏ. రాజు ను ఈ సందర్భంగా అతిథులు ఘనంగా సత్కరించారు.

## జగన్‌ను విమర్శించే నైతిక హక్కు అవంతి శ్రీనివాస్‌కు లేదు

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆల్ఫా కృష్ణ మండిపాటు -వ్యక్తిగత, స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీలు మార్చే అవంతి శ్రీనివాస్ -నిబద్ధత, నీతి, నిజాయితీ, విశ్వాసం లేని అవంతి శ్రీనివాస్

విశాఖపట్నం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్

నిబద్ధత, నీతి, నిజాయితీ, విశ్వాసం లేని అవంతి శ్రీనివాస్ వ్యక్తిగత, స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీలు మార్చే అలవాటు ఉందని, ఇప్పటికే నాలుగు పార్టీలు మార్చారని అటువంటి వ్యక్తి వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పై విమర్శలు గుప్పించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆల్ఫా కృష్ణ తీవ్రంగా విమర్శించారు. డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో శనివారం ఆయన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవంతి శ్రీనివాస్ రాజీనామా సమయంలో కొన్ని అభ్యంతరకరమైన మాటలు మాట్లాడారని, జగన్ మీద, వైసిపి మీద ఆరోపణలు చేసారని, దీన్ని ఖండిస్తున్నామన్నారు. జగన్ హయంలో శాసనసభ్యుడిగా, మంత్రిగా పనిచేసిన అవంతి శ్రీనివాస్ ప్రస్తుతం పార్టీ కష్ట పరిస్థితుల్లో ఉండగా పార్టీని విడిచిపెట్టి నోటికి వచ్చిన మాట్లాడుతూ నమ్మక ద్రోహానికి పాల్పడ్డారని అన్నారు. జగన్ తాడేపల్లిలో కూర్చుని ఆదేశాలు ఇస్తే పాటించాలా అని ప్రశ్నించడం ఎంతవరకు సబమన్నారు. పార్టీ అధినేత జగన్ వల్ల కార్యకర్తలు, నాయకులు నష్ట పోలేదన్నారు. వైకాపా నాయకులకు అనేక పదవులు ఇచ్చి గౌరవించారన్నారు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద బడుగు బలహీన వర్గాలకు ఆదుకున్నారని అన్నారు. మార్పు తీసుకొచ్చారని తెలిపారు. అవంతి శ్రీనివాస్ 2002 నుంచి రాజకీయాల్లో ప్రయాణం సాగిస్తూ, ఏ పార్టీ అధికారంలో వుంటే ఆ పార్టీ లో చేరుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజల మీద ఎటువంటి ప్రేమ లేదన్నారు. భీమిలి ప్రజలకు అనకాపల్లి ప్రజలకు ప్రభుత్వ పథకాలు తప్ప ఎటువంటి సేవా చేసిన చరిత్ర అవంతి శ్రీనివాస్ కు లేదన్నారు . నేనే రాజు నేనే మంత్రి చందంగా పార్టీలు మార్చడం అవంతి కి అలవాటు అని గుర్తు చేశారు. మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీ పదవి సమయంలో ప్రజలకు చేసింది సున్నా అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసమే పని చేసారన్నారు. జగన్ సీతమ్మ ధార, హైదారాబాద్, లేదా ఏలూరు ఇంటికి వచ్చి ఆదేశాలు ఇవ్వాలా అని ప్రశ్నించారు. ఆస్తులు కాపాడుకోవడానికే పార్టీలు మారుతున్నారు. అవంతి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పర్యాటక శాఖ మంత్రిగా అవంతి చేసిన సేవ ఏమిటి అని ప్రశ్నించారు. వ్యక్తిగత, స్వార్థ ప్రయోజనాల కోసం ఆలోచించే భీమిలికి పట్టిన శని వదిలిందని సంతోషం వ్యక్తం చేశారు. ఆయన మాట తీరు బాగోదని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యంలో ఇది తగదన్నారు. ప్రజా సేవ కోసం విశ్రాంతి తీసుకుంటాననడం హాస్యాస్పదం అన్నారు. అవంతి ఆశ్రమం పెడతా, సర్వసంగ పరిత్యాగి అంటే సమంజసంగా వుంటుందన్నారు. అవంతి నాలుగు సార్లు పార్టీలు మార్చి ప్రజలను మోసం చేసారని ఆరోపించారు. వైసీపీలో వున్నపుడు తప్పులు చేసినా జగన్ అండ వల్లనే మనుగడ సాగించారన్నారు. రైతుకి అండ కార్యక్రమం ముందు రోజు అవంతి ఇంట్లో మంత్రాంగం సాగించారని ఇంట్లో, కార్యాలయంలో సిబ్బందిని గౌరవించడం కూడా అవంతి కి తెలీదన్నారు. పార్టీని స్వంత ఆస్థానంగా వాడుకున్నారని గుర్తు చేశారు. కటౌట్ , కంటెంట్ నిల్, క్యాష్ ఫుల్ అని ఎద్దేవా చేశారు. వైసిపి, జగన్ చేసిన అన్యాయం ఏమిటని ప్రశ్నించారు. చరిత్ర హీనుడు అని అభివర్ణించారు. అవంతి కుమార్తె డిప్యూటీ మేయర్, కుమారునికి నామినేటెడ్ పోస్టులు కోసం జగన్ కాళ్ళ మీద పడలేదా అని ప్రశ్నించారు. వైసిపి మాన్యు ఫేక్చరింగ్ ఫ్యాక్టరీ అని వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షుడు అమర్నాథ్ ఇప్పటికే ప్రకటించారని గుర్తు చేశారు. భీమిలిలో చేసిన అభివృద్ధి మీద చర్చకు సిద్ధమా అని ఆయన అవంతి శ్రీనివాస్ కి సవాల్ చేశారు.

## అల్లు అర్జున్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే గంట, మాజీ ఎమ్మెల్యే అవంతి


విశాఖపట్నం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్




ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్ బెయిల్ పై విడుదలైన విషయం తెలుసుకుని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, భీమిలి మాజీ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు శనివారం హైదరాబాద్ లోని జూబ్లీ హిల్స్‌కు వెళ్లి అర్జున్ను పరామర్శించారు. జరిగిన సంఘటన వివరాలను తెలుసుకొని బన్నీకి మనోధైర్యం కల్పించారు. కాగా అవంతి, గంటా గురు శిష్యులుగా రాజకీయవర్గాలు చెప్పుకుంటూ ఉంటాయి. ప్రస్తుతం నడుస్తున్న పరిస్థితుల్లో వీరిద్దరూ కలిసి అల్లు అర్జున్ ను పరామర్శించడానికి వెళ్లడం విశాఖ జిల్లాలో రాజకీయంగా చర్చనీయాంశమైంది.

## లీడర్ ఎడిటర్ రమణ మూర్తిని సత్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

విశాఖపట్నం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్



విశాఖ బేస్‌గా వెలువడుతున్న లీడర్ దినపత్రిక ఎడిటర్ వివి రమణ మూర్తి ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఘనంగా సత్కరించారు. సీనియర్ ఎన్ టీ అర్ ను ఇంటర్వ్యూ చేసి, ఆయనతో పరిచయం ఉన్న పది మంది సీనియర్ జర్నలిస్టులను సత్కరించారు సీఎం. అందులో రమణ మూర్తి ఒకరు. శనివారం విజయవాడ పోరంకిలోని మురళీ రిసార్ట్‌లో ఎన్‌టీఆర్ లిటరేచర్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఎన్‌టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుతో కలిసి హాజరైన చంద్రబాబు ఎన్‌టీఆర్‌ను ఇంటర్వ్యూ చేసిన సీనియర్ జర్నలిస్టు ల ఆర్టికల్స్ తో ప్రచురితమైన "తారక రామం" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఎన్ టీ ఆర్ లిటరేచర్ కమిటీ రూపొందించిన ఈ పుస్తకం లో ఎన్ టీ ఆర్ తో రమణ మూర్తి ఉదయం అనుబంధ సంస్థ శివరంజని కోసం ఇంటర్వ్యూ ను ప్రచురించారు. ఈ సందర్భంగా రమణ మూర్తిని సత్కరించిన సీఎం రమణ మూర్తి తో కాసేపు ముచ్చటించారు. లీడర్ ను ఫాలో అవుతున్నానని, బాగా చేస్తున్నారని ప్రశంసించారు. రమణ మూర్తిని ప్రత్యేకంగా పిలచి త్వరలో మళ్ళీ కలుద్దాం అని చెప్పి పంపారు. సీఎం చంద్రబాబు సత్కరించిన వారిలో ఉమర్జీ అనురాధ, ఉదయ వర్మ, నడింపల్లి సీతారామ రాజు, మోహన్ గోటేటి, వినాయక రావ్, గులాం గౌస్, భగీరథ తదితరులు ఉన్నారు. ఎన్ టీ ఆర్ లిటరేచర్ కమిటీ అధ్యక్షులు టీడీ జనార్ధన్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పుర ప్రముఖులు, సినీ, రాజకీయ రంగ ప్రముఖుల హాజరయ్యారు.



హైదారాబాద్‌లో శనివారం సినీనటుడు అల్లు అర్జున్‌ను కలిసిన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

(విశాఖపట్నం- మేజర్‌న్యూస్)

# ఇంధనం పొదుపు చేద్దాం...భావితరాలకు వెలుగునిద్దాం

## ఏపిఈపిడిసిఎల్ ఎస్ఈ లక్ష్మణరావు

విజయనగరం బ్యూరో, మేజర్ న్యూస్, డిసెంబరు 14 : ఇంధనాన్ని పొదుపు చేయడం ద్వారా భావితరాలకు వెలుగునిద్దామని, ఏపిఈపిడిసిఎల్ ఎస్ఈ ఎం.లక్ష్మణరావు పిలుపునిచ్చారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు శనివారం నుంచీ ప్రారంభమయ్యాయి. దీనిలో భాగంగా తొలిరోజు కలెక్టరేట్ నుంచి ఆర్ అండ్‌బి జంక్షన్, ఆర్‌టిసి కాంప్లెక్స్ మీదుగా బాలాజీ జంక్షన్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని కలెక్టరేట్ వద్ద ఎస్ఈ లక్ష్మణరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ, ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. రోజురోజుకూ దేశంలో విద్యుత్ వినియోగం పెరిగిపోతోందని, దీనిని తగ్గించే ఉద్దేశ్యంతో సంప్రదాయేతర ఇంధన వినియోగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. మహోద్యమంగా విద్యుత్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా సౌరశక్తి వినియోగం ఇటీవల కాలంలో బాగా పెరుగుతోందని తెలిపారు. ఇంధన పొదుపు ప్రాధాన్యతను వివరిస్తూ ప్రతీ ఏటా డిసెంబరు 14 నుంచి 20 వ తేదీ వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని చెప్పారు. భవిష్యత్ తరాల కోసం ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన బాధ్యత ప్రతీ పౌరునిపైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. వారోత్సవాల్లో భాగంగా చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఈపిడిసిఎల్ డిఈలు పి.త్రినాధరావు, జి.సురేష్‌బాబు, పి.మురళీకృష్ణ, డివైఈఈ కిరణ్‌కుమార్, ఏఈలు, ఇతర సిబ్బంది, వినియోగదారుల సంఘం ప్రతినిధులు చదలవాడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొడపత్రికలను విడుదల చేసారు.




# సీతంలో ఘనంగా ఎనర్జీ కన్సర్వేషన్ డే

విజయనగరం టౌన్, డిసెంబరు 14, మేజర్ న్యూస్: సీతంలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఎనర్జీ కన్సర్వేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా సీతం ఈఈఈ విద్యార్థులు మూడు గ్రూపులుగా ఏర్పడి ఎనర్జీ వినియోగం ఎలా తగ్గించాలి, ఎనర్జీ సోర్సెస్, ఇంధనం ద్వారా ఉత్పత్తి చేసే విద్యుత్ వినియోగాన్ని




తగ్గించడం, సోలార్, విండ్ , టైడల్ ఎనర్జీ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి వాటిని వినియోగించడం ద్వారా ఎలా కాలుష్యం తగ్గించవచ్చు మరియు పవర్ బిల్ తగ్గించాడికి చేయవలసిన పనులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇఇఇ విబాగాదిపతి, డీన్ డా వై.నారేంద్రకుమార్ మాట్లాడుతూ ఎనర్జీ కన్సర్వేషన్ డే ప్రాముఖ్యతను పిల్లలకు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో సీతం ఎనర్జీ క్లబ్ కో ఆర్డినేటర్ టి.వెంకటేష్ మరియు ఇఇఇ చివరి సంవత్సరాని కి చెందిన తేజ,హర్ష వర్ధన్, కలింగా, వెంకట రమణ, మూడవ సంవత్సరానికి చెందిన తేజస్వి,ధనలక్ష్మి, సౌజన్య,సాయి, హారతి,సమీరా ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈం కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు, ప్రిన్సిపాల్ డా డి..వి రామమూర్తి మరియు ఈఈఈ అధ్యాపకులు మరియు విద్యార్దులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవం అయిన కొత్తూరు నీటి వినియోగదారుల సంఘం

## ఎన్నికల అధికారి దత్తి అప్పలనాయుడు వెల్లడి.. ఏకగ్రీవంగా ఎన్నికైన టిసిలకు ధ్రువీకరణ పత్రాలు అందజేత

గరుగుబిల్లి, డిసెంబర్ 14, మేజర్ న్యూస్: తోటపల్లి పాత రెగ్యులేటర్ కుడి కాలువ పరిధిలోని కొత్తూరు నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు శనివారం ఏకగ్రీవమ య్యాయి. ఈమేరకు కొత్తూరు నీటి వినియోగదారుల సంఘం పరిధిలో 12 ప్రాదేశిక నియోజకవర్గం సభ్యు లకు టి సి (మెంబర్ లు) ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల అధికారి దత్తి అప్పలనాయుడు అవసరమైన చర్యలు చేపట్టారు. అయితే కొత్తూరు నీటి వినియోగదారుల సంఘం పరిధిలోని 12 ప్రాదేశిక నియోజక వర్గలు ఏకగ్రీవం అయ్యాయని ఎన్నికల అధికారి దత్తి అప్పలనా యుడు తెలియజేశారు. ఈమేరకు కొత్తూరు నీటి వినియోగదారుల సంఘం పరిధిలోని ఒకటవ టిసి మెంబర్ గా గులిపల్లి వెంకట నాయుడు ,రెండవ టి సి మెంబర్ గా కండేన బలరానాయుడు, మూడవ టి సి మెంబర్ గా పల్ల పాపినాయు డు, నాలుగవ టిసి మెంబర్ గా అల్లు



అప్పలనాయుడు,5వ టిసి మెంబర్ గా బొంగు తిరుపతిరావు, ఆరవ టిసి మెంబర్ గా బోను అచ్యుతరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. అదేవిధంగా ఏడవ టి సి మెంబర్ గా గంట కృష్ణమూర్తి, ఎనిమిదవ టిసి మెంబర్ గా గుంట్రెడ్డి మధుసూద నరావు, 9వ టిసి మెంబర్ గా బర్ల రాంబాబు, పదవ టిసి మెంబర్ గా ద్వారపురెడ్డి భగవాన్ నాయుడు , పదకొండవ టిసి మెంబర్ గా దత్తి సత్యనాయుడు ,12వ టిసి మెంబ ర్ గా ద్వారపురెడ్డి అప్పలనాయుడు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి అప్పలనాయుడు తెలిపారు. ఈనామినేషన్ కార్యక్ర మంలో మరడాన తవిటినాయుడు, మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి ధనుజ యరావు, పెద్దింటి శ్రీధర్, యేగిరెడ్డి సింహాచలంనాయుడు, గుంట్రెడ్డి అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా సాగునీటి సంఘాల ఎన్నిక

విజయనగరం బ్యూరో, డిసెంబర్ 14 : జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. జాయింట్ కలెక్టర్ ఎస్ సేతు మాధవన్ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆదేశాలకు అనుగుణంగా, ఎన్నికల ప్రక్రియను సజావుగా ప్రశాంతంగా పూర్తి చేసేందుకు జెసి ఇంతకుముందే పలు సూచనలు జారీ చేశారు. అంతేకాకుండా ఆయన స్వయంగా విజయనగరం మండలంలోని ద్వారపూడి గ్రామంలో



నిర్వహించిన ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు. తాసిల్దార్ కూర్మనాధరావు, ఇరిగేషన్ అధికారులు అక్కడి పరిస్థితి గురించి జెసికి వివరించారు. అదేవిధంగా సాగునీటి సంఘాల ఎన్నికల జిల్లా నోడల్ అధికారి, ఇరిగేషన్ ఈఈ ఎం.వెంకటరమణ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు. ఎన్నికలు పూర్తయిన తర్వాత గెలుపొందిన సంఘాల అధ్యక్ష ఉపాధ్యక్షులకు ఎన్నికల అధికారులు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.




# ప్రశాంతంగా ఆవ కాలువ ఎన్నికలు

**పాయకరావుపేట డిసెంబర్ 14 మేజర్ న్యూస్ :**
గోపాలపట్నం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆవ కాలువకు సంబంధించిన ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.ఆవ కాలువ చైర్మన్ గా గణపర్తి చంద్ర నరసింహారావు ఎన్నికయ్యారు.వైస్ చైర్మన్ గా ప్రగడ అప్పారావు,డైరెక్టర్లుగా సఖిలేటి శ్రీను,దంతులూరి గోపీనాథ్,తంపా రామ సుందరం,కంకిపాటి గోవింద్ ఎన్నికయ్యారు.విజయం సాధించిన అభ్యర్థులను కూటమి నాయకులు ఘనంగా సత్కరించి అభినందించారు.

# ధాన్యం మిల్లులను తనిఖీ చేసిన జెసి సేతు మాధవన్

విజయనగరం బ్యూరో, మేజర్ న్యూస్ , డిసెంబర్ 14 : పలు రైస్ మిల్లలను జాయింట్ కలెక్టర్ ఎస్ సేతు మాధవన్ శనివారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ధాన్యం తూకం, అన్లోడింగ్ పై ఆరా తీశారు. జాయింట్ కలెక్టర్ ముందుగా గంట్యాడ మండలంలోని శ్రీనివాస, కనకదుర్గ రైస్ మిల్లులను తనిఖీ చేశారు. తూకం



విషయంలో ఆ మిల్లుల పై వచ్చిన ఆరోపణపై ప్రశ్నించారు. అన్లోడింగ్ పై ఆరా తీశారు. నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మురపాక రైతు సేవా కేంద్రాన్ని సందర్శించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యం సేకరణను వేగవంతంగా చేయాలని ఆదేశించారు. గజపతినగరం మండలంలో వాసవి రైస్ మిల్లును కూడా జెసి తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ట్రక్ షీట్లు పెండింగ్ లేకుండా చూడాలని జెసి ఆదేశించారు. ఈ పర్యటనలో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ మీనా కుమారి, ఆయా మండలాల తాసిల్దారులు, డీటీలు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# టీం స్పిరిట్, మానసిక, శారీరక వికాశానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయి

## విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విజయనగరం బ్యూరో , మేజర్ న్యూస్ : విజయనగరం 5వ బెటాలియన్ చింతలవలస ఎపిఎస్పీ పరేడ్ గ్రౌండు నందు డిసెంబరు 14న నిర్వహించిన 36వ వార్షిక పోలీసు స్పోర్ట్స్, గేమ్స్ మీట్ - 2024 ప్రారంభ వేడుకల్లో విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ముఖ్య అతిథిగా హాజరై, క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ వార్షిక క్రీడా పోటీల్లో 5వ బెటాలియన్ వివిధ కంపెనీలకు చెందిన తొమ్మిది జట్లు స్పోర్ట్సు అండ్ గేమ్స్ మీట్లో పాల్గొని, తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించనున్నాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - మావోయిస్టులు, తీవ్రవాదులతో పోరాటం చేయడంలో బెటాలియన్ కు ఘనమైన చరిత్ర కలదని, వారి చట్ట వ్యతిరేక చర్యలను నియంత్రించడంలో బెటాలియన్ పోలీసుల పాత్ర ఎనలేనిదన్నారు. బెటాలియన్ పోలీసులు సాధించిన కృషి ఫలితంగా నేడు మనందరం సురక్షితంగా జీవించగలుగుతున్నామన్నారు. ఈ బెటాలియన్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందిలో స్ఫూర్తిని నింపేందుకు గేమ్స్ అండ్ స్పోర్ట్సు మీట్ ను నిర్వహించుకుంటున్నామన్నారు. విధి నిర్వహణలో పోలీసులు ఎదుర్కొంటున్న తీవ్రమైన పని, మానసిక ఒత్తిడి, కాలాతీతంగా పని చేయడం, సమయానికి భోజనం చేయని కారణంగా ఆరోగ్యంపై ప్రత్యేకంగా శ్రద్ధ వహించలేక రిటైరయ్యే సమయానికి అనారోగ్యం పాలవుతున్నామన్నారు. ఈ స్పోర్ట్సు మీట్ పోలీసు సిబ్బందిలో స్ఫూర్తి నింపడంతోపాటు, ఒక మంచి ఆరోగ్యకరమైన వాతావరణంలో పని చేయడం, శారీరక సామర్థ్యాన్ని, మానసిక ఆనందాన్ని మెరుగుపర్చుకోవడానికి, ఉద్యోగుల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పరుచుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అంతేకాకుండా, మనలో పోటీతత్వంను, ఓటమి నుండి గెలుపుకు అవసరమైన సమిష్టితత్వంను పెంచేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. బెటాలియన్ కమాండెంట్ మలికా గార్గ్ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగుల్లో విధుల నుండి కాస్తా ఉపశమనం కల్పించేందుకు సంవత్సరాంతంలో ప్రతీ బెటాలియన్, పోలీసు యూనిట్స్ స్పోర్ట్సు అండ్ గేమ్స్ మీట్ నిర్వహించుకోవడం ఒక మంచి సంప్రదాయంగా వస్తుందన్నారు. బెటాలియన్ పోలీసులు వేరు వేరు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తుంటారని, ఈ క్రీడల కారణంగా అందరూ ఒక చోటకు చేరుకొని, సమిష్టిగా కలిసి పని చేసేందుకు తగిన స్ఫూర్తిని మనకు అందిస్తాయన్నారు. ప్రతీ ఒకరు ఆరోగ్యంగా ఉండేందుకు మంచి ఆహారాన్ని తీసుకోవడంతోపాటు, శారీరక సామర్థ్యాన్ని మెరుగుపర్చు కొనేందుకు ఎక్సర్సైజ్ చేసేందుకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. నక్సలిజం తీవ్రమైన ప్రభావం చూపిన కాలంలో వారి తీవ్రవాద కార్యకలాపాలను నియంత్రించుటలో భాగంగా 31 మంది బెటాలియన్ పోలీసులు వివిధ సందర్భాల్లో తమ ప్రాణాలను కోల్పోయిన ఘనమైన చరిత్ర ఉందని, అటువంటి బెటాలియన్ లో పని చేయడం తనకు ఎంతో గర్వంగా ఉందని కమాండెంట్ మలికా గార్గ్ అన్నారు.

36వ వార్షిక క్రీడలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, కమాండెంట్ మాలిక గార్గ్ మరియు ఇతర పోలీసు అధికారులు గాలిలోకి బెలూన్లును ఎగురవేసి, వార్షిక క్రీడలను ప్రారంభించారు. 5వ బెటాలియన్ వివిధ కంపెనీలకు చెందిన తొమ్మిది జట్లుకు ఆర్ఎస్ఐలు నాయకత్వం వహించగా, ఆయా జట్లకు చెందిన పోలీసు సిబ్బంది తమ క్రీడా ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. ప్రారంభం రోజున నిర్వహించిన 800 మీటర్ల పరుగు పందెం, షాట్ పుట్, జావెలిన్ త్రో, బాస్కెట్ బాల్, క్రికెట్ పోటీల్లో విజేతలుగా నిలిచిన పోలీసు సిబ్బంది, జట్లకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, కమాండెంట్ మాలిక గార్గ్ అభినందించి, విజేతలుగా మెడల్స్, జ్ఞాపికలను, సర్టిఫికేట్స్ ను ప్రదానం చేసారు. క్రీడా పోటీల ప్రారంభ వేడుకల్లో వివిధ పోలీసు జట్లు నిర్వహించిన మార్చ్ పాస్ట్ ఆహ్వానితులను ఎంతగానో ఆకట్టుకోగా, ఈ పోటీల్లో క్రీడా స్ఫూర్తితో వ్యవహరిస్తామని, విధులను అంకిత భావంతో నిర్వర్తిస్తామని పోలీసు ఉద్యోగులు ప్రతిజ్ఞ చేసారు. ఈ క్రీడా పోటీల ప్రారంభ వేడుకలకు మహేష్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ వార్షిక క్రీడా పోటీల ప్రారంభ వేడుకల్లో అడిషనల్ కమాండెంట్ లక్ష్మీ నారాయణ, అసిస్టెంట్ కమాండెంట్ బాపూజీరావు, రమణమూర్తి, శ్రీనివాస్, గోపాలకృష్ణ, రిజర్వ ఇన్స్పెక్టర్లు జి.రవీంద్ర, ఎం.శ్రీనివాసరావు, దానయ్య, నూకరాజు, దామోదర్, కే.కే.ఎం.రాజు, కేశవరావు, చంద్ర మోహన్, ఎ.శ్రీనివాసరావు, సుధాకర్ బాబు, చంద్రశేఖర్, సమర్పణరావు, ఎన్.గణేష్, ఎఓ శోభారాణి, పలువురు ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# మంగవరం కాలువ నీటి సంఘం చైర్మన్‌గా గూటూరు రామ గోవిందు ఎన్నిక

పాయకరావుపేట డిసెంబర్ 14 మేజర్ న్యూస్:మంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మంగవరం కాలువకు సంబంధించిన నీటి సంఘం ఎన్నికలు జరిగాయి.ఈ ఎన్నికల్లో గూటూరు రామ గోవిందు చైర్మన్ గా ఎన్నికయ్యారు.వైస్ చైర్మన్ గా సుంకర అప్పారావు,డైరెక్టర్లుగా కోనే శివ,దొడ్డిపట్ల సత్యనారాయణ,సురకాసుల రాంబాబు,కర్రి రాంబాబు ఎన్నికయ్యారు.జనసేన నియోజకవర్గ ఇన్చార్జి గెద్దం బుజ్జి,టిడిపి నాయకుడు గూటూరు శ్రీను విజయం సాధించిన అభ్యర్థులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.



## సూరప్ప చెరువు సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షునిగా ఆదినారాయణ



నెల్లిమర్ల, డిసెంబరు 14, మేజర్ న్యూస్: మండలంలోని కొండగుంపాంలో సూరప్ప చెరువు సాగునీటి వినియోగదారుల సంఘం సభ్యులను రైతులు శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుని గా పతివాడ ఆదినారాయణ, ఉపాధ్యక్షులుగా మైపాడ అప్పలస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టిసిలుగా పతివాడ భాస్కరరావు, పతివాడ గణేష్, నడిపేన రాము, జోగ రమణ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి డి. నరేష్, విఆర్ఓ వెంకట లక్ష్మి, కార్యదర్శి తౌడు ఎన్నికలు నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని సర్పంచి పతివాడ అప్పన్న, కూటమి నాయకులు పతివాడ గోవిందరావు, మొయిద లక్ష్మణరావు, గ్రామ పెద్దలు అభినందించారు.

## ముతా కాలువ చైర్మన్‌గా చించలపు రామారావు ఎన్నిక



పాయకరావుపేట డిసెంబర్ 14 మేజర్ న్యూస్ : ముతా కాలువ చైర్మన్ గా చించలపు రామారావు ఎన్నికయ్యారు. ఎస్.నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ముతా కాలువకు సంబంధించిన ఎన్నికలు జరిగాయి.ఆరు టిసి లకు ఎన్నికల నిర్వహించగా నాల్గవ టిసి కు సంబంధించిన ఎన్నికలు వాయిదా పడినట్లు ఎన్నికల అధికారి తెలిపారు.వైస్ చైర్మన్ గా కసేపు రామకృష్ణ,డైరెక్టర్లుగా కలిగట్ల బాబురావు,అల్లు గోవింద్,మద్ది శ్రీనివాస్ రెడ్డి ఎన్నికయ్యారు.ఎన్నికైన అభ్యర్థులను చించలపు ప్రదీప్,చించలపు వెంకటకృష్ణ,పల్లెల సత్యనారాయణ,రావాడ గోవింద్ రెడ్డి,శాంతమ్మ తదితరులు శాలువ పూలదండలతో ఘనంగా సత్కరించి అభినందించారు.




# నీటి సంఘాలు ఎన్నికలలో అధికార, ప్రతి పక్షం సర్దుబాట్లు.!

**వైసిపి టిడిపి నాయకులు అవగాహన ఒప్పందం.!**

**వైయస్సార్ బడా నేత చేజారిన అధ్యక్ష ఉపాధ్యక్ష పదవులు.!**

**అర్ధాంతరంగా వాయిదా పడిన ఒక నీటి సంఘ ఎన్నిక.!**

మెరకముడిదాం డిసెంబర్ 14 మేజర్ న్యూస్. శనివారం మెరకముడిదాం మండలంలో జరిగిన 15 సాగు నీటి సంఘాల ఎన్నికల్లో కొన్ని చోట్ల అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకుల మధ్య సర్దుబాటు ఒప్పందం కుదిరి,"నీది తెనాలి , నాదీ తెనాలి "అన్నట్లు వ్యవహరించి అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులను పంచుకున్నట్లు గుస గుసలు వినిపిస్తున్నాయి. సాగునీటి సంఘాల ఎన్నికల పుణ్యమా అని ఉభయ పార్టీలు నాయకులు మనసు విప్పి మాట్లాడుకుని ఆది నీకు, ఇది నాకు అన్నట్లు వ్యవహరించినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల ముందు సెమీ ఫైనల్ గా, జరిగిన ఈ సాగునీటి సంఘాల ఎన్నికలు "లక్ష్మీ బాంబును తలపించి పేలుతాయని అనుకుంటే ఇరు పార్టీల అవగాహనా ఒప్పందముతో ఈ ఎన్నికలు సీమ టపాకాయలా" తుస్సుమన్నాయి. ఈ ఎన్నికల పుణ్యమా అని ఇంతవరకు బాహీ బాహీ అని తిరుగుతున్న ఇరు పార్టీల నాయకులు సాగునీటి సంఘాల ఎన్నికలతో భాయీ, భాయి అంటూ చేతుల కలుపుకోవడం విశేషం. అచ్చ తెలుగులో చెప్పాలంటే కర్ర విరగకుండా, పాము చావకుండా ఈ సాగు నీటి సంఘాల ఎన్నికలలో రెండు పార్టీల నాయకులు వ్యవహరించారు. కొన్ని చోట్ల వైఎస్ఆర్ పార్టీ నాయకులు ఎన్నికలను బహిష్కరించగా, మరి కొన్ని చోట్ల, వైయస్సార్, టిడిపి నాయకులు సర్దుబాటు చేసుకున్నట్లు శనివారం నాడు జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలు నిరూపితం చేస్తున్నాయి. ఇదిలా ఉండగా సాగునీటి సంఘాలు అధ్యక్ష, ఉపాధ్యక్షులు పదవులను, నీటి సంఘం ఎన్నికల పుట్టుక నుంచి తామే గెలుపొందుతూ వస్తున్న వైఎస్ఆర్ పార్టీకి చెందిన సోమలింగాపురం బడా నేత నుంచి చేజారి తెలుగుదేశం పార్టీ ఖాతాలో చేరింది. మండలంలో సోమలింగాపురం సాగునీటి సంఘ ఎన్నికకు ఒక ప్రత్యేకత ఉంది. కొర్లాం నీటి సంఘ ఎన్నికలలో వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకుడు బూర్లే. నరేష్ కుమార్ ప్యానల్ గెలుపొందగా, బైరిపురంలో మాత్రం, కెంగువ. ధనుంజయ పప్పల.కృష్ణ మూర్తి చెరొకటి పంచుకున్నారు. ఉత్తరావల్లి, మెరకముడిదాం, బైరిపురం సాగునీటి సంఘాల ఎన్నికలలో ఇరు పార్టీ నేతలు సర్దుబాటు చేసుకున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఒక ప్రముఖ పంచాయతీ నీటి సంఘం ఎన్నిక సమాచారం ఇతి మిద్దముగా తెలియ రాలేదు. సాగునీటి సంఘాల ఎన్నికల ఫలితాలు ఇలా ఉన్నాయి. మెరకముడిదాం అధ్యక్షుని గా, మంత్రి. లక్ష్మ నాయుడు టిడిపి , ఉపాధ్యక్షుని గా, బంటుపల్లి హైమావతి వైఎస్ఆర్, ఉత్తరావల్లి మండపవాని చెరువు మండల. లక్ష్మ నాయుడు, వైయస్సార్, కర్రి. లక్ష్మ నాయుడు వైయస్సార్, కోమటి చెరువు దూడి. శ్రీను వైఎస్సార్ కోరాడ సన్యాసప్పుడు వైయస్సార్, సదా శివుని చెరువు రాడ. నరీన్ టిడిపి వంజరాపు జయమ్మ టిడిపి, బద్ది చెరువు వావిలపల్లి గౌరీ శంకర్రావు టిడిపి రాడ గౌరి నాయుడు, టిడిపి ఇప్పలవలస లక్ష్మ నాయుడు చెరువు రౌతు వెంకటరమణ వైయస్సార్ రౌతు సురేష్ వైయస్సార్ సీతగడ్డ తెలకల వాని చెరువు పెనుమర్తి. రాములు వైయస్సార్ మిరియాల. నారాయణమ్మ వైయస్సార్ బిల్లలవలస రామసాగరం టి. నారాయణమూర్తి రాజు టిడిపి నగరపు. వెంకటలక్ష్మి టిడిపి, బైరిపురం ఆనంద సాగరం ఇంగువ కాంతమ్మ టిడిపి మీసాల వెంకటరమణ వైయస్సార్ , కొర్లాం మార్కొండ పట్నాయకుని చెరువు జమ్ము. శంకర్రావు వైయస్సార్ పైల సాంబమూర్తి వైయస్సార్ సోమలింగాపురం రేగటి చెరువు సిరువూరి. వర్మరాజు టిడిపి ఇసుకులపల్లి కృష్ణమూర్తి రాజు టిడిపి గరుగుబిల్లి వెంకటరాజు చెరువు వాల్లె. వెంకటరమణ టిడిపి బూడి.శంకరరావు టిడిపి మాన్యం చెరువు రేగాన. శంకరరావు టిడిపి ఆవాల .అనంతరావు టిడిపి, పూతిక వలస రంగసాగరం కలిగిన. అప్పలనాయుడు టిడిపి దామోదర శివరాం టిడిపి అధ్యక్ష ఉపాధ్యక్షులుగా గెలుపొందారు. ఎన్నికలను మండల రెవెన్యూ అధికారి అజూ రఫీ జాన్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి భాస్కరరావు లు సజావుగా జరిపించుటలో కృతకృత్యులయ్యారు.





## నందివానివలస సమీపంలో కరిరాజులు సంచారం

**తామరచెరువులో సేద తీరిన ఏనుగులు**

**పంట పొలాలకు వెళ్లేందుకు**

**భయపడుతున్న రైతులు...**



గరుగుబిల్లి, డిసెంబర్ 14 , మేజర్ న్యూస్: మండల పరిధిలోని నందివానివలస గ్రామ సమీపంలో శనివారం ఏనుగులు సంచరిస్తు నాయి. కొమరాడ, జియ్యమ్మ వలస, పార్వతీపురం మండలాల పరిధిలో సంచరించిన ఏనుగుల గుంపు మండల పరిధిలోని నందివానివలస గ్రామ సమీపంలోని తామర చెరువులో కొంతసేపు సేద తీరాయి. అనంతరం పంట పొలాల్లో సంచరిం చాయి. అయితే నందివానివలస గ్రామ పరిసర ప్రాంతాలల్లోని పంట పొలాల్లో సంచరిస్తుండడంతో రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు భయాందోళనలు వ్యక్తం చేస్తు న్నారు. పంట పొలాల్లో సంచరిస్తున్న ఏనుగులు గుంపు అరటి, వరి తదితర పంటలను పాడు చేస్తుండ డంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఈప్రాంతం నుంచి ఏనుగులను తరలించేందుకు అధికారులు తగు చర్యలు చేపట్టా లని డిమాండ్ చేస్తున్నారు.

## కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులుగా పల్ల పాపినాయుడు

**ఉపాధ్యక్షుడిగా కండేన బలరాం నాయుడు ఎన్నిక**

**అభినందించిన తవిటినాయుడు,**

**ధనుంజయరావు, పెద్దింటి శ్రీధర్...**



గరుగుబిల్లి, డిసెంబర్ 14, మేజర్ న్యూస్: తోటపల్లి పాత రెగ్యులేటర్ కుడి కాలువ పరిధిలోని కొత్తూరు నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా మూడవ ప్రాదేశిక సభ్యులు పల్ల పాపినాయుడును ఉపాధ్యక్షులుగా రెండవ టి సి మెంబర్ కండేన బలరానాయు డును ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల అధికారి దత్తి అప్పల నాయుడు తెలిపారు. కొత్తూరు నీటి వినియోగదారుల సంఘం పరిధిలోని 12 మంది ప్రాదేశిక సభ్యులు ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. ఈమేరకు ప్రాదేశిక సభ్యులు అందరి ఏకాభిప్రా యంతో అధ్యక్షులుగా పల్ల పాపి నాయుడును, ఉపాధ్యక్షులుగా కండేన బలరానాయుడును ఎన్ను కున్నారు. ఈసందర్భంగా అధ్యక్షులు గా ఎన్నికైన పాపినాయుడును, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన బలరాం నాయుడును రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు మరడాన తవిటి నాయుడు, మాజీ ఎంపీపీ ద్వారపు రెడ్డి ధనంజయరావు, పెద్దింటి శ్రీధర్, గుంట్రేడ్డి అప్పలనాయుడు, యేగిరెడ్డి సింహాచలంనాయుడు ,తదితరులు అభినందించారు.

## శారడా స్టీల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

కొత్తవలస డిసెంబర్ 14 మేజర్ న్యూస్.మండలంలోని కంటకాపల్లి పంచాయతీ పరిధిలోగల శారడా స్టీల్స్ వారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది స్పెషలిస్టులు న్యూరో ఆర్థోపెడిక్. ఈఎన్టి. బోన్.జనరల్ తదితరులు భాగాలను అనుభవం కలిగిన డాక్టర్లతో కంటకాపల్లి. కాటకాపల్లి. సాంబయ్యపాలెం. కొత్త సుంకరపాలెం తదితర గ్రామాల నుంచి వచ్చిన సుమారు 200 మందికి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. బ్లడ్ టెస్ట్ లు యూరిన్ టెస్ట్ లు. బిపి షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి రోగులకు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా యాజమాన్యం మాట్లాడుతూ కంపెనీ తరఫున పలు స్వచ్ఛంద కార్యక్రమాలను. నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ గోవింద్. డాక్టర్ కార్తీక్డాక్టర్ . కృష్ణమూర్తి. డాక్టర్ టి సుబ్బారావు. డాక్టర్ వెంకటరావు ఎండి సలీం పాల్గొనగా యాజమాన్యం తరఫున డీజీఎం సి హెచ్ ఆర్ సన్యాసిరావు . ఏజీఎం మనోజ్ కుమార్ ఆచార్య. సీనియర్ మేనేజర్స్ ప్రదీప్ కుమార్ పద్మాకర్ అసిస్టెంట్ మేనేజర్ హెచ్ఆర్ శంకర్రావు సీనియర్ ఆఫీసర్ హెచ్ఆర్ సంతోష్ కుమార్ సర్పంచ్ మదిన లక్ష్మి అప్పల రమణ. మాజీ ఎంపీటీసీ మిడతాన కాశీ విశ్వనాధ రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల పెంపుపై ఆగ్రహం

**సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ బిల్లుల దగ్ధం**



సీతానగరం డిసెంబర్ 14 మేజర్ న్యూస్ : విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగా శనివారం మండల కేంద్రంలో, పెదభోగిల పంచాయతీ కేంద్రం బుడ్డిపేట . రామవరంపంచాయతీ .రెడ్డివానివలసబగ్గందొర వలస గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ బిల్లులు దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు ...లిఈ సందర్భంగా సిపిఎం నాయకులు గవర వెంకట రమణ,రెడ్డి లక్షుం నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజలను మోసగించిందని ,విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని, గత ఎన్నికలకు ముందు వాగ్దానం చేసిన నాటి ప్రతిపక్ష నేత నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు మాటతప్పి ప్రజలపై 16 వేల కోట్ల రూపాయల విద్యుత్ చార్జీలు భారాన్ని మోపడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు.. ఇప్పటికైనా పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు ఈ భారంతో పాటు స్మార్ట్ మీటర్ల భారాన్ని కూడా ప్రజలపై మోపేందుకు కూడా ప్రభుత్వం సిద్ధ పడుతుందని తెలిపారు.స్మార్ట్ మీటర్లు వినియోగంలోకి తెస్తే ఒక్క మీటర్ ఖరీదు, ఫిక్సింగ్ చార్జీలు కలిపి మొత్తం 35 వేలు 800 రూపాయలు కూడా ప్రజల భరించాలని తెలిపారు, ఇలాంటి అనాలోచిత మోసకారి విధానాలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడనాడాలని హెచ్చరించారు,లేని యెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు , ఆర్. ఈశ్వరరావు పి. చిన్నారావు, బొత్స శ్రీను, అచ్యుత రావు, త్రినాథ,సీతం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రాజవరం కాలువ నీటి సంఘం అధ్యక్షుడిగా పిరుమళ్ళ గోవిందరావు ఎన్నిక




పాయకరావుపేట డిసెంబర్ 14 మేజర్ న్యూస్ : రాజవరం కాలువ నీటి సంఘం అధ్యక్షుడిగా పిరుమళ్ళ గోవిందరావు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా కుండల నాగరాజు,డైరెక్టర్లుగా పిరుమళ్ళ కృష్ణ,అడపా నాగ వెంకట సత్యనారాయణ, వంకా కృష్ణ,చెదులూరి రామచంద్రరావు ఎన్నికయ్యారు. టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు,దేవవరపు రాజబాబు,బొంది కాశీ విశ్వనాథ్ తదితరులు విజయం సాధించిన అభ్యర్థులను సత్కరించి అభినందించారు.

## లోక్ అదాలత్ తో కేసుల సత్వర పరిష్కారం

పార్వతీపురం, డిశంబర్ 14, మేజర్ న్యూస్ : జాతీయ లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ లో ఉన్న కేసులను సత్వరం పరిష్కరించుకోవడానికి అవకాశం ఉంటుందని రెండవ అదనపు జిల్లా జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ అధ్యక్షులు ఎస్.దామోదరరావు అన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జిల్లా జడ్జి కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునేందుకు జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించడం జరిగిందన్నారు. లోక్ అదాలత్‌తో ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాలను వేగవంతం చేయడం, సామరస్యపూర్వక పరిష్కారాలను ప్రోత్సహించే దిశగా చర్యలు తీసుకున్నామని జడ్జి చెప్పారు. సమాజంలోని అన్ని వర్గాలకు అందుబాటులో ఉండి, సమర్థవంతమైన న్యాయాన్ని అందించాలనే లక్ష్యంతో లోక్ అదాలత్ పని చేస్తుందని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా పెండింగ్‌లో ఉన్న వివాహ, ఆస్తి వివాదాలు, మోటారు ప్రమాద క్లెయిమ్‌లు, భూసేకరణ, పరిహారం, సర్వీస్ మరియు లేబర్‌కు సంబంధించిన కేసులతో సహా సెటిల్‌మెంట్ అంశాలను కలిగి ఉన్న కేసులు త్వరితగతిన పరిష్కరించేందుకు వీలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఎంతో దూరం నుండి కక్షిదారులు కోర్టులకు వస్తున్నారని, లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారం వల్ల వారికి మానసిక వత్తిడి తగ్గడమే కాకుండా, ఖర్చులు కూడా తగ్గుతాయని అన్నారు. ఇలాంటి లోక్ అదాలత్ కార్యక్రమాలను ప్రతీ కక్షిదారుడు సద్వినియోగం చేసుకుని పెండింగ్ లో ఉన్న కేసుల నుండి విముక్తి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా సీనియర్ లాయరు గంటా అబ్బాయి కుటుంబ ఆస్తుల తగాదాను రాజీ చేసామని లాయరు టి. జోగారావు తెలిపారు.

# ఉపాధి హామీ ఎస్టీ, ఎస్సి పార్వతీపురం జిల్లా అధ్యక్షులు గా గంటారామకృష్ణ



పార్వతీపురం, డిసెంబర్ 14, మేజర్ న్యూస్ : ఎస్సీ,ఎస్టీ జిల్లా కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు.పార్వతీపురం మన్యం జిల్లా లో నేడు ఎస్సి,ఎస్టీ ఉపాధిహామీ ఉద్యోగుల సంఘం ఏర్పాటు చేసారు. ఎస్సి, ఎస్టీ జిల్లా కార్యవర్గ అధ్యక్షులు గా ఉపాధి హామీ టెక్నీకల్ అసిస్టెంట్ గంటా రామకృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీ కులాలకు చెందిన సమస్యలు పై పోరాడతామన్నారు. మనకు ప్రభుత్వం నుండి రావాలిసిన రాయితీ పై రావాలసిన వాటిపీ పోరాడి సాధిస్తామన్నారు.గత 19 సంవత్సరాలు నుండి రాష్ట్రంలో ఎస్సి,ఎస్టీ ఉపాధిహామీ ఉద్యోగుల సంఘం లేని కారణం తో ఎస్సి,ఎస్టీ ఉపాధి హామీ ఉద్యోగుల సంక్షేమం,భద్రత వారి హక్కులు పట్టించుకునే అవకాశం లేకుండా పోయిందన్నారు.

రాష్ట్రం లో ఎస్సి ,ఎస్టీ ఉపాధిహామీ సంఘం కార్యవర్గం ఎన్నుకున్నక జిల్లా కమిటీ లు ఏర్పాటు నేపథ్యం లో పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ కార్యవర్గం ఏపీవో భాను ఆధ్వర్యంలో నేడు ఎన్నుకోవడం జరిగిందన్నారు.పార్వతీపురం బెలగాం లోని ఏపి అపార్ట్మెంట్ భవనం లో మీటింగ్ జరిగిందన్నారు. టెక్నికల్ అసిస్టెంట్ గంటా రామకృష్ణ నీ ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షుడు గా ఎన్నుకోవడం జరిగింది అలాగే ఉపాధ్యక్షులు గా మందంగి హరనాథ్, తుట్ట తిరుపతి కార్యదర్శి గా, ఈ.సి చిట్టిబాబు జాయింట్ సెక్రటరీ గా, ప్రసాద్ ట్రెజరర్ గా, భద్ర, వెంకటరమణ గా ఎన్నుకోవడం జరిగిందన్నారున్నారు.



## హీమోగ్లోబిన్ పరీక్ష అధిక ప్రమాద

# గర్భదారణ నిర్వహణ శిక్షణలలో అవగాహన




### జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగన్మోహన్

పార్వతీపురం,డిసెంబర్14, మేజర్ న్యూస్ : ట్రూ హెచ్.బి పరికరంతో హీమోగ్లోబిన్ పరీక్షల శిక్షణ వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో, హైరిస్క్ గర్భిణీ నిర్వహణ నియమాలపై శిక్షణ స్థానిక ఎన్జీఓ హోమ్ లో నిర్వహించారు. వైద్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు కార్యక్రమాల్లో శనివారం పాల్గొని వైద్య సిబ్బందికి పలు సూచనలు తెలియజేసారు. రక్తహీనత గుర్తించడంలో హీమోగ్లోబిన్ పరీక్ష కీలకమని, నివేదికలు స్పష్టంగా ఉండాలంటే పరీక్షా నిర్వహణలో నిర్దేశించిన పద్ధతులు,ప్రమాణాలను అవలంబించడం అవసరమని పేర్కొన్నారు. వైద్య పరికరాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా,వాటి నాణ్యతా మెరుగ్గా ఉండేలా జాగ్రత్త పర్చాలన్నారు.అవసరమైన వారికి కొత్త హెచ్.బి డివైజ్ లను అందజేశారు.శిక్షణలో పొందిన పరిజ్ఞానంతో మెరుగైన ఫలితాలకై కృషి చేయాలన్నారు. ట్రూ హెచ్.బి పరికరంతో అక్కడ సిబ్బంది పరీక్ష చేయు విధానాన్ని గమనించారు.ఆర్మన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీకృత అధిక ప్రమాద గర్భదారణ నిర్వహణ నియమాలు శిక్షణలో డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ గర్భిణీలలో ప్రమాదకర ఆరోగ్య సమస్యలను సకాలంలో గుర్తించడం అత్యంత ఆవశ్యకమని,తద్వారా హైరిస్క్ సమస్యను ఏవిధంగా నివారించాలి అందుకు అవసరమైన కార్యాచరణ సత్వరమే చేపట్టాలన్నారు.గర్భిణీ నమోదు నుండి ప్రసవానంతరం వరకు



ఏ సందర్భంలోనైనా ప్రమాద సూచనలు ఉండవచ్చని ముఖ్యంగా ఎనీమియా(రక్తహీనత), అధిక రక్తపోటు,ప్రసవ పూర్వ రక్తస్రావం,మధుమేహం,ఎపిలెప్సీ సకాలంలో గుర్తించడం ముఖ్యమని సూచించారు.గర్భిణీల్లో హైరిస్క్ సమస్యలను సులభంగా గుర్తించడం,వాటి నిర్వహణ విధానం తెలియజేయడంలో శిక్షణ ఎంతగానో దోహద పడుతుందన్నారు.

# ఇంధన పొదుపు అలవాటుగా మారాలి

పార్వతీపురం , డిశంబరు 14, మేజర్ న్యూస్ : ఇంధన పొదుపు అలవాటుగా మారాలని జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక అన్నారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి 20వ తేది వరకు జరగనున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల కార్యక్రమాన్ని శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జాయింట్ కలెక్టర్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంధన పొదుపు అలవాటుగా మార్చుకోవాలని తద్వారా విద్యుత్తు పొదుపు కావడమే కాకుండా అవసరాలకు సరిపడా ఉపయోగించుకోవడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. వృధాను అరికట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ఇంధనం పొదుపు పై అవగాహన తప్పనిసరి అన్నారు. సాంప్రదాయ బల్బుల స్థానంలో ఎల్ఈడి




బల్బులను వాడుదామని తద్వారా 60 శాతం కు పైగా విద్యుత్ ఆదా చేద్దామని పిలుపునిచ్చారు. ఇంధనాన్ని ఆదా చేస్తే భావితరాలకు భరోసాను ఇవ్వగలమని తెలిపారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ను పొదుపుగా వినియోగించాలని సూచించారు. సమష్టి కృషితోనే ఇది సాధ్యమని ఆమె చెప్పారు. ఇంటిపై సోలార్ పలకల ఏర్పాటుతో ఎవరికి వారే విద్యుత్ తయారు చేసుకొని తద్వారా ఎలక్ట్రిసిటీ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. ఇంధన వనరుల పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిది ఆమె పేర్కొన్నారు. ఒక యూనిట్ విద్యుత్తును ఆదా చేయటం వల్ల రెండు యూనిట్లు ఉత్పత్తి భారం తగ్గుతుందన్నారు. ప్రతి ఒక్కరూ అవసరం లేని సమయంలో స్విచ్ ఆఫ్ చేయాలన్నారు. ఇంధనం పొదుపు వలన భవిష్యత్తు అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు.ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ కే.చలపతి రావు మాట్లాడుతూ ఇంధన పొదుపుపై జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# దక్షిణాయునిచెరువు నీటి సంఘ ఎన్నిక ఏకగ్రీవం

**అధ్యక్షులుగా మర్రాపు ప్రభాక రరావు, ఉపాధ్యక్షులుగా మర్రాపు చిట్టిబాబు...**

**ఎన్నికల అధికారి వంగపండు అఖిల్ నాయుడు వెల్లడి**

**అభినందించిన పురుషోత్తం నాయుడు, తెర్లి యల్ల నాయుడు తదితరులు...**

**ఏకగ్రీవంగా ఎన్నికైన టిసిలకు ధ్రువీకరణ పత్రాలు అందజేత**

గరుగుబిల్లి, డిసెంబర్ 14, మేజర్ న్యూస్: మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలోని దక్షిణాయుని చెరువు నీటి వినియోగదారుల సంఘం ఎన్నిక శనివారం ఏకగ్రీవం అయింది. ఈమేరకు దక్షిణాయుని చెరువు నీటి వినియోగదారుల సంఘం ఎన్నికను ఎన్నికల అధికారి వంగపండు అఖిల్ నాయుడు నిర్వహించారు. దక్షిణాయుని చెరువు నీటి సంఘం పరిధిలో మొత్తం ఆరు టిసిలు ఏకగ్రీవ మయ్యాయని ఎన్నికల అధికారి అఖిల్ నాయుడు తెలిపారు.ఒకటవ టిసి మెంబర్ గా మర్రాపు చిట్టిబాబు, రెండవ టిసి మెంబర్ గా గంట శాంతి కుమారి, మూడవ టి సి మెంబర్ గా



తెర్లి లక్ష్మ నాయుడు, నాలుగో టిసి నెంబర్ గా మర్రాపు

ప్రభాకరరావు, ఐదో టిసి మెంబర్ గా గొంగాడ తిరుపతిరావు, ఆరవ టిసి మెంబర్ గా బడే సింహాచలంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన టిసి మెంబర్ల ఏకా భిప్రాయతో అధ్యక్షులుగా మర్రాపు ప్రభాకరరావు, ఉపాధ్యక్షులుగా మర్రాపు చిట్టిబాబులను ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల అధికారి అధ్యక్ష ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ప్రభాకరరావు, చిట్టిబాబులను తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రాపు పురుషోత్త నాయుడు, గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ తెర్లి యల్లనాయుడు, మర్రాపు శ్రీనువాసరావు, గంట సింహాచలం, తదితరులు అభినందించారు.

## నీటిసంఘం అధ్యక్షులుగా పల్లా శ్రీనివాసరావు

## ఉపాధ్యక్షులుగా కేమి శెట్టి ఈశ్వరరావు ఎన్నికయ్యారు



వి మాడుగుల మేజర్ న్యూస్. మాడుగుల మండలం జాలం పల్లి పంచాయతీ చినిపెట్టగడ్డ ఆర్ఎంసి వన్ కి నీటి సంఘం ఎన్నికలు జరగగా ఈ సంఘానికి ప్రాదేశిక సభ్యులు 8 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సభ్యులు అందరి ఏకాభిప్రాయం తో అధ్యక్షులుగా పల్లా శ్రీనివాసరావు ఉపాధ్యక్షులుగా కేమ్ శెట్టి ఈశ్వరరావు ఎన్నుకున్నారు ఎన్నుకోబడిన అధ్యక్షుని ఉపాధ్యక్షులు ని జాలంపల్లి టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు బాణం భీమలింగేశ్వరరావు ఎల్ పొన్నావోలు పంచాయతీ గ్రామ శాఖ అధ్యక్షులు యనం శెట్టి సత్యారావు కూటమి నాయకులు పలువురు అభినందించారు

## ధనుర్మాస ఉత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

గాజువాక, మేజర్ న్యూస్: అగనంపూడి శాంతి నగర్ కాలనీలో ఉన్న కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల గోడపత్రికను శనివారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ధనుర్మాస ఉత్సవాలు ఈనెల 16వ తేదీన ఉదయం 6 గంటల 42 నిమిషములకు నెలగంట ప్రారంమవుతుందని ఆ



రోజు నుంచి జనవరి 14 వరకు ధనుర్మాస ఉత్సవములు జరుగుతాయని ఆలయ ప్రధాన అర్చకులు, కమిటీ సభ్యులు తెలిపారు. ధనుర్మాస ఉత్సవాలు పురస్కరించుకొని కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతిరోజు ఉదయం 4:30 గంటల నుంచి ధనుర్మాస పూజలు జరుగుతాయని ఈ యొక్క పూజలో భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఈ కే చారి , వెంకటలక్ష్మి , ఆలయ కమిటీ సభ్యులు సాయిబు నాయుడు , నరసింగరావు ,మాస్టారు సత్యనారాయణ , కృష్ణారావు , గురునాథ్, సోమశేఖర్ , మేడిశెట్టి ఉమామహేశ్వర, ఆలయ ప్రధానార్చకులు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల పెంపుపై సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

**విద్యుత్ బిల్లుల దగ్ధం చేసిన సిపిఎం నాయకులు**

**తక్షణమే పెంచిన విద్యుత్ బిల్లులు తగ్గించాలి**

**సిపిఎం నాయకులు బి వి రమణ డిమాండ్**

గరుగుబిల్లి, డిసెంబర్ 14, మే జర్ న్యూస్: విద్యుత్ చార్జీల పెంపుదలకు నిరసనగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగా శనివారం గరుగుబిల్లి మండల కేంద్రంలో, సుంకి పంచాయతీ కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ బిల్లులు దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సిపిఎం నాయకులు బి వి రమణ ,కరణం రవీంద్ర లు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజలను మోసగించిందని ,విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని గత ఎన్నికలకు ముందు వాగ్దానం చేసిన నాటి ప్రతిపక్ష నేత నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు మాటతప్పి ప్రజలపై 16 వేల కోట్ల రూపాయల విద్యుత్ చార్జీలు భారాన్ని మోపడం దుర్మార్గమైన చర్యఅని విమర్శించారు. ఇప్పటికైనా పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు ఈ భారంతో పాటు స్మార్ట్ మీటర్ల భారాన్ని




కూడా ప్రజలపై మోపేందుకు కూడా ప్రభుత్వం సిద్ధ పడుతుందని తెలిపారు. స్మార్ట్ మీటర్లు వినియోగంలోకి తెస్తే ఒక్క మీటర్ ఖరీదు, ఫిక్సింగ్ చార్జీలు కలిపి మొత్తం 35 వేలు 800 రూపాయలు కూడా ప్రజల భరించాలని తెలిపారు. ఇలాంటి అనాలోచిత మోసకారి విధానాలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడనాడాలని హెచ్చరించారు.లేని యెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు రెడ్డి సూర్యనా రాయణ ,దాసరి వెంకట నాయుడు, కునుకు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం దిగి రావాలి

పార్వతీపురం రూరల్,డిసెంబర్ 14, మేజర్ న్యూస్ : ప్రభుత్వం దిగి వచ్చి గిరిజన గురుకుల అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిస్కారం చేయాలని ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఉమ్మడి విజయనగరం జిల్లా



అధ్యకులు మువ్వల అమరనాథ్ డిమాండ్ చేసారు. ఈ మేరకు శనివారం జరిగిన అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల సామూహిక నిరాహార దీక్షల్లో అయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా అమరనాధ్ మాట్లాడుతూ ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలు గిరిజన విద్యా రంగాన్ని తిరోగమనం వైపు తీసుకెళ్లే విదంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేసారు. గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులను గిరిజన గురుకులాలకు ఎలా డెప్యూటేషన్ వేస్తారని ప్రశ్నించారు. ఈ చర్య మూలంగా అటు గురుకులాల్లో ఇటు ఆశ్రమాల్లో గిరిజన విద్యార్థులకు చదువులు లేని పరిస్థితి వచ్చిందని అన్నారు. ఇటువంటి అనాలోచిత, ఆశాస్త్రియ ఆలోచనలు మానుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గిరిజన సంఘాల నాయకులు రంజిత్ కుమార్, గణపతి, భగవాన్, అవుట్ అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు, వెంకట్, రాజేష్, రమేష్, కామేష్, మురళి, లక్ష్మి జ్యోతి, కవిత, దీప, షర్మిల తదితరులు పాల్గొన్నారు.

**జిల్లాలోని మన కళాశాల**

## ప్రథమ స్థానంలో ఉండాలి

**ప్రిన్సిపాల్ "శ్రీదేవి"**



నక్కపల్లి, డిసెంబర్14, మేజర్ న్యూస్ : నక్కపల్లి జూనియర్ కళాశాల ఈ ఏడాది ఫలితాల్లో గత ఏడాదిని అధిగమించి మొదటి స్థానంలో ఉండే విధంగా విద్యార్థులు కృషి చేయాలని కళాశాల ప్రిన్సిపల్ కే శ్రీదేవి విద్యార్థులు కోరారు. రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలో ప్రవేశపెట్టిన "సంకల్పము" కార్యక్రమంలో భాగంగా వెనుకబడిన విద్యార్థిని విద్యార్థులకు అందజేసిన క్వశ్చన్ బ్యాంకులను ప్రిన్సిపల్ శ్రీదేవి చేతుల మీదుగా శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు భీమసేన, అప్పారావు, కొప్పిశెట్టి హేమలత, శైలజ, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.



# నెల్లిమర్ల మండలంలో 11 సాగునీటి సంఘాల ఎన్నిక ఏకగ్రీవం



**- తంగుడిబిల్లి, సీతారామునిపేటలో సాగునీటి సంఘాలకు నిలిచిపోయిన ఎన్నిక**

నెల్లిమర్ల, డిసెంబరు 14, మేజర్ న్యూస్: మండలంలోని 11 సాగునీటి వినియోగదారుల సంఘాలకు శనివారం నిర్వహించిన ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. మండలంలో 14 సాగునీటి వినియోగదారుల సంఘాలు ఉండగా సారిపల్లిలో భూములు తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టుకు సేకరణ చేయడం వల్ల ఇక్కడ ఎన్నిక నిర్వహించలేదు. తంగుడిబిల్లి, సీతారామునిపేట సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నిక కొన్ని కారణాల వల్ల నిలిచిపోయాయి. మిగతా 11 సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. కొండగుంపాం సూరప్ప చెరువు సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షునిగా పతివాడ ఆదినారాయణ, ఉపాధ్యక్షులుగా మైపాడ అప్పలస్వామి, కొత్తపేట వెదుళ్ల చెరువు సాగునీటి సంఘం అధ్యక్షునిగా సువ్వాడ ఆదినారాయణ, ఉపాధ్యక్షురాలిగా పిన్నింటి రమాదేవి ఎన్నికయ్యారు. ఒమ్మి సాగునీటి సంఘానికి అధ్యక్షునిగా వలిరెడ్డి అప్పలనాయుడు, సతివాడ సాగునీటి సంఘానికి చందక నరసింహులు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. కొండవెలగాడ సీతమ్మ చెరువు సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షునిగా మొయిద రామునాయుడు, వల్లూరు సాగునీటి సంఘానికి బోద అప్పారావు, పెదతరిమి సాగునీటి సంఘానికి మంగం శ్రీనివాసరావు, గుషిణి సాగునీటి సంఘానికి జమ్ము సత్య రామూర్తి, బూరాడపేట సాగునీటి సంఘానికి రేవళ్ల రాము, మొయిద సాగునీటి సంఘానికి జమ్ము సత్యనారాయణ, దన్నానపేట సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షునిగా పిల్ల కృష్ణ ఎన్నికయ్యారని ఇరిగేషన్ జె ఈఈ పి శ్రీనువాసరావు వెల్లడించారు.

# ఏకగ్రీవ సాగునీటి సంఘం చైర్మన్‌లకు, మెంబర్లు అభినందనలు

## నియోజకవర్గం ఎమ్మెల్యే విజయ్ చంద్ర



పార్వతీపురం, డిసెంబర్ 14, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో సాగునీటి సంఘ చైర్మన్లు,మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నికైన వారిని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అభినందించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన పలువురు చైర్మన్లు మెంబర్లు ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చాలు ఇచ్చి ఎమ్మెల్యే అభినందించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆదరణ లభిస్తుందని అందుకు నీటి సంఘాల ఎన్నికల ఏకగ్రీవాలు నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుని అభినందించుకున్నారు ఈ సందర్భంగా శ్రేణుల్లో నూతన ఉత్సాహం సందడి నెలకొంది.

# మామిడి తోటలకు బీమా నేడే ఆఖరి రోజు.!

## హార్టీ కల్చర్ అధికారి సిహెచ్. చంద్రశేఖర్.!

మెరకముడిదాం డిసెంబర్ 14 మేజర్ న్యూస్ : మామిడి తోటలకు ఇన్సూరెన్స్ సౌకర్యమును ఈ నెల 15వ తేదీ లోగా పొందాలని హార్ట్ కల్చర్ అధికారి సిహెచ్ చంద్రశేఖర్ వెల్లడించారు. అగ్రి కల్చర్ ఇన్సూరెన్స్ ఆఫ్ ఇండియా వారి ద్వారా ప్రభుత్వము మామిడి పంటలకు వాతావరణ



ఆధారిత పంటలకు మాత్రమే ఇన్సూరెన్స్ కల్పిస్తున్నట్లు చంద్రశేఖర్ తెలిపారు. 2024- 25 సంవత్సరములకు గాను అకాల అధిక వర్షపాతం, చీడపిడల నుంచి వచ్చిన, ఉష్ణోగ్రతలో వ్యత్యాసం గాలి వేగం , వంటి ప్రకృతి వైపరీత్యాలతో ముప్పు వాటిల్లిన మరియు15-12 24 నుండి 31-5-25 మధ్య కాలంలో ప్రతికూల వాతావరణం వల్లనష్టం కలిగిన మామిడి పంటలకు ఈ ఇన్సూరెన్స్ వర్తిస్తుందని తెలిపారు. ఇన్సూరెన్స్ అవసరమైన రైతులు ?2,000 మీ సేవలో గాని, సంబంధిత రైతు కేంద్రాల ద్వారా చెల్లించి ఇన్సూరెన్స్ సౌకర్యం పొందవచ్చు నని అన్నారు. ఇందుకు గానూ రైతు యొక్క వన్ బి, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ సంబంధిత వ్యవసాయ సహాయకులకు సమర్పించినట్లు అయిన వారి ద్వారా పంట సాగు ధ్రువీకరణ పత్రమును పొందవచ్చు అన్నారు. ఆసక్తి గల రైతులు ఈ అవకాశము ను వినియోగించుకోవాలని హెచ్ ఓ చంద్రశేఖర్ కోరారు.

# ప్రతి ఒక్కరు విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలి

## ర్యాలీతో ప్రారంభమైన విద్యుత్ పొదుపు వారోత్సవాలు




అనకాపల్లి, డిసెంబర్ 14, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ ఆదేశాలు మేరకు అనకాపల్లి జిల్లా సూపర్డెంటింగ్ ఇంజనీరు వారి ఆధ్వర్యంలో శనివారం సుంకరమెట్ట జంక్షన్ నుండి పట్టణ పురవీధుల్లో విద్యుత్ శాఖ అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈపీడీసీఎల్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ విచ్చేసి జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని, ఒక యూనిట్ పొదుపు చేస్తే రెండు యూనిట్లు ఉత్పత్తి సమానమని అని తెలియజేశారు. ప్రతి ఒక్కరు సోలార్ ఉపయోగించి కరెంటు పరికరాలు వాడుకోవాలని ఆయన తెలియజేశారు. కరెంటు అదా చేస్తే భావితరాలకు భరోసా ఇచ్చినట్టు ఉంటుందని ఆయన తెలియజేశారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 14 నుంచి 20వ తారీకు వరకు విద్యుత్ పొదుపు ఎలా చేయాలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సూపర్డెంట్ ఇంజనీర్ జీ ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె రాజశేఖర్, ఎగ్జిక్యూట్ ఇంజనీర్లు సంబగి రామకృష్ణ, డిపి రమణారెడ్డి, కె సూర్యప్రకాశరావు, పి శ్రీనివాసరావు, విద్యుత్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు ఏ నూకరాజు, విద్యుత్ శాఖ ఏఈలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌ను విమర్శించే నైతిక హక్కు అవంతి శ్రీనివాస్‌కు లేదు

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆల్ఫా కృష్ణ మండిపాటు - వ్యక్తిగత, స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీలు మార్చే అవంతి శ్రీనివాస్ - నిబద్ధత, నీతి, నిజాయితీ, విశ్వాసం లేని అవంతి శ్రీనివాస్ - నిబద్ధత, నీతి, నిజాయితీ, విశ్వాసం లేని**




విశాఖపట్నం, డిసెంబర్ 14, మేజర్ న్యూస్ : అవంతి శ్రీనివాస్ వ్యక్తిగత, స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీలు మార్చే అలవాటు ఉందని, ఇప్పటికే నాలుగు పార్టీలు మార్చారని అటువంటి వ్యక్తి వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పై విమర్శలు గుప్పించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆల్ఫా కృష్ణ తీవ్రంగా విమర్శించారు. డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో శనివారం ఆయన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూఅవంతి శ్రీనివాస్ రాజీనామా సమయంలో కొన్ని అభ్యంతరకరమైన మాటలు మాట్లాడారని, జగన్ మీద, వైసిపి మీద ఆరోపణలు చేసారని, దీన్ని ఖండిస్తున్నా మన్నారు. జగన్ హయంలో శాసనసభ్యుడిగా, మంత్రిగా పనిచేసిన అవంతి శ్రీనివాస్ ప్రస్తుతం పార్టీ కష్ట పరిస్థితుల్లో ఉండగా పార్టీని విడిచిపెట్టి నోటికి వచ్చిన మాట్లాడుతూ నమ్మక ద్రోహానికి పాల్పడ్డారని అన్నారు.జగన్ తాడేపల్లి లో కూర్చుని ఆదేశాలు ఇస్తే పాటించాలా అని ప్రశ్నించడం ఎంతవరకు సబమన్నారు. పార్టీ అధినేత జగన్ వల్ల కార్యకర్తలు, నాయకులు నష్ట పోలేదన్నారు. వైకాపా నాయకులకు అనేక పదవులు ఇచ్చి గౌరవించారన్నారు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద బడుగు బలహీన వర్గాలకు ఆదుకున్నారని అన్నారు. మార్పు తీసుకొచ్చారని తెలిపారు. అవంతి శ్రీనివాస్ 2002 నుంచి రాజకీయాల్లో ప్రయాణం సాగిస్తూ, ఏ పార్టీ అధికారంలో వుంటే ఆ పార్టీ లో చేరుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజల మీద ఎటువంటి ప్రేమ లేదన్నారు. భీమిలి ప్రజలకు అనకాపల్లి ప్రజలకు ప్రభుత్వ పథకాలు తప్ప ఎటువంటి సేవా చేసిన చరిత్ర అవంతి శ్రీనివాస్ కు లేదన్నారు . నేనే రాజు నేనే మంత్రి చందంగా పార్టీలు మార్చడం అవంతి కి అలవాటు అని గుర్తు చేశారు. మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీ పదవి సమయంలో ప్రజలకు చేసింది సున్నా అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసమే పని చేసారన్నారు. జగన్ సీతమ్మ ధార, హైదారాబాద్, లేదా ఏలూరు ఇంటికి వచ్చి ఆదేశాలు ఇవ్వాలా అని ప్రశ్నించారు. ఆస్తులు కాపాడుకోవడానికే పార్టీలు మారుతున్నారు. అవంతి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పర్యాటక శాఖ మంత్రిగా అవంతి చేసిన సేవ ఏమిటి అని ప్రశ్నించారు. వ్యక్తిగత, స్వార్థ ప్రయోజనాల కోసం ఆలోచించే భీమిలికి పట్టిన శని వదిలిందని సంతోషం వ్యక్తం చేశారు. ఆయన మాట తీరు బాగోదని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యంలో ఇది తగదన్నారు. ప్రజా సేవ కోసం విశ్రాంతి తీసుకుంటాననడం హాస్యాస్పదం అన్నారు. అవంతి ఆశ్రమం పెడతా, సర్వసంగ పరిత్యాగి అంటే సమంజసంగా వుంటుందన్నారు. అవంతి నాలుగు సార్లు పార్టీలు మార్చి ప్రజలను మోసం చేసారని ఆరోపించారు. వైసీపీలో వున్నపుడు తప్పులు చేసినా జగన్ అండ వల్లనే మనుగడ సాగించారన్నారు. రైతుకి అండ కార్యక్రమం ముందు రోజు అవంతి ఇంట్లో మంత్రాంగం సాగించారని ఇంట్లో, కార్యాలయంలో సిబ్బందిని గౌరవించడం కూడా అవంతి కి తెలీదన్నారు. పార్టీని స్వంత ఆస్థానంగా వాడుకున్నారని గుర్తు చేశారు. కటౌట్ , కంటెంట్ నిల్, క్యాష్ ఫుల్ అని ఎద్దేవా చేశారు. వైసిపి, జగన్ చేసిన అన్యాయం ఏమిటని ప్రశ్నించారు. చరిత్ర హీనుడు అని అభివర్ణించారు. అవంతి కుమార్తె డిప్యూటీ మేయర్, కుమారునికి నామినేటెడ్ పోస్టులు కోసం జగన్ కాళ్ళ మీద పడలేదా అని ప్రశ్నించారు. వైసిపి మాన్యు ఫేక్చరింగ్ ఫ్యాక్టరీ అని వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షుడు అమర్నాథ్ ఇప్పటికే ప్రకటించారని గుర్తు చేశారు. భీమిలిలో చేసిన అభివృద్ధి మీద చర్చకు సిద్ధమా అని ఆయన అవంతి శ్రీనివాస్ కి సవాల్ చేశారు.

### శ్రీ కన్యకా పరమేశ్వరికి కలశములతో

# ప్రత్యేక అష్టోత్తర పూజలు

అనకాపల్లి, డిసెంబర్ 14, మేజర్ న్యూస్: పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవాలు మార్గశిర మాసం11వ పౌర్ణమిని పురస్కరించుకొని శనివారం అమ్మవారి ఉత్సవ విగ్రహంతో నగర సంకీర్తన, అమ్మవారి నామ సంకీర్తనలతో పట్టణ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారికి మూల విరాట్ కు పంచామృత అభిషేకం, నీరాజన మంత్ర పుష్పములు నిర్వహించారు. రేజేటి రామానాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ మండపంలో అమ్మవారికి అష్టోత్తర 249 కలశములతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అష్ట దశ శక్తి పీఠాలు



18 మంది దేవతామూర్తులు పూజ నిర్వహించారు. యాగశాలలో సుదర్శన హెూమం ఘనంగా నిర్వహించారు. కూర్మన్నపాలెం విద్యార్థులుచే నిర్వహించిన లవకుశ భరతనాట్య ప్రదర్శన భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రతిష్ట శత జయంతి ఉత్సవముల చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జి ములగాంలో టీడీపీ అభ్యర్థి ఎంపిక



చీపురుపల్లి డిసెంబర్ 14 మేజర్ న్యూస్: మండలంలోని గొల్లలములగాం గ్రామం నీటి సంఘం అధ్యక్షుడిగా తెలుగుదేశం పార్టీ బలపరిచిన గొర్లె కోటేశ్వరరావు ని ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. శనివారం జరిగిన నీటి సంఘం ఎన్నికల్లో గొల్లలములగాం టీడీపీ అధ్యక్షుడు గడే సన్యాసప్పలనాయుడు, పార్టీ నాయకులు అలమండ నరసింహ మూర్తి, గడే సత్యనారాయణ, గంట్యాడ శ్రీను, శిరిపురపు అప్పల నాయుడు, గడే రామకృష్ణ, గొర్లె రాము నాయుడు, మజ్జి చిన్నం నాయుడు, గడే సూరప్పల నాయుడు, శిరిపురపు సత్యనారాయణ,మజ్జి అచ్చిం నాయుడు, గొర్లె బోగియ్య తదితరులు పాల్గొన్నారు.

### చెన్నయ్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో

# అలరించిన సినీ నటి శ్రీ లీల



**విశాఖ, డిసెంబర్ 14 మేజర్ న్యూస్ :**
విశాఖ లో చెన్నయ్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది .ఈ కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులతో పాటు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, ప్రముఖ సినీనటి శ్రీ లీల ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ అధునాతన కలెక్షన్లతో, ప్రజలందరినీ ఆకర్షిస్తుందని అన్నారు. చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభించడం సంతోషంగా ఉందని, షో రూమ్ వల్ల ఎంతోమందికి ఉపాధి లభిస్తుంది అన్నారు. ప్రజల అభిరుచికి తగ్గట్టుగా వస్త్రాలు అందిస్తున్న చెన్నై షాపింగ్ మాల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అందరికి అందుబాటు ధరలో వస్త్రాలు లభిస్తాయని, కంచి, ధర్మవరం, పట్టు వస్త్రాలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పాల్గొన్నారు.



# ఘనంగా ఉత్తరాంధ్ర భక్తి సమ్మేళనం

పలాస,డిసెంబర్ 14 (మేజర్ న్యూస్) : ఉత్తరాంధ్ర భక్తి సమ్మేళనం ఘనంగా జరుగుతోంది.పలాస రామకృష్ణ నరేంద్ర యువజన సేవా సంస్థ,శ్రీరామకృష్ణ సేవా సమితి (మంచినీళ్ళపేట) ఆధ్వరలో మూడు రోజుల భావ ప్రచార కార్యక్రమం చేపడుతున్నారు.పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదనం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ఉత్తరాంధ్ర రామకృష్ణ - వివేకానంద భావ ప్రచార పరిషత్ భక్త సమ్మేళనం అశేష భక్త జనావళి మధ్య జరుగుతుంది.శుక్రవారం మొదలైన సమ్మేళనం ఆదివారంతో ముగుస్తుంది. దేశవ్యాప్తంగా ప్రముఖ రామకృష్ణ మఠం,క్షేత్రాల నుంచి ప్రముఖ స్వామీజీలు విచ్చేసి ఉపన్యాసాలు,సత్సంగ కార్యక్రమాలు చేపడుతున్నారు.ఈ ఆరవ భక్త సమ్మేళనం ఏర్పాటు పలాస కు దక్కడంతో అత్యంత భక్తి భావంతో చేపడుతున్నారు.గీత ఉపదేశ గ్రంథాలు,పుస్తక ప్రదర్శనలు చేపడుతున్నారు.ఆంధ్ర - ఒడిశా బోర్డర్ గ్రామాలతో పాటు పరిసర ప్రాంత భక్తులు వేల సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి సభ్యులు, రామకృష్ణ సేవా సంఘాలు భక్తులు సేవలు అందిస్తున్నారు.




# గ్రామాల్లో అపరిచితులపట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఎస్ ఐ పి రమేష్ నాయుడు వెల్లడి - సైబర్ నేరాలు పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి - మాదకద్రవ్యాలను సంకల్పంతో దూరం చేద్దాం**



గరుగుబిల్లి , డిసెంబర్ 14 మేజర్ న్యూస్ :సైబర్ నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండడంతో పాటు, గ్రామాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ పి రమేష్ నాయుడు వెల్లడించారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో శనివారం మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్ ఐ రమేష్ నాయుడు మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే తక్షణమే పోలీ సులకు సమాచారాన్ని అందించాలని కోరారు. గ్రామాల్లో ఎవరైనా నాటు సారా తయారుచేసిన, రవాణా చేసిన, విక్రయించిన వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు. అదేవిధంగా సైబర్ నేరాల విషయంలో తీసుకోవలసిన జాగ్ర త్తలపై ప్రజలకు అవగాహన కల్పిం చారు. ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జి రాము, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గొలుగొండలో నీటి సంఘాల ఎన్నికలు ఏకాగ్రీవం

గొలుగొండ మేజర్ న్యూస్. గొలుగొండ మండలంలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ఏకగ్రీవంగా ముగిసాయి. పలు ఎన్నికల కేంద్రాలను నర్సీపట్నం ఆర్డిఓ రమణ తనిఖీలు చేపట్టారు. మండలంలో కొత్త మల్లంపేట ఆయకట్టుకు చైర్మన్గా కిల్లాడ సన్యాసినాయుడు వైస్ చైర్మన్ పాండా రామకృష్ణ, చైర్మన్గా విప్పలపాలెం గొర్లి సత్యనారాయణ వైస్ చైర్మన్ గాదం నాగేశ్వరరావు, ముంగుర్లపాలెం చైర్మన్గా వన్టాకుల కన్నయ్య నాయుడు వైస్ చైర్మన్గా దుంగల అప్పలనాయుడు, చిట్టింపాడు చైర్మన్గా రాయిపరెడ్డి చిన్నయ్య నాయుడు వైస్ చైర్మన్గా చిటికెల జోగినాయుడు, దారగెడ్డ చైర్మన్గా గడ్డం నానాజీ వైస్ చైర్మన్ గా పోతినేని పార్వతి, చెలిమయ్యా చైర్మన్గా రాయపరెడ్డి నరసింహమూర్తి వైస్ చైర్మన్ గా భీమిరెడ్డి మహేశ్వర రావు, తుపాకీ డం చైర్మన్గా రాయపరెడ్డి నాగేశ్వరరావు వైస్ చైర్మన్ లగుడు నాగరాజు, బంగారం పేట చైర్మన్గా మువ్వల సత్తిబాబు వైస్ చైర్మన్గా అని శెట్టి సత్య, సిహెచ్ నాగ పురం చైర్మన్గా కుంకు పూడి సూరిబాబు వైస్ చైర్మన్ గా అప్పన్న నాగేష్, ఇసుక కట్టు చైర్మన్గా చింతల స్వామి నాయుడు వైస్ చైర్మన్గా చిటికెల రాధాకృష్ణ కొంగ సింగి చైర్మన్గా కసవరాజు సత్యనారాయణ, వైస్ చైర్మన్ గా వరహాల బాబు, విప్పలపాలెం చైర్మన్ గా గొర్లి సత్యనారాయణ వైస్ చైర్మన్ గా గాదం నాగేశ్వరరావు లు ఏకగ్రీవంగా ఎన్నిక కాబడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయకట్టు అభివృద్ధికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ హాయములో ఆయకట్టు అభివృద్ధికి ఎటువంటి నిధులు మంజూరు చేయకుండా నట్టేట ముంచిందని కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని వారి ఈ సందర్భంగా పేర్కొన్నారు.





## సాగునీటి సంఘం ఎన్నికల్లో కూటమి అభ్యర్థులే గెలుపు



మునగపాక మేజర్ న్యూస్ డిసెంబర్ 14 : మండలంలో సాగునీటి సంఘం ఎన్నికలలో అత్యధిక స్థానాలు తెలుగుదేశం, జనసేన అభ్యర్థులు గెలుపొందారు, స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆశీస్సులతో గెలుపొందిన అభ్యర్థులను మండల తెలుగుదేశం జనసేన పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరుశురాం, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు అభినందనలు తెలియజేశారు ,కృష్ణం రాజు కాలువ చైర్మన్ గా పెంటకోట రాము. వైస్ చైర్మన్ గా పెంటకోట, శ్రీరామ మూర్తి డైరెక్టర్స్ గా బొడ్డేడ భాస్కర్ రావు, పచ్చికోరు నర్సింగ రావు,




పెంటకోట రాము, నాగులపల్లి చైర్మన్గా దొడ్డి వీర వెంకటరావు, డైరెక్టర్లుగా బొడ్డేడ కాశి, రాపేటి శ్రీను,బొడ్డేడ గణేష్, గణపతి రోలుగడ్డ నీటి సంఘం అధ్యక్షులుగా చదర0 నూక అప్పారావు, ఎల్లపు శంకరు,భీముని వెంకనాయుడు, కర్రి ఆదినారాయణ, గొంతిటన శ్రీనివాసరావు ఎన్నికయ్యారు, వీరిని మాజీ సర్పంచ్ కర్రి రామ నాగేశ్వరరావు, కాళ్ళ చంద్రమోహన అభినందించారు,మూలపేట ఆవకాలవ సంఘం నుంచి ఆడారి ఆనంద సన్యాసినాయుడు( జెకె బ్రదర్స్) చైర్మన్గా ఎన్నిక అయ్యారు.




# 120 మందికి దుప్పట్ల పంపిణీ



మునగపాక మేజర్ న్యూస్ డిసెంబర్ 14 మండలంలో మూలపేట గ్రామంలోకీర్తిశేషులు మొల్లేటి శంకర్ గణేష్ పుట్టినరోజు సందర్భంగా అతని జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు మొల్లేటి పరమేశ్వరరావు - మాణిక్యం దంపతులు గ్రామంలో ఉన్న సుమారు 120 మందికి దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి శెట్టి గంగఅప్పలనాయుడు, ఉప సర్పంచ్ మొల్లేటి దేవిరామ చంద్ర, రావు, మాట్లాడుతూ మొల్లేటి శంకర్ గణేష్ అకాల మరణం మన గ్రామానికి తీరని లోటు అని అన్నారు, మొల్లటి శంకర్ గణేష్ పేరున గ్రామంలో చిరస్థాయిగా నిలిచిపోయేలా వారి కుటుంబ సభ్యులు చేయడం అభినందినీయమన్నారు, తోటాడ మెయిన్ రోడ్డు నుండి గంగాలమ్మ గుడి వద్దకు వెళ్లే దారిలో సుమారు 15 వీధిలైట్లు కూడా తవ సొంత నిధులతో వేయడం జరిగింది ఇటీవల వారి తల్లిదండ్రులు కుమారుడు శంకర్ గణేష్ జ్ఞాపకార్థం అనకాపల్లి నుంచి మూలపేట వచ్చు మార్గంలో గంగాలమ్మ అమ్మవారి ఆర్చ్ సుమారు ఎనిమిది లక్షలతో నిర్మించడం కూడా జరిగినది కుమారుని జ్ఞాపకార్థం గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న మొల్లేటి రాజేశ్వరరావు కుమారులు పరమేశ్వరావు- గోవిందరావు- సంతోష్ కుమార్ కుటుంబ సభ్యులను గ్రామ ప్రజలు అభినందించడం జరిగింది

## విద్యుత్ చార్జీలు తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

కే కోటపాడు డిసెంబర్ 14( మేజర్ న్యూస్): కే కోటపాడు మండలం ఏ కోడూరు గ్రామంలో శనివారం ఉదయం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది, ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు 200 కోట్లు రూపాయలు విద్యుత్ ఛార్జీలు మోపారు.అధికారంలోకి రాకముందు, విద్యుత్ చార్జీలు పెంచే ప్రసక్తి లేదని, మాట తప్పిన కూటమి ప్రభుత్వం అని,




సిపిఎం పార్టీ మండల నాయకులు వనము సూర్యనారాయణ విమర్శించారు, ఎన్నికల వాగ్దానంలో భాగంగా సూపర్ 6 పథకాలు అమలు చేస్తామని, ఇప్పుడు ప్రజలపై భారాలు మోపడం దారుణంగా ఉందని, పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, రైతు పెట్టుబడి సాయం కింద 20 వేల రూపాయలు ఇస్తానని, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించలేదని, కూటమి ప్రభుత్వం ప్రచారం తప్ప పని తనం లేదని, మన రాష్ట్రాన్ని ఆదాని ఆంధ్రప్రదేశ్ గా మార్చుతున్నారని, సహజ వనరులు అన్ని ఆదానికి అప్పగించడానికికూ టమి ప్రభుత్వం కృషి చేస్తుందని, రాష్ట్రంలో ఉన్న నిరుపేదలు రైతాంగాన్ని ఈ ప్రభుత్వం పెడచవని పెడుతుందని, ఆయన విమర్శించారు. చెరుకు బకాయిలు వెంటనే విడుదల చేయాలని, హెచ్పీ గ్యాస్ వినియోగదారులు, చేతి వేలిముద్రలు ఆన్లైన్ చేయకపోవడం వలన మండల వ్యాప్తంగా 60%మాత్రమే దీపం పథకానికి అనర్హుల్గాఉన్నారని, మండల కేంద్రంలో హెచ్పీ గ్యాస్ అనకాపల్లి, చోడవరం డీలర్స వేలిముద్రలు పాయింట్ అందుబాటులో ఉంచి మండల వ్యాప్తంగా అందరికీ దీపం పథకం వర్తింపుచేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో కె గణేష్, అప్పలనాయుడు, మల్లు నాయుడు విద్యుత్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## అరటి, జీడి ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పాలి

### పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్



పార్వతీపురం, డిసెంబర్ 14, మేజర్ న్యూస్ : జిల్లాలో అరటి, జీడి మామిడి ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పుటకు కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రాసెసింగ్ యూనిట్లపై సంబంధిత అధికారులతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జీడి మామిడి పంట అధికంగా ఉందని తద్వారా ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పి మరింత ఆదాయం పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం 275 ఆర్టికల్ క్రింద ప్రతిపాదనలో కోరిన మీదట ఇప్పటికే సమర్పించడం జరిగిందని ఆయన చెప్పారు సాలూరు, సీతంపేట, గుమ్మలక్ష్మీపురం లలో జీడి ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పుటకు ప్రాథమిక నివేదిక తయారు చేయాలని అన్నారు. జీడి పంట సేకరణకు స్వయం సహాయక సంఘాలు, గిరిజన సహకార సంఘం సహకారాలను తీసుకోవడం మరింత దోహదం చేస్తుందని ఆయన సూచించారు. ఉద్యానవన శాఖ అధికారులు దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించి సంబంధిత యూనిట్ల లాభదాయకతను గూర్చి గ్రామాల్లో రైతులతో చర్చించాలని ఆదేశించారు. అరటి పంటతో అరటి పండ్లు మాత్రమే కాకుండా అరటి చెట్టు కాండము, ఇతర భాగాల నుండి అనేక ఉప ఉత్పత్తులు తయారు చేయవచ్చని ఆయన పేర్కొంటూ ఆయా ఉత్పత్తులకు అవసరమగు కార్యాచరణ తయారు చేయాలన్నారు. సాలూరు, జియ్యమ్మవలస, మక్కువ తదితర ప్రాంతాల్లో అరటి పంట విస్తృతంగా ఉందని వాటిని చక్కగా సద్వినియోగం చేసుకోవడం వల్ల జిల్లాలో రైతులకు లాభదాయకత వచ్చి ఆదాయం మెరుగు కాగలదని ఆయన సూచించారు.

## ఎన్నికైన సభ్యులంతా రిజర్వాయర్లు, చెరువుల అభివృద్ధికి కృషి చెయ్యాలి

### స్పీకర్ అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం డిసెంబర్ 14 మేజర్ న్యూస్,: ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా సాగు నీటి సంఘాల ఎన్నికలు జరిగాయి. అనకాపల్లి జిల్లాలోని నర్సీపట్నం నియోజకవర్గంలో నీటి సంఘాల ఎన్నికలు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 365 మంది సభ్యులు ఏకగ్రీవంగా గెలుపొందారు.ముఖ్యంగా తాండవ రిజర్వాయర్ మేజర్ ప్రాజెక్టుకు సంబంధించి 13 సెగ్మెంట్లలో 153 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నర్సీపట్నం పరిధిలోని రావణపల్లితో పాటు 36 నీటి సంఘాలలో 212 మంది కూడా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.గెలుపొందిన సభ్యులు స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు వారిని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఎన్నిక కాబడిన వారిని అభినందించారు. ఈ సందర్బంగా స్పీకర్ మాట్లాడుతూ, కొత్తగా ఎన్నికైన సభ్యులు రిజర్వాయర్లు, చెరువుల గేట్ల మరమ్మతులు, కాలువల లైనింగ్ పనులు, ఆనకట్టల అభివృద్ధి వంటి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ద్వారా మంజూరు చేయించేందుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ శాఖ, చెరువుల విషయంలో నిర్లక్ష్యం వల్ల రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని స్పీకర్ అన్నారు. ఈ స్ఫూర్తితో పార్టీ నాయకులు, కార్యకర్తలు పంచాయతీ ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘం అధ్యక్షుడిగా గురు

డుంబ్రిగుడ, డిసెంబర్ 14 మేజర్ న్యూస్:- మండలంలోని గుంటగన్నెల సాగునీటి సంఘం ఎన్నికలు సజావుగా జరిగింది. కార్యకర్తల్లో ఎన్నికల అధికారిగా అజయ్ కుమార్ వ్యవహరించారు. సాగునీటి పరిధి గ్రామాల గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సంఘ ఎన్నికలను కూటమి నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని అందరిని సామస్వయం చేసుకొని సాగునీటి సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఆ సంఘం అధ్యక్షుడిగా వంతల గురు, ఉపాధ్యక్షుడిగా గొల్లూరి హరి తో పాటు మరో పదిమందిని డైరెక్టర్లుగా ఎన్నుకున్నారు. టిడిపి మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు, టి ఎన్ టి యు సి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి స్వామి, కూటమి నాయకులు విశ్వనాథం, కామేష్, చినగెన్ను తదితరులు పాల్గొన్నారు.



## వికసిత్ భారత్‌లో భాగంగా అనకాపల్లిలో అభివృద్ధి పనులు

### అనకాపల్లి రైల్వేస్టేషన్ ను తనిఖీ చేసిన ఏడీఆర్ఎం ఎడ్విన్



అనకాపల్లి, డిసెంబర్ 14, మేజర్ న్యూస్: అనకాపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులను ఏడీఆర్ఎమ్ ఎడ్విన్ శనివారం తనిఖీ చేశారు. స్టేషన్ లో ప్లాట్ ఫారంలను పరిశీలించారు. లిఫ్ట్ పనిచేస్తుందా అని ప్రయాణీకులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా ? అని అడిగారు. అదనంగా మరో బుకింగ్ కౌంటర్ కావాలని ప్రయాణీకులు చెప్పారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఈ పనులు చేపడుతున్నామని అన్నారు. అనకాపల్లి రైల్వేస్టేషన్ పనులు 70 శాతం వరకూ పూర్తి అయ్యాయని, మిగిలిన 30 శాతం మార్చి నెలాఖరులోగా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వేస్టేషన్ అధికారులు, కాంట్రాక్టర్, సిబ్బంది, రైల్వే పోలీసులు పాల్గొన్నారు.

## మొయిద సాగునీటి సంఘం పాలక వర్గానికి ఎమ్మెల్యే మాధవి అభినందన



నెల్లిమర్ల, డిసెంబరు 14, మేజర్ న్యూస్: మండలంలోని మొయిద కొత్త పాత చెరువు సాగునీటి వినియోగదారుల సంఘం పాలక వర్గాన్ని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి శనివారం అభినందించారు. ఈ సందర్భంగా భోగాపురం మండలం ముంజేరులో నీటిసంఘం ఉపాధ్యక్షులు పతివాడ ప్రసాద్, టిసి సాజుబిల్లి రామారావుని శనివారం అభినందించి సాగునీటి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు యడ్ల గోవిందరావు, కరిమజ్జి గోవిందరావు, శీర శ్రీను, అట్టాడ త్రినాథ్, అంపోలు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కు ఉద్యోగులకు వేతనాలు ఇప్పించాలని వినతి

గాజువాక ,మేజర్ న్యూస్ : విజయవాడ నుంచి విశాఖపట్నం వచ్చిన బిజేపి మాజీ ఎంపి జాతీయ స్థాయి నాయకులు జీవీఎల్ నరసింహారావుకి బిజేపి శ్రేణులు ఘణంగా స్వాగతం పలికారు. అనంతరం గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారం ఉద్యోగులకు గత మూడు నెలలుగా వేతనాలు రావడం లేదన్న విషయాన్ని జీవీఎల్ నరసింహారావు దృష్టికి తీసుకెళ్లానని అన్నారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన జీవీఎల్ కేంద్ర మంత్రులు,అధికారులతో



మాట్లాడి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకరరావు ,నాగేశ్వరరావు, యువశ్రీ, వలిరెడ్డి శ్రీనువాస్ ,సునీత తదితరులు పాల్గొన్నారు.

## గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద

మునగపాక మేజర్ న్యూస్ డిసెంబర్ 14 : మండలంలోని నాగులపల్లి గ్రామంలో శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, ఏపీ ఆర్డిఎస్ సంస్థ చైర్మన్ పీల గోవింద సత్యనారాయణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, ఉత్తరాంధ్ర జనసేన పార్టీ కన్వీనర్ సుందరపు సతీష్ కుమార్,దర్శించుకున్నారు, వీరికి ఉత్సవ కమిటీ చిరు



సత్కారం నిర్వహించి తీర్థ ప్రసాదములు అందజేశారు, విగ్రహ దాత డాక్యుమెంట్ రైటర్ రెడ్డి ఈశ్వరరావు, మనీషా దంపతులను సన్మానించారు మరియు నెల రోజులు భజన చేసిన మహిళా భక్తులను చిరు సత్కారం నిర్వహించారుఅలాగే నాగులపల్లి ఛానల్ కాలు సంఘం చైర్మన్గా ఎన్నికైన దొడ్డి వీర వెంకట్రావు,బొడ్డేడ గణేష్,బొడ్డేడ కాశి, రాపేటి శ్రీనులను అభినందించారు, అనంతరం గ్రామపరవీధుల గుండా అమ్మవారి సారి ఊరేగింపు, సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ మల్ల అప్పలనాయుడు కుమారులు మల్ల భవాని శంకర్, మల్ల చంద్రశేఖర్ ,మాజీ సర్పంచ్ ఎల్లపు భాస్కరరావు, పెతకం శెట్టి రాజునాయుడు, పలమరశెట్టి నాగు,హై స్కూల్ కమిటీ చైర్మన్ పలమర శెట్టి నూకాలయ్య, కుర్రు సరోజినీ,మల్ల కాళేశ్వరరావు,మల్ల రాజేష్,మల్ల తేజ,కాండ్రేగుల మోదు నాయుడు,పథకం శెట్టి రమణాజీ, ఆర్ట్స్ రాజు, మల్ల నూకరం, గోవాడ వెంకట అప్పారావు, మల్ల మహాలక్ష్మి నాయుడు, మల్ల అప్పలనాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ నూతన కార్యవర్గం ఎన్నిక

డుంబ్రిగుడ, డిసెంబర్ 14 మేజర్ న్యూస్:- మండల కేంద్రంలో స్థానిక ఎస్ఎఫ్ఐ మండల మహాసభ జరిగింది. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా అధ్యక్షుడు శ్రీను ఆధ్వర్యంలో శనివారం నూతన మండల కార్యవర్గం ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షుడిగా దిలీప్, కార్యదర్శిగా బాలమ్మను, జాయింట్ సెక్రటరీగా మంజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా ప్రశాంతి, జయంతి, అంజలి, జ్యోతి, అమృత, వసంతకుమారిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు కార్తీక్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మండల కార్యవర్గం విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ముందుకు దూసుకుపోవాలని సూచించారు. అల్లూరి జిల్లాలో సుమారుగా 18 మంది విద్యార్థులు విద్యార్థులని మృతి చెందిన అధికారులు విచారణ చేపట్టడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని చెప్పారు. అన్ని ఆశ్రమ పాఠశాలలో గతంలో మాదిరిగా హెల్త్ వాలంటీర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీను, జిల్లా కమిటీ సభ్యుడు గణేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## గొట్టిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ను సందర్శించిన డిఇఓ

ఆనందపురం డిసెంబరు 14 మేజర్ న్యూస్ జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో ప్రేమ్ కుమార్ మండలంలోని గొట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి రానున్న పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక ఉత్తీర్ణత సాధించేందుకు ప్రతి ఒక్కరూ శ్రద్ధగా



చదువుకోవాలని చెప్పారు 10వ తరగతి సంబందించిన కొన్ని ప్రశ్నలను విద్యార్థిలను అడిగి సమాదానాలు చెప్పమన్నారు ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకు పలు ససౌకర్యాలను కల్పిస్తోందని,వాటిని ఉపయోగించుకుని ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు.

# పెరిగిన విద్యుత్ బిల్లులు దహనం

పాలకొండ, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్




కరెంటు చార్జీలు భారాలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో పాలకొండ ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణ దగ్గర నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు దావాల రమణారావు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను ధ్వంసం చేయాలని, ఎన్నికల సమయంలో ప్రజలకు చంద్రబాబు గారు, నారా లోకేష్ గారు పిలుపు నిచ్చారని, అధికారంలోకి వచ్చాక దుడ్డు కర్రలతో ప్రజలపై బాదుడుకు దిగారని అన్నారు. ట్రూ అప్ సర్దుబాటు ఎలక్ట్రిసిటీ డ్యూటీ పేరుతో విద్యుత్ చార్జీలను వడ్డిస్తున్నారని, అసలు కంటే కొసరే అధికంగా జనం పై పడుతుందన్నారు. అక్టోబర్ లో 386 రూపాయలు బిల్లు వచ్చిన ఓ వినియోగదారుడుకి, నవంబర్లో పది యూనిట్లు తగ్గిన 503 రూపాయలు కరెంటు బిల్లు రావడం దారుణం కదా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం హయాంలో జరిగిన తప్పులను సరిదిద్దుతామని చెప్పిన చంద్రబాబు నాయుడు .....ఆ పని చేయడం లేదన్నారు .గత ప్రభుత్వం విద్యుత్ చార్జీల భారాలు మోపితే ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు గారు, పవన్ కళ్యాణ్ వ్యతిరేకించారని గుర్తు చేశారు. అధికారంలో లేనప్పుడు ఒక మాట అధికారంలోకి వచ్చాక ఇంకొక మాట మాట్లాడటం సరికాదన్నారు. ఈ భారాలు తక్షణమే ఉపసంహరించాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఆదానీ తో జరిగిన విద్యుత్తు ఒప్పందాల వల్ల ప్రజలపై అదనంగా లక్ష కోట్ల రూపాయలు భారాలు మోపడానికి సిద్ధపడటం దారుణమని పేర్కొన్నారు .ఆదానీ ఒప్పందాన్ని అమలు చేస్తున్న చంద్రబాబు స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మిస్తామన్నది హాస్యాస్పదమని,ఆదానితో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ పాలకొండ మండల కమిటీ సభ్యులు ఏ లక్ష్మణరావు, డి దుర్గారావు, కే రాము, ఎన్ కె రాజపురం శాఖ కార్యదర్శి ఎం రమేష్ ,చిరు వ్యాపార లు ఎస్ ప్రసాదు, వినియోగదారులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన సాగునీటి సంగాల ఎన్నికలు

లక్కవరపుకోట, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్



మండలములో 18 సాగు నీటి సంఘాలు ఎన్నికలు ఎన్నికల అధికారులు పోలీసులు ప్రజల సౌజన్యముతో ప్రశాంతంగా ముగిసాయి జల యాజమాన్య సహాయక ఇంజినీరు కాంట్రేకులు హనుమంతరావు విలేకర్లకు తెలిపారు తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వీరభద్ర పేట, కొట్యాడ గ్రామాలలో కావాలని సమయం మించిన తర్వాత నామినేషన్లు వేయడం కోసం వచ్చి ప్రభుత్వ అధికారులను తప్పుదారి పట్టించడం కోసం కొంత రభస చేశారని మిగిలిన అన్ని గ్రామాలలో సజావుగా ఓటింగ్ జరిగింది అన్నారు కావాలని కొందరు దికారుల్ని తప్పుదొవ పట్టించే ఆరోపణల్ని మేము పరిగణలోకి తీసుకోమని ప్రభుత్వం ఆదేశాలు సూచనల ప్రకారం నడుచుకుంటామని ఆయన తెలిపారు.నీటి సంగాల ఎన్నికల్లో అధిక శాతం ఏకగ్రవం అయ్యాయి కొన్ని గ్రామాలలో మాత్రమే ఓటింగ్ జరిగింది.

# నీటి సంఘాల ఎన్నికలు అధికార పార్టీ కనుసన్నల్లో జరిగాయి

## - వైసీపీ నాయకుల ఆరోపన

లక్కవరపుకోట, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్



మండలములో ఆదివారం జరిగిన సాగు నీటి సంగాల అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికలు అధికార టీడీపీ పార్టీ కి అనుకూలంగా జరిగాయని ఎక్కడ చూసినా ఓటర్లను భయ భ్రాంతులకి గురి చేసి నామినేషన్స్ వేయకుండానే ఏకగ్రీవాలు అని ప్రకటించుకున్నారని కొట్యాడ గ్రామ మాజీ సర్పంచ్ వైసీపీ నాయకులూ జగన్నాదం ప్రస్తుత గ్రామ సర్పంచ్ బర్త వైసీపీ నాయకులూ కొట్యాడ మహేష్ లు ఆరోపించారు కల్లెంపూడి కొట్యాడ లో ఎవరూ నామినేషన్స్ వేయక పోయినా ఎన్నికలు ముగిశాయని అధికారులు ప్రకటించడం హాస్యాస్పదం అన్నారు ఈ ఎన్నికలు సక్రమంగా నిర్వహించలేదని వారు ఆరోపించారు అయితే అధికారులు మాత్రము వీరి మాటలని కొట్టిపారేశారు అంతా సజావుగా జరిగింది అని కేవలము కల్లెంపూడి కొట్యాడ లో డైరెక్టర్ ఎన్నికకు నామినేషన్స్ రాలేదని అధ్యక్ష ఉపాధ్యక్షులు నామినేషన్స్ వచ్చాయని కేవలము రెండు డైరెక్టర్ లకు తప్పితే అన్నిటా ఎన్నికలు సక్రమంగా నిర్వహించామని తెలిపారు.

# సాగునీటి సంఘాల ఎన్నికలు తెలుగుదేశం హవా

## స్వల్ప ఘర్షణ మినహా అంత ఎన్నికల ప్రశాంతం

రామభద్రపురం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్



మండలంలో శనివారం జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలు తెలుగుదేశం పార్టీ హవా కొన సాగించింది ఐదు సంఘాల నాలుగు సంఘాలు టిడిపి కైవసం చేసుకుగా ఒక సంఘంలో మాత్రం వైసిపి తన ఖాతాలో వేసుకుంది కొన్ని టీసిలు ఏకగ్రీవం కాగా మరికొన్ని టీసీల్లో ఓటర్లు చేతులు ఏత్తి అభ్యర్థిలను ఎన్నుకున్నారు అయితే రామభద్రపురం కొట్టక్కి పోలింగ్ కేంద్రాల వద్ద స్వల్ప ఘర్షణ చోటు చేసుకున్నాయి అయితే ఈ సాగునీటి ఎలక్షన్ కు వైసిపి అధిష్టానం పాల్గొను వద్దని ఆదేశించడంతో వారి కార్యకర్త ఎవరు పాల్గొనలేదు అయితే టిడిపి నాయకులు మధ్య పోటీ ఏర్పడింది మీడియం నీటీ అధ్యక్షునిగా ఎం జగదీశ్వరరావుని ఎన్నుకున్నారు అలాగే రాంబద్రపురం డబ్ల్యు ఆరుకు సంబంధించి 12 టీసీలు గాను 11 టీసీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఒక టీసీ కి మాత్రం చేతులెత్తే ఎన్నుకున్నారు ఈ సంఘ అధ్యక్షునిగా తెలుగుదేశం పార్టీ చెందిన పూడి రాము నాయుడు ను ఎన్నుకున్నారు కొండకెంగువ ఏడుపులుగెడ్డ సాగునీటి సంఘం సంబంధించి ఆఫీసులో ఏకగ్రీవంగా అయ్యే ఈ సంఘానికి ప్రెసిడెంట్ గా తాడ్డశ్రీనివాసరావు ఎన్నుకున్నారు పాత రేగ ఎర్రగడ్డ కు సంబంధించి ఆరు టీసీలు ఏకగ్రీవంగా అవగా ప్రెసిడెంట్ గా పెద్దింటి పైడిపినాయుడు ఎన్నుకున్నారు ఈ ఎన్నికలు ఎన్నికల అధికారిగా తాసిల్దార్ ఆకుల సులోచన రాణి వ్యవహరించారు గెలుపొందిన విజేతలకు ఎన్నిక ధ్రువీకరణ పత్రలు అందజేశారు.

# సాగు నీటి సంఘ అధ్యక్ష ఎన్నికలు ప్రశాంతం

## - ఉభయ పార్టీల నాయకులు సమన్వయం- అధికారులకు ఆనందమయం

తెర్లాం, డిసెంబరు 14, మేజర్‌న్యూస్



కూటమి ప్ర భుత్వం హాయాంలో జరిగిన సాగునీటి ఎన్నికలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 18 సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించగా ఉభయ పార్టీల నాయకులు సమన్వయం తో పనిచేసి అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహణ జరిగేలా సహకరించారు. దాంతో ఎక్కడ ఎలాంటి అవాంచనీయమైన సంఘటన లు లేకుండా స్థానిక పోలీసులు తగినేర్పాట్లు చేశారు. ఎస్. ఐ. సాగర్ బాబు అధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం వల్ల అలాగే ఇరు పార్టీ నాయకులు సమన్వయం పాటించి ఎలాంటి గొడవలకు తావులేకుండా ప్రశాంతత కోసం ఎన్నికల నిబంధనలు పాటించి సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవడం హర్ష దాయకం. ఎన్నికల పర్యవేక్షణగా తహసీల్దార్ హేమంత్ కుమార్ ఎ. ఈ. ఇరిగేషన్ హరిబాబు లు వ్యవహరించారు. ఎన్నికల అధికారులుగా రెవెన్యూ పంచాయితీ అర్డబ్ల్యు ఎస్ ఇరిగేషన్ అధికారులు నిర్వహించారు. ఎన్నికలలో అధ్యక్ష ఉపాధ్యక్షులు కు ఎన్నిక ధృవ పత్రాలను తహసీల్దార్ హేమంత్ కుమార్ చేతుల మీదుగా అందించారు.

# గోద్రేజ్ ఇంటీరియో కిచెన్ స్టోర్ ప్రారంభం

శ్రీకాకుళం, డిసెంబరు 14, మేజర్‌న్యూస్

గోద్రెజ్ ఎంటర్‌ప్రైజెస్ గ్రూప్‌లో భాగమైన గోద్రెజ్ అండ్ బోయ్స్‌కు చెందిన ప్రముఖ హోమ్, ఆఫీస్ ఫర్నిచర్ బిజినెస్ యూనిట్ గోద్రెజ్ ఇంటీరియో తన మొదటి కిచెన్ స్టోర్‌ను శ్రీకాకుళంలో ప్రారంభించింది. ఈ సందర్భంగా గోద్రెజ్ ఇంటీరియో కన్స్యూమర్ విభాగ ప్రాంతీయ ప్రతినిధి డా.దేవ్ నారాయణ్ సర్కార్ మాట్లాడుతూ మండల వీధిలో సోమ ఇంటీరియర్స్‌లో ఇది 750 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేశామన్నారు. శ్రీకాకుళంలో తమ మొదటి స్టోర్ ప్రారంభోత్సవం ద్వారా ప్రీమియం నాణ్యత, కార్యాచరణ, వంటగదిని ఉన్నతీకరించడంలో గోద్రెజ్ ఇంటీరియోకు ఉన్న నిబద్ధతను చాటి చెబుతుందన్నారు. నాణ్యత, విలక్షణమైన డిజైన్, ప్రత్యేకతలతో షోరూమ్‌లో ఏర్పాటు చేసిన ఆధునిక భారతీయ వంటశాలలు వినియోగదారులకు లీనమయ్యే షాపింగ్ అనుభవాన్ని అందిస్తాయన్నారు. ఈ కొత్త స్టోర్‌ను ప్రారంభించడం ద్వారా, గోద్రెజ్ ఇంటీరియో తన పాదముద్రను దక్షిణ భారతదేశంలో విస్తరించిందని, వచ్చే ఆర్థిక సంవత్సరం చివరి లోగా రాష్ట్రంలో మరో 5 అవుట్‌లెట్‌లను ప్రారంభించాలనుకుంటున్నామని చెప్పారు.

# 11 సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం



బాడంగి, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్

మండలంలో శనివారం నిర్వహించిన 11 సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఏకగ్రీవం అయినట్లు తాసిల్దార్ కే సుధాకర్ తెలిపారు రైతులంతా అధికారులకు సహకరించారని ఆయన అన్నారు ముందుగా వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో సిబ్బందికి ఎక్కడ ఇబ్బంది లేకుండా ఎవరికైతే ఎలక్షన్ డ్యూటీ ఎసైన్ చేసామో వాళ్ళందరూ కూడా సకాలంలో హాజరు అయ్యారు అని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు మండలంలో ఎక్కడ ఎలాంటి సిబ్బంది కొరత లేకుండా చూడడం జరిగిందని .అలాగే పిఏఎస్ పాల్తేరు వన్ సంబంధించినటువంటి ఎలక్షన్ పోలింగ్ స్టేషన్ ను తాను పరిశీలించి నట్లు అలాగే గ్రామ చెరువుకు సంబంధించినటువంటి పోలింగ్ స్టేషన్ కూడా పరిశీలించడం జరిగిందని పోలింగ్ మొత్తం ప్రశాంతంగా ఆల్మోస్ట్ అన్ని పోలింగ్ సెంటర్లో కూడా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు చేసినట్లు ఆయన అన్నారు.

# జడూరులో హైటెక్ వ్యభిచారం

## -లాడ్జిలపై పోలీసుల దాడులు నిర్వహించారు

నరసన్నపేట, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్

పోలాకి మండలం జడూరు గ్రామంలో నిర్వహిస్తున్న హైటెక్ వ్యభిచార గృహం పై పోలీసుల మెరుపు దాడులునర్వహించారు . ఈ దాడులు లో ఒక విటుడుతో పాటు ముగ్గురు మహిళలను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలియ జేశారు. జడూరు జంక్షన్ వద్ద వ్యభిచార గృహాన్ని నిర్వహిస్తున్న ఇద్దరు మహిళా నిర్వాహకుల అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలాకి పోలీసు లు. నరసన్నపేట పట్టణంలో కూడా కొన్ని లాడ్జిలలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని పోలీసులు దాడులు నిర్వహించి వాటిని కట్టడి చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రతిరోజు వివిధ ప్రాంతాల నుంచి కొంతమంది స్త్రీలు ఈ ప్రాంతానికి వచ్చి స్థానిక లాడ్జీల నిర్వాహకులతో ఒప్పందాలు కుదుర్చుకుని అసాంఘిక కార్యకలాపాలు జరుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. పోలీసులు దాడులు జరిపితే నిజాలు వెలుగులోకి వస్తాయి.

# మద్యం బెల్ట్ షాపులు పోలీసులు దాడి

కొత్తూరు, డిశంబర్ 14, మేజర్‌న్యూస్



మండలంలో సిర్పువాడ,కుంటిభద్ర గ్రామాలలో బెల్ట్ షాపులపై సర్కిల్ ఇనె స్పెక్టర్ చింతాడ ప్రసాదరావు ఆధ్వర్య లో సబ్ ఇన్స్పెక్టర్ అహమ్మద్ అమీర్ అలీ నేతృత్వంలో విశృతం గా తనికీలు చేశారు ఈ తనికీలలో కుంటి భద్ర గ్రామానికి చెందిన ఆగతముడి రాజా రావు షాపులో ఎనిమిది మద్యం బాటిల్స్ స్వాదీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు యస్ ఐ వెల్లడిం చారు. మద్యం బెల్ట్ షాపుల నిర్మూలన కోసం. ఈ దాడులు నిర్వహించినట్లు సబ్ ఇన్స్పెక్టర్ అహమ్మద్ అమీర్ ఆలీ వెల్లడించారు. బెల్ట్ షాపుల నిర్మూలన చేయాల్సిన ఎక్సైజ్ అధికారులు దృష్టి పెట్టాల్సి ఉండగా పోలీసులు మాత్రం బెల్ట్ షాపుల నివారణ చర్యలు చేపట్టారు.

# వినోద్ కుమార్‌కు సత్కారం




పూసపాటిరేగ, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్

కుమిలి సాగునీటి సంఘం ఎన్నికల్లో ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవం గా ఎన్నికైన బోండా వైకుంఠరావు స్థానం దక్కడంతో కుమిలి పంచాయతీ ఎన్డీఏ కూటమిలో హర్ష తెలియకాలు వ్యక్తం అవుతున్నాయి. ఉపాధ్యక్షునిగా వైకుంఠరావు ఏకగ్రీవంగా ఎన్ని కావడంతో కుమిలి మాజీ సర్పంచ్ దల్లి ముత్యాల రెడ్డి స్వగృహంలో ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. అందులో భాగంగా ఉపాధ్యక్షులు వైకుంఠరావు తనయుడు వినోద్ కుమార్ కు ప్రత్యేక సత్కారాన్ని కూటమి నాయకులతో కలిసి మాజీ సర్పంచ్ దల్లి ముత్యాల రెడ్డి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు రామ్మోహన్ ప్రత్యేక సత్కారాన్ని నిర్వహించారు. ఉపాధ్యక్షులు వైకుంఠరావుకు అనారోగ్యం కారణంగా ఆయన తనయుడు కుమిలి జనసేన కన్వీనర్ అయిన వినోద్ కుమార్ కు ముత్యాల రెడ్డి దుస్సాల్వా ను కప్పడంతోపాటు బొకేతో ప్రత్యేకంగా సత్కరించారు. కుమ్ములు గ్రామానికి ఉపాధ్యాక్ష పదవతరగడంతో రైతులు నాయకులు కలిసి మిఠాయిలు కూడా పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామిశెట్టి వెంకట్రావు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, సోమయ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా 714 కేసులు పరిష్కారం

## – సీనియర్ సివిల్ జడ్జి అరుణ శ్రీ




బొబ్బిలి, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్

బొబ్బిలి కోర్టు భవనంలో శనివారం సీనియర్ సివిల్ జడ్జి అరుణ శ్రీ ఆద్వర్యంలో లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ మేరకు న్యాయమూర్తి అరుణ శ్రీ మాట్లాడుతూ కేసులు పరిష్కారం కోసం రెండు బెంచెలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.మొదటి బెంచ్ లో కేసులను తాను నిర్వహించగా,రెండో బెంచ్ లో శ్రీమతి జె. సౌమ్య జోసెఫ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు సివిల్ కేసు లు (ప్రోనోటు) అయిదు కేసు లు కు గాను రూ. 9 లక్షల 55 వేల 754, టైటిల్‌కు సంబంధించిన మూడు కేసు లు కు గాను రూ. 3 లక్షలు, ఇపి కింద నాలుగు కేసులు కు గాను రూ. 32 లక్షల,77 వేల,930, అలాగే పిలుపు దావా కింద ఒక కేసుకు రూ. 6 లక్షలు, నాలుగు చెక్ బౌన్స్ చెక్ బౌన్స్ కేసులో రూ.18 లక్షల 60 వేలు, మొత్తం గా 714 కేసులు పరిష్కారం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు డి. లక్ష్మి దీపవల్లి, న్యాయవాది పి. మురళీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతం

## పోటీ లేకపోవడంతో ఏకగ్రీవం

ఆమదాలవలస, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్



ఆమదాలవలస మండలం నారాయణపురం ఆయకట్టు ఎడమ కాలువ పరిధిలో శనివారం నిర్వహించిన సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. నారాయణ పురం ప్రాజెక్టు పరిధిలో కొర్లకోట హై లెవెల్ కెనాల్ , లో లెవెల్ కెనాల్ కు సంబంధించి రెండు సంఘాలకు, తొగరాం, దూసి, సంఘాలకు సంబంధించి ఎన్నికలను అధికారులు నిర్వహించారు. ఉదయం నామినేషన్లు స్వీకరించగా మధ్యాహ్నం అభ్యర్థులను ప్రకటిం చారు. ఒక్కొక్క సంఘానికి గాను 12 మంది టీసీలు ఉన్నారు. కొర్లకోట హై లెవెల్ కెనాల్ కు సంబంధించి అధ్యక్షునిగా టిడిపి సీనియర్ నాయకుడు సనపల ఢిల్లీశ్వరరావు(కొర్లకోట), ఉపాధ్యక్షునిగా పిల్లా లక్ష్మీనారాయణ (చీడివలస) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొర్లకోట నీటి సంఘం-2 సంబంధించి అధ్యక్షునిగా గురుగుబెల్లి అప్పలనాయుడు (కొత్తవలస), ఉపాధ్యక్షుడుగా బొడ్డేపల్లి దశరథ (కనుగవలస) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తొగరాం నీటి సంఘానికి సంబంధించి అధ్యక్షునిగా దేశలంక వెంకటరమణ (నెల్లిపర్తి), ఉపాధ్యక్షునుగా బుడుమూరు శ్రీరామమూర్తి (ఓవి పేట) ఎన్నికయ్యారు. దూసి నీటి సంఘానికి సంబంధించి అధ్యక్షునిగా హనుమంతు బాలకృష్ణ (తోటాడ), ఉపాధ్యక్షునుగా గురుగుపల్లి రాజశేఖర్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు రిటర్నింగ్ అధికారులు సంఘ సభ్యులకు, అధ్యక్ష ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వారికి ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ పాండ్రంకి సత్యనారాయణ, ఎస్సై కె. వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. తహసిల్దార్ ఎస్.రాంబాబు ఎన్నికల జరుగుతున్న తీరును పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నూకరాజు, టిడిపి సీనియర్ నాయకుడు తమ్మినేని అమర్నాథ్ ఎంపీటీసీ సభ్యుడు అన్నెపు భాస్కరరావు సనపల అప్పలనాయుడు సనపల నరసింహారావు సనపల చెల్లమనాయుడు తదితరులు పాల్గొని, నూతనంగా ఎన్నికైన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతుల పోరుబాటలో నియోజకవర్గం వైసీపీ నేతలు



కొత్తూరు, డిశంబర్ 14, మేజర్‌న్యూస్

రైతుల సమస్యలు పట్ల కూటమి ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ల కు వినతి పత్రాలు అందజేయాలని నిర్ణయం లో భాగంగా జిల్లాలో వైసీపీ తలపెట్టిన ఆందోళన కు పాతపట్నం నియోజకవర్గం వైసీపీ నేతలు తరలివెళ్లారు. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో కొత్తూరు మండల వైసీపీ నేతలు కొత్తూరు కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు సి హెచ్ సూర్యనారాయణ , కలమట రమేష్ , బూర్లె శ్రీనివాసరావు,వడమ శ్రీనివాసరావు, తీర్లంగి కృష్ణ మోహన్ తో సహా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సంవత్సరానికి 20 వేల రూపాయలు ఇస్తామని ఎన్నికల హామీని విస్మరించిందని వైసీపీ నేతలు ఆరోపించారు. వైసీపీ అధినేత జగన్మోహరెడ్డి ఆదేశాలు ప్రకారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసినట్లు సూర్యనారాయణ వెల్లడించారు. ఆందోళనకు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలి రావడం పార్టీ కి శుభ సూచకమని అన్నారు. సూపర్ సిక్స్ అమలు చేస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పడానికి మొదటి కార్యక్రమం విజయం కావడమే నిదర్శనమని అన్నారు.

# ఇంధన పొదుపు.. భవితకు మదుపు

## - ఏపిఈపిడిసిఎల్ ఎస్ఈ నాగిరెడ్డి కృష్ణమూర్తి



శ్రీకాకుళం, డిసెంబరు 14, మేజర్‌న్యూస్

ఇంధనాన్ని పొదుపుగా వాడటం ద్వారా భవిష్యత్తులో దేశానికి విద్యుత్తు సమస్య లేకుండా చేయవచ్చని శ్రీకాకుళం జిల్లా తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పర్యవేక్షక ఇంజినీర్ నాగిరెడ్డి కృష్ణమూర్తి అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా శనివారం జిల్లా పరిషత్ నుంచి పొట్టి శ్రీరాములు కూడలి మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకూ విద్యుత్ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎస్ఈ ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. రోజురోజుకూ దేశంలో విద్యుత్ వినియోగం పెరిగిపోతోందని, దీనిని తగ్గించే ఉద్దేశ్యంతో సంప్రదాయేతర ఇంధన వినియోగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. మహోద్యమంగా విద్యుత్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా సౌరశక్తి వినియోగం ఇటీవల కాలంలో బాగా పెరుగుతోందని తెలిపారు. ఇంధన పొదుపు ప్రాధాన్యతను వివరిస్తూ ప్రతీ ఏటా డిసెంబరు 14 నుంచి 20 వ తేదీ వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని చెప్పారు. భవిష్యత్ తరాల కోసం ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన బాధ్యత ప్రతీ పౌరునిపైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. వారోత్సవాల్లో భాగంగా చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. ఏపిఈపిడిసిఎల్ ఈఈ లు సురేష్ కుమార్, యోగేశ్వరరావు, భయన్నాయుడు, ఆనంద్, పలువురు డిఈ లు, ఏఈలు, ఇతర సిబ్బంది, వినియోగదారుల సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 18 నీటి సంఘాలు ఏకగ్రీవంతో హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్



శ్రీకాకుళం నియోజకవర్గ పరిధిలో శనివారం జరిగిన నీటి సంఘాల ఎన్నికలలో 18 నీటి సంఘాలకు ఎన్నికలు ఏకగ్రీవం కావడంతో శాసనసభ్యులు గొండు శంకర్ హర్షం వ్యక్తం చేశారు. ఏకగ్రీవమైన నీటి సంఘాల చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులకు అభినందించారు. ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా జరిగాయి. కూటమీ ప్రభుత్వం రైతులకు చేస్తున్న సహకారాన్ని తెలుసుకొని రైతులంతా కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచారని, దీని ద్వారా రైతులలో ప్రభుత్వంపై మరింత విశ్వాసం ఉన్నదని తెలుస్తుందని ,వారి విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు రైతులకు మరింత సహాయ సహకారాలు ప్రభుత్వం చేస్తుందని తెలియజేశారు. 18 నీటి సంఘాలు తెదేపా కైవసం చేసుకోవడంతో తెదేపా శ్రేణులు ఆనందంతో సంబరాలు చేసుకుంటున్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికార యంత్రాంగానికి, రైతులకు కూటమీ నాయకులకు, తెదేపా శ్రేణులకు అభిమానులకు ఎమ్మెల్యే శంకర్ అభినందించారు.

# ఆయుర్వేద వైద్యంపై అవగాహన కార్యక్రమం

నరసన్నపేట, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్



నరసన్నపేట మండలం మాకివలస ఆయుర్వేద వైద్యశాల వైద్యులు వెలమల సీతామహాలక్ష్మి ప్రకృతి వైద్యంపై అవగాహన కార్యక్రమాన్ని మాకివలస ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్ మినిస్ట్రీ ఆధ్వర్యంలో ప్రకృతి వైద్యము దాని ఉపయోగాలు అనే అంశంతో రూపొందించిన యాప్ ను ఇన్సులేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం ఉర్లాం, బోరుభద్ర పి హెచ్ సి పరిధిలో ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఆయుర్వేదం మానవ జీవితంలో పురాతనమైనటువంటి వైద్య ప్రక్రియని వివరిస్తూ, మన చుట్టూ ఉన్న అనేక రకాల మొక్కలు వాటి ఉపయోగాలు, ఆరోగ్యము ఆహారపు అలవాట్లు, నడక విశ్రాంతి వల్ల ఉపయోగాలు, శారీరక వ్యాయామం నిత్యజీవితంలో కాలానికి అనుగుణంగా అవలంబించవలసిన ఆహారపు అలవాట్లు, నిద్ర వల్ల ఉపయోగాలు, ఆయుర్వేదిక్ మందుల వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు.

# బీజేపీ కేడర్‌కి నామినేటేడ్ పదవుల్లో అన్యాయం

## ఎమ్మెల్యే కోళ్ళకి ఫిర్యాదు




లక్కవర్సపుకోట, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్

శృంగవరపుకోట నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమిలో భాగంగా భాజపా నాయకులకు కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇతర అంశాలలో అన్యాయము జరుగుతుంది అని అధివారము ఎల్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారికి ఎస్ కోట బీజేపీ నాయకులూ పిర్యాదు చేసారు ఈ సందర్భంగా మొన్న జరిగినటువంటి 2024 సాధారణ ఎన్నికలలో శృంగవరపుకోట నియోజకవర్గంలో ఎన్డీయే కూటమిలో భాగంగా భారతీయ జనతా పార్టీ తరపున తమరి యొక్క ఎన్నికలకు మా యొక్క శక్తి మేరకు పూర్తిగా పనిచేయడం జరిగినది. అని ఎన్నికలు జరిగి ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులు కావస్తున్న మేము ఇప్పటివరకు ఏమీ అడగలేదు అని అయితే ప్రస్తుతం జరుగుతున్న నీటి సంఘాల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీకి 30 శాతం గా నిర్ణయించడం జరిగిందని మా పార్టీ పెద్దలు తెలియజేయడం జరిగింది అని ఈ విషయంలో మిమ్మల్ని కలవగా తెలుగుదేశం పార్టీ నాయకులకు అందరికీ మీరు తెలియజేసి భాజపా సభ్యులకు అవకాశం ఇవ్వాలని ముందుగా కోరినప్పటికీ కానీ తెలుగుదేశం పార్టీ యొక్క స్థానిక నాయకులు నిన్న ఉదయం నుండి రాత్రి వరకు ఇస్తాం అని చెప్పి మా యొక్క సభ్యులును తిప్పి ఈరోజు ఉదయం మాట మార్చేశారని కనుక ఈ సమస్యను పెద్ద మనసుతో అలోచించి మూడు పార్టీల వారిని సమానంగా చూసే విధంగా కిందిస్థాయి వరకు నాయకులకు తగు సూచనలు చేసి సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసి అందరికీ తగు న్యాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేసారు ఈ కార్యక్రమము లో నియోజక వర్గ నాయకులూ పాల్గొన్నారు.

# కుమిలి ఛానల్ అధ్యక్షునిగా నర్సి నాయుడుకే కిరీటం

పూసపాటిరేగ, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్



మండలంలోని కుమిలి ఛానల్ సాగునీటి సంఘం అధ్యక్షునిగా మహంతి నర్సి నాయుడు కే కిరీటం దక్కింది. కుమిలి కాలువ సాగునీటి సంఘం కు ఎన్నికలు రిలీవలస జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎన్నికల అధికారి, ఉప తాసిల్దార్ రమేష్ ఆధ్వర్యంలో శనివారం జరిగాయి. మొదటిలో ప్రదేశక సభ్యుల ఎన్నికలు ఉంటాయా లేక ఏకగ్రీవం అవుతాయా అన్న ఉత్కంఠ భరిత వాతావరణం నెలకొంది. మొత్తం 6 టీసీలకు ఏకగ్రీవమవగా అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలకు కూడా ప్రాదేశిక సభ్యుల నుంచి ఏకాభిప్రాయం కుదరడంతో చైర్మన్ గా చొల్లంగి పేటకు చెందిన మహంతి నర్సి నాయుడు, ఉపాధ్యక్షులుగా కుమిలి పంచాయతీకి చెందిన బొండా వైకుంఠ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తాజాగా సాగునీటి సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన మహంతి నర్సి నాయుడు గతంలో చల్లంగి పేట సర్పంచ్ గా కూడా పని చేశారు. తాజాగా అధ్యక్షునిగా ఎన్నికైన నర్స నాయుడు మాట్లాడుతూ తాను ఏ పార్టీకి చెందిన వాడిని కాదని, ఇండిపెండెంట్ గా ఉన్న తనకు సాగునీటి సంఘం అధ్యక్షునిగా పార్టీలకు అతీతంగా ఎన్నుకోవడం శుభ పరిణామం అన్నారు. కుమిలి కాలువ అభివృద్ధికి, నెల్లిమర్ల చంపావతి గ్రోయింగ్ నుంచి వచ్చే కాలువ సాగునీటిని 2600 ఎకరాల వరకు సాగునీటిని అందించి రైతులకు పంటసిరిలు అందించే వారిలో ఆనందం చూడడమే తన ముందున్న లక్ష్యమని సంఘ అధ్యక్షుడిగా ఎన్నికైన మహంతి నరసింహా నాయుడు పేర్కొన్నారు. కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు నర్సు నాయుడు కు మాజీ ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామి నాయుడు, మాజీ ఎంపీపీ మహంతి చిన్నం నాయుడు, వైకాపా మండల కన్వీనర్ పతివాడ అప్పలనాయుడు, వివిధ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అభినందించారు.

# పసికందు ప్రాణాలు కాపాడిన 108 నవజాత శిశు అంబులెన్సు సిబ్బంది

సీతంపేట, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్



నవజాత శిశువుల ప్రాణ రక్షణలో 108 అంబులెన్స్ ఆపద్బాంధవుగా నిలుస్తోంది. అత్యవసర వేల అపర సంజీవనిలా ప్రత్యక్షమవుతోంది. అనారోగ్యంతో ఉన్న పసికందును ఆగమేఘాలపై ఆసుపత్రికి చేరుస్తోంది. ప్రాణాపాయం నుంచి తప్పించి తల్లితండ్రులకు ఆనందాన్ని పంచుతోంది. సకల వైద్య సౌకర్యాలతో దేశంలోనే తొలిసారిగా ప్రవేశపెట్టిన నవజాత శిశు అంబులెన్స్ సేవలు సత్ఫలితాన్ని ఇస్తున్నాయి. చిన్నారుల మరణాల కట్టడిలో కీలక భూమిక పోషిస్తున్నాయి. వివరాల్లోకి వెలితే సీతంపేట మండలం తోట గూడ గ్రామానికి చెందిన సవర శారద రెండో కాన్పు నిమిత్తం సీతంపేట ప్రభుత్వాసుపత్రిలో చేరినది. ఈరోజు తెల్లవారుజాము నుండి నొప్పులు ఆగి వస్తూ ఉండడంతో 10 గంటల సమయంలో పండంటి బాబుకు జన్మను ఇచ్చింది. అయితే ఆ నవజాత శిశువు ఉమ్మనీరు త్రాగడం వలన పుట్టిన వెంటనే ఏడవలేదు. ఎటువంటి కదలికలు కూడా లేవు.. ఆ సమయంలో చిన్నపిల్లలు వైద్యనిపుణులు డాక్టర్ సుభాష్ అలాగే డాక్టర్ మనోజ్ కుమార్ కలసి బేబీకు ఇన్క్యూబేట్ చేసి శ్రీకాకుళం రిమ్స్ కు రిఫర్ చేశారు. ఆ సమయంలో అక్కడే ఉన్న పాలకొండ నవజాత శిశు అంబులెన్సు సిబ్బంది ఈ ఎం టి జి. గణపతి. పైలట్ ఎస్. మురళి స్పందించి బేబీ ను అంబులెన్సు లోకి తీసుకుని ఇ ఆర్సిపిడాక్టర్ రవి గారి సూచనలు మేరకు అత్యవసర చికిత్స ను ఇస్తూ,అంబు బ్యాగ్ ద్వారా ఆక్సిజన్ అందిస్తూ, సీతంపేట హాస్పిటల్ నుండి శ్రీకాకుళం రిమ్స్ హాస్పిటల్ కు సకాలంలో ఆ బాబు ను క్షేమంగా రిమ్స్ ఎస్ ఎన్ సి యు వార్డ్ లో జాయిన్ చేయడం జరిగింది.మార్గమధ్యంలో బేబీకు కదలికలు కూడా రావడంతో కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రస్తుతం బాబుప్రాణాపాయంనుండిబయటపడి,వెంటిలేటర్ ద్వారా చికిత్స పొందుతున్నాడు.

# తిరుమల గడ్డ చైర్మన్‌గా దంతులూరి



పూసపాటిరేగ, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్

మండలంలోని కనిమెల్ల పాలవలస ఛానల్‌కు అధ్యకునిగా రామవరం గ్రామానికి చెందిన దంతులూరి సత్యనారాయణ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒక దశలో పోటీ ఉంటుందని, ఉత్కంఠ పోరు తప్పదన్న పరిస్థితుల్లో గ్రామ పెద్దలు రైతులంతా చర్చించుకుని ఏకగ్రీవానికే మొగ్గు చూపారు. అందులో భాగంగా ఛానల్ చైర్మన్ గా దంతులూరి సత్యనారాయణ రాజును ఎన్నుకోగా, ఉపాధ్యక్షునిగా రెడ్డి అప్పలనాయుడు ను ఎన్నుకొన్నారు. అదేవిధంగా పూసపాటిరేగ పెద్ద చెరువుకు చైర్మన్గా కోరాడ ఆదినారాయణ, వైస్ చైర్మన్ గా పాకలపాటి అప్పల నరసింహారాజు ఎన్నికవ్వగా, కొవ్వాడ పెద్ద చెరువుకు చైర్మన్గా జమ్ము అప్పలనాయుడు, ఉపాధ్యక్షునిగా లంక సత్యం ఎన్నికయ్యారు. అల్లాడి పాలెం పాలవలస ఛానల్ కు జరిగిన ఎన్నికల్లో అధ్యక్షునిగా రౌతు ఉపేందర్ రావు, ఉపాధ్యక్షునిగా చింతపల్లి వెంకటరావు ఎన్నికయ్యారు. వెంపడం పెద్ద చెరువునకు గాను జరిగిన ఎన్నికల్లో అధ్యక్షునిగా పిన్నింటి సూర్యనారాయణ, ఉపాధ్యక్షునిగా పిన్నింటి పెంటయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కందివలస ఊర చెరువుకి జరిగిన ఎన్నికల్లో అధ్యక్షునిగా పుల్ప వెంకట అప్పారావు, ఉపాధ్యక్షునిగా చల్ప ధర్మారావు ఎన్నికయ్యారు. వెల్దురు అయ్యప్ప చెరువుకు జరిగిన ఎన్నికల్లో అధ్యక్షునిగా బాకీ తోటయ్య, ఉపాధ్యక్షునిగా బొచ్చు అప్పలకొండ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ఏకగ్రీవంగా మర్రిపాడులో కొత్తవలస నీటి సంగం ఎన్నికలు

## - మర్రిపాడు అధ్యక్షులుగా అనసూయ నియమల్‌లో కొత్తవలస అధ్యక్షులుగా బుచ్చయ్య



సీతంపేట, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్

స్థానిక కూటమి ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఇటీవల స్థానిక కూటమి నాయకులు తో నీటిసంఘం ఎన్నికల పై పార్టీ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎంపిక పై చర్చించారు. దీంతో కూటమి నాయకులు ఏకగ్రీవం పై దృష్టి సారించారు. సమిష్టి కృషి మేరకు ఏజెన్సీలో రెండు నీటి సంఘాలును కయవసం చేసుకున్నారు. గెలుపొందిన వారి వివరాలు ఇలా ఉన్నాయి మర్రిపాడు మరియు లోకొత్త వలస ఎన్డీఏ కూటమి అభ్యర్థులు కైవసం చేసుకున్నారు మర్రిపాడు సంఘం కి అధ్యక్షురాలు గా అనసూయ నిమయల్ ఉప అధ్యక్షుడి గా ఎద్దు కృష్ణ ప్రసాద్. కొత్త వలస కి అధ్యక్షుడు గా బుచ్చయ్య ఉప అధ్యక్షుడిగా శ్రీ రాములు ఈ కార్యక్రమం లో ఐటీడీపీ నియోజక వర్గం ఇమరక పవన్,బీసీ సెల్ రంగనాథ, ఎస్సీ సెల్ గంట సుధ,సర్పంచ్ నీలయ్య,చంద్ర శేఖర్,మురళి మోహన్, భారత్ రాజు,సోను,సంధ్య, సర్వేశ్,ఉమ,బిగ్ బాస్ కార్య కర్తలు పలుగొనటం జరిగింది.

# సాగునీటి సంఘ అధ్యక్షులుగా శిమ్మ లక్ష్మణరావు



నరసన్నపేట, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్

నరసన్నపేట మండలం సత్యవరం సాగునీటి సంఘ అధ్యక్షులుగా శిమ్మ లక్షణరావు, ఉపాధ్యక్షులుగా మెండ డిలేశ్వరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం నిర్వహించిన ఎన్నికలలో టిసి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులు సత్యవరం నుండి లక్ష్మణరావు స్వగ్రామము నారాయణ వలస వరకు భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో సాగునీటి సంఘ అధ్యక్షునిగా ఎన్నికల సహకరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. రైతుల సమస్యలపై ఉద్యమ స్ఫూర్తితో పోరాటం చేసి వ్యవసాయ రంగానికి తన వంతు కృషి చేస్తానని శిమ్మ లక్ష్మణరావు అన్నారు.

# 'గోపాలపురం' నీటి సంఘం అధ్యక్షులుగా 'పాగోటి'

## - అభినంధించిన టీడీపి అధ్యక్షులు కత్తి'రి



నరసన్నపేట, డిసెంబర్ 14, మేజర్ న్యూస్

గోపాలపురం నీటి సంఘం ఎలక్టన్ ఏకగ్రీవంగా సారవకోట మండల టీడీపి అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ సమక్షం'లో నీటి సంఘం అధ్యక్షుడుగ పాగోటి గోవిందరావు ఉపాధ్యక్షుడుగా బాడాన భాస్కరరావును ఏకగ్రీవంగా ఎన్నుకో వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది, ఎంపీటీసీ పంగ అప్పా రావు, టీడీపి నాయకుడు వరుదు గోవిందరరావు, శిమ్మ రామమూర్తి, శిమ్మ వాసు, పెదాడ రాంబాబు, ముద్దాడ అప్పలనాయుడు, పొన్నాన రామమూర్తి, పాగోటి నారాయణరావు, శిమ్మ వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

# చదివే మిత్రులతోనే ఎక్కువగా స్నేహం చేసుకోవాలి

## సీఐ అంబటి విజయ్ కుమార్



టెక్కలి, డిసెంబర్ 14, మేజర్ న్యూస్

ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం నిరంతర ప్రక్రియగా అలవర్చుకోవాలిని సీఐ అంబటి. విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక అంబేద్కర్ కూడలిలో విశాలాంధ్ర సంచార పుస్తకాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుస్తకాలు చదివే మిత్రులతోనే ఎక్కువగా స్నేహం చేసుకోవాలని అన్నారు. సామాజిక, సంస్కృత, తెలుగు సాహిత్యం, విశాలాంధ్ర సాహిత్యం, కమ్యూనిస్టు మార్క్సిజం, తెలుగు నవలలు, ఆధ్యాత్మిక పుస్తకాలు, తెలుగు వ్యాకరణం, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు, విద్య తదితర రంగాలకు చెందిన పుస్తకాలను అభ్యసనమనేది నిరంతర ప్రక్రియగా అలవర్చుకోవాలి సూచించారు. ప్రతి ఒక్కరూ విశాలాంధ్ర సంచార పుస్తకాలయాన్ని వినియోగించుకొని, తమ మేధాశక్తిని పెంచుకోవాలని తెలిపారు. విద్యార్థులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల గోపి, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలసముద్రం సూర్యం, రాంజీ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాల ద్వారా కాలువలు ఆధునీకరణ

## - వ్యవసాయ రంగానికి పూర్వ వైభవం- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



నరసన్నపేట, డిసెంబర్ 14, మేజర్‌న్యూఎ

నరసన్నపేట నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో నిర్వహించిన సాగునీటి సంఘ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. సాగునీటి సంఘ అధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా సభ్యులుగా ఎన్నికైన ప్రతినిధులు శాసనసభ్యులు బగ్గు రమణమూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, వ్యవసాయ రంగానికి ప్రధాన ఆధారమైన నీటిపారుదల వ్యవస్థ గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కుంటుపడిందని ఆయకట్టు ప్రాంతమంతా అనేక సమస్యలతో ఉన్నాయని వ్యవసాయ కాలువలు మరమ్మతులు చేపట్టి కాలువలను ఆధునీకరించే పనులను సాగునీటి సంఘాల ద్వారా చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతజ్ఞత ఉందని మీ అందరి సహకారంతో వ్యవసాయ రంగానికి పూర్వ వైభవం వస్తుందని అందుకు కృషి చేసి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సాగునీటి సంఘ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిల్లాం సాగునీటి సంఘ అధ్యక్షులుగా ఎన్నికైన శిమ్మ చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఎట్రాజు కేశవరావు, లుకలాం సాగునీటి సంఘ అధ్యక్షులు మామిడి సూర్యనారాయణ,ఉపాధ్యక్షులు బగ్గు చిన్నవాడు, కోమర్తి సాగునీటి సంఘ అధ్యక్షులు ముద్దాడ అప్పలనాయుడు, ఉపాధ్యక్షులు ధర్మాన ఆసిరి నాయుడు, సత్యవరం సాగునీటి సంఘ అధ్యక్షులు శిమ్మ లక్ష్మణరావు, ఉపాధ్యక్షులుమెండ ఢిల్లీ శ్వరరావు,పోలాకి, జలుమూరు, సారవకోట మండల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నీటి సంఘాలు ఎన్నికలలో అధికార, ప్రతి పక్షం సర్దుబాట్లు.!

## - వైసిపి టిడిపి నాయకులు అవగాహన ఒప్పందం.!- వైయస్సార్ బడా నేత చేజారిన అధ్యక్ష ఉపాధ్యక్ష పదవులు.!- అర్ధాంతరంగా వాయిదా పడిన ఒక నీటి సంఘ ఎన్నిక.!

మెరకముడిదాం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్



శనివారం మెరకముడిదాం మండలంలో జరిగిన 15 సాగు నీటి సంఘాల ఎన్నికల్లో కొన్ని చోట్ల అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకుల మధ్య సర్దుబాటు ఒప్పందం కుదిరి,"నీది తెనాలి , నాదీ తెనాలి "అన్నట్లు వ్యవహరించి అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులను పంచుకున్నట్లు గుస గుసలు వినిపిస్తున్నాయి. సాగునీటి సంఘాల ఎన్నికల పుణ్యమా అని ఉభయ పార్టీలు నాయకులు మనసు విప్పి మాట్లాడుకుని ఆది నీకు, ఇది నాకు అన్నట్లు వ్యవహరించినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల ముందు సెమీ ఫైనల్ గా, జరిగిన ఈ సాగునీటి సంఘాల ఎన్నికలు "లక్ష్మీ బాంబును తలపించి పేలుతాయని అనుకుంటే ఇరు పార్టీల అవగాహనా ఒప్పందముతో ఈ ఎన్నికలు సీమ టపాకాయలా" తుస్సుమన్నాయి. ఈ ఎన్నికల పుణ్యమా అని ఇంతవరకు బాహీ బాహీ అని తిరుగుతున్న ఇరు పార్టీల నాయకులు సాగునీటి సంఘాల ఎన్నికలతో భాయి, భాయి అంటూ చేతుల కలుపుకోవడం విశేషం. అచ్చ తెలుగులో చెప్పాలంటే కర్ర విరగకుండా, పాము చావకుండా ఈ సాగు నీటి సంఘాల ఎన్నికలలో రెండు పార్టీల నాయకులు వ్యవహరించారు. కొన్ని చోట్ల వైఎస్ఆర్ పార్టీ నాయకులు ఎన్నికలను బహిష్కరించగా, మరి కొన్ని చోట్ల, వైయస్సార్, టిడిపి నాయకులు సర్దుబాటు చేసుకున్నట్లు శనివారం నాడు జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలు నిరూపితం చేస్తున్నాయి. ఇదిలా ఉండగా సాగునీటి సంఘాలు అధ్యక్ష, ఉపాధ్యక్షులు పదవులను, నీటి సంఘం ఎన్నికల పుట్టుక నుంచి తామే గెలుపొందుతూ వస్తున్న వైఎస్ఆర్ పార్టీకి చెందిన సోమలింగాపురం బడా నేత నుంచి చేజారి తెలుగుదేశం పార్టీ ఖాతాలో చేరింది. మండలంలో సోమలింగాపురం సాగునీటి సంఘ ఎన్నికకు ఒక ప్రత్యేకత ఉంది. కొర్లాం నీటి సంఘ ఎన్నికలలో వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకుడు బూర్లే. నరేష్ కుమార్ ప్యానల్ గెలుపొందగా, బైరిపురంలో మాత్రం, కెంగువ. ధనుంజయ పప్పల.కృష్ణ మూర్తి చెరొకటి పంచుకున్నారు. ఉత్తరావల్లి, మెరకముడిదాం, బైరిపురం సాగునీటి సంఘాల ఎన్నికలలో ఇరు పార్టీ నేతలు సర్దుబాటు చేసుకున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఒక ప్రముఖ పంచాయతీ నీటి సంఘం ఎన్నిక సమాచారం ఇతి మిద్దముగా తెలియ రాలేదు. సాగునీటి సంఘాల ఎన్నికల ఫలితాలు ఇలా ఉన్నాయి. మెరకముడిదాం అధ్యక్షుని గా, మంత్రి. లక్ష్మ నాయుడు టిడిపి , ఉపాధ్యక్షుని గా, బంటుపల్లి హైమావతి వైఎస్ఆర్, ఉత్తరావల్లి మండపవాని చెరువు మండల. లక్ష్మ నాయుడు, వైయస్సార్, క్రి. లక్ష్మ నాయుడు వైయస్సార్, కోమటి చెరువు దూడి. శ్రీను వైఎస్సార్ కోరాడ సన్యాసప్పుడు వైయస్సార్, సదా శివుని చెరువు రాడ. నరేన్ టిడిపి వంజరాపు జయమ్మ టిడిపి, బద్ది చెరువు వావిలపల్లి గౌరీ శంకర్రావు టిడిపి రాడ గౌరి నాయుడు, టిడిపి ఇప్పలవలస లక్ష్మ నాయుడు చెరువు రౌతు వెంకటరమణ వైయస్సార్ రౌతు సురేష్ వైయస్సార్ సీతగడ్డ తెలకల వాని చెరువు పెనుమర్తి. రాములు వైయస్సార్ మిరియాల. నారాయణమ్మ వైయస్సార్ బిల్లలవలస రామసాగరం టి. నారాయణమూర్తి రాజు టిడిపి నగరపు. వెంకటలక్ష్మి టిడిపి, బైరిపురం ఆనంద సాగరం ఇంగువ కాంతమ్మ టిడిపి మీసాల వెంకటరమణ వైయస్సార్ , కొర్లాం మార్కొండ పట్నాయకుని చెరువు జమ్ము. శంకర్రావు వైయస్సార్ పైల సాంబమూర్తి వైయస్సార్ సోమలింగాపురం రేగటి చెరువు సిరువూరి. వర్మరాజు టిడిపి ఇసుకులపల్లి కృష్ణమూర్తి రాజు టిడిపి గరుగుబిల్లి వెంకటరాజు చెరువు వాల్లె. వెంకటరమణ టిడిపి బూడి.శంకరరావు టిడిపి మాన్యం చెరువు రేగాన. శంకరరావు టిడిపి ఆవాల .అనంతరావు టిడిపి, పూతిక వలస రంగసాగరం కలిగిన. అప్పలనాయుడు టిడిపి దామోదర శివరాం టిడిపి అధ్యక్ష ఉపాధ్యక్షులుగా గెలుపొందారు. ఎన్నికలను మండల రెవెన్యూ అధికారి అజూ రఫీ జాన్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి భాస్కరరావు లు సజావుగా జరిపించుటలో కృతకృత్యులయ్యారు.

# "సంధ్యమ్మ " శంబరలో ఇది తగునమ్మా.!

## - నిన్నటి వరకు అనాధికారక వైడింగ్‌ల రగడ- నేడు వేసిన కాలవలను తీసి లోతుచేయాలంటా.?- సవ్వంగా జరుగుతున్న పనులకు కొంతమంది ఆటంకాలు సృష్టిస్తున్నారుం- రోడ్డు మంజూరు చేసారని ఆనందం కంటే.. మీ కార్యకర్తల ముసుగులో ఇక్కడ చేస్తున్న నష్టమే ఎక్కువ- ఇప్పటికే ఇళ్ల కంటే మీటరు లోతులో కాల్వలు నిర్మించారు- ఇంకా కాల్వ లోతు చేస్తే నివాస గృహస్థులు రాకపోకలు ఏలా సాగిస్తారు.?



మక్కువ, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్

" సంధ్యమ్మ" మీ నియోజకవర్గ పరిధిలో గల శంబర గ్రామంలో జరుగుతున్న రోడ్డు పేరుతో కొంతమంది మీ కార్యకర్తలు వైసిపి నాయకులతో చేతులు కలిపి నివాసగృహస్తులను ఇబ్బందులకు గురి చేయడం ఇది మీకు తగుదునమ్మా..! అని శంబర ప్రధాని వీధి నివాస గృహస్తులు గిరిజన , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ని ప్రశ్నిస్తున్నారు.? రోడ్డు పనులు మొదలుపెట్టిన నుండి కూలలీ పనులు చేసుకుని తాము , పనులకు వెళ్లకుండా ఇంటి వద్దనే మా ఇళ్ళను కాపాడుకునేందుకు కాపలా కాయ వలసిన పరిస్థితి దాపురింపజేశారు. నిన్న మొన్నటి వరకు నివాస గృహాలను , నిర్మాణాలను తొలగించాలన్న కక్షపూరిత చర్యలతో అనధికారిక వైన్డింగులు ఇష్టారాజ్యంగా చేపట్టేందుకు పూనుకున్నారు. ఈ చర్యలో భాగంగా కడు బీదవారమైన మా నివాస స్వగృహాల నిర్మాణాలను రోడ్డు నిర్మాణం నిమిత్తం కోల్పోవలసి వచ్చింది. ఏదో ప్రశాంతంగా పనులు జరుగుతున్నాయన్న సమయంలో ఇప్పుడు మరో కొత్త రగడ సృష్టించి, జరుగుతున్న పనులకు ఆటంకం కలిగించడం ఎంతవరకు సమంజసమని ఇక్కడ నివాస గృహస్తులు మంత్రి గుమ్మడి సంధ్యారాణి వేడుకుంటున్నారు. కాల్వ పనులు ఒకపక్క సగం వరకు శుక్రవారం నిర్మాణం చేపట్టారు. శనివారం నాడు మిగిలిన పనులకు ఉపక్రమిస్తున్న నేపథ్యంలో కొంతమంది మీ కార్యకర్త లు ప్రస్తుతం నిర్మాణం చేపట్టిన కాల్వను ఉన్నదానికంటే , ఇంకా ఒక మీటరు లోతుగా తవ్వాలని అటు కాంట్రాక్టర్ పై ఇటు ఇంజనీరింగ్ అధికారులపై తీవ్ర ఒత్తిడి తెచ్చి పనులను నిలుపుదల చేయించారని తెలిసింది. ఈ విధమైన చర్యలపై తమరు ఎందుకు దృష్టి సారించడం లేదు. ఇక్కడ ఇబ్బంది పడుతున్న వారంతా మీ అభిమానులే. అయినప్పటికీ , రోడ్డు నిర్మాణం పేరుతో సంబంధం లేని వ్యక్తులు లేనిపోని రగడ సృష్టిస్తుంటే తమరు ఎందుకు జోక్యం చేసుకోవడం లేదని ఎక్కడ నివాస గృహస్తులు మంత్రిని ప్రశ్నిస్తున్నారు.? సిరిమాను తిరగాలన్న నెపంతో లేనిపోని రగడ సృష్టిస్తూ నివాస ప్రజలకు ఇబ్బంది గురి చేస్తుంటే.? తమరు ఎందుకు జోక్ చేంజ్ చేసుకోవడం లేదు. సిరిమాను ఇప్పుడే తిరుగుతుందా.? ఇంతకుముందు ఎప్పుడు ఈ రోడ్డుమీద తిరగ లేదా.? ప్రస్తుతం నిర్మించిన కాలువ నివాస గృహాలకు మీటర్ , కొన్నిచోట్ల అంతకంటే లోతులో నిర్మించారు. ఈ పరిస్థితిలో ఇంకా మరో మీటరు లోతు తవ్వితే రోడ్డుపై నుండి నివాస గృహాలకు రాకపోకలు ఏలా సాగించగలమని ఇక్కడ ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇదే చర్య కొనసాగితే రోడ్డు పై నుండి ఇళ్లకు వెళ్లేందుకు కాల్వ పైన మెట్లు కట్టాల్సిన పరిస్థితి దాపురిస్తుందని ఇక్కడ ప్రజలు తెలుపుతున్నారు. ఏది ఏమైనా.. సక్రమంగా జరుగుతున్న పనులకు ఒకరిద్దరు వ్యక్తులు జోక్యం కారణంగా ఆటంకం జరగడం సమంజసం కాదని నివాస గృహస్తులు ఆవేదం చెందుతున్నారు. సక్రమంగా జరుగుతున్న పనులకు ఏదో విధంగా ఆటంకం కలిగించాలన్న దురుద్దేశంతోనే ఇక్కడ కొంతమంది ఈ విధమైన చర్యలకు పూనుకోవడం తగదని నివాస గృహస్తులు ఆరోపిస్తు న్నారు. పనులు జరిపిస్తున్న కాంట్రాక్ట్‌తో సైతం వివాదానికి తలపడుతూ పనులు నిలుపుదల చేయాలని వాగ్వాదానికి తలపడుతున్న తమరు జోక్యం చేసుకోనపోవడంతో బాధాకరమైన విషయమై. ఇప్పటికైనా తమరు జోక్యం చేసుకొని ఇక్కడ ప్రజలకు ఇబ్బంది కలక్కుండా పనులు చేపట్టేందుకు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచన చేయాలని ప్రధాని వీధి నివాస గృహస్తులు మంత్రి గుమ్మడి సంధ్యారాణి వేడుకుంటున్నారు. జాతరలో సిరిమాను తిరుగుతుందన్న నెపంతో వారి రాజకీయ వ్యక్తిగత కక్షలను రోడ్డు నిర్మాణంలో రంగరిస్తూ వ్యక్తిగత కక్షలు కోరుకుంటున్నారు. అనధికారిక వైండింగ్ పనులు చేపట్టిన సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు కూడా సదర వ్యక్తులకు వత్తాసు పలకడం పై పలువురు అభ్యంతరం తెలుపుతున్నారు. దీనిపై మంత్రి గుమ్మడి సంధ్యారాణి వారు జోక్యం చేసుకోవాలని ఇక్కడ నివాస గృహస్తులు కోరుతున్నారు.



# గొటివాడలో కంటి వెలుగు కార్యక్రమము

– ప్రజలందరూ విధిగా నేత్రపరీక్షలు చేసుకోవాలి– నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి



గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్

జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్ జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి ఆదేశాలతో నిర్వహిస్తున్న ప్రత్యేక కంటివెలుగు కార్యక్రమంలో బాగంగా కంటి సమస్యలు పరిష్కరించాలన్న ధ్యేయంగా కంటి సమస్యలు వున్న వారికి నేత్ర పరీక్షలు చేయించడం లో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా సచివాలయం పరిధి లో నేత్ర వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు నేత్ర వైద్య పరీక్షలు, వైద్య చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే దృష్టి దోషం వున్న వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కొంతమందికి కళ్ల జోళ్లు పంపిణీ, శస్త్ర చికిత్సలు నిర్వహించి కంటి చూపు కాపాడాల్సిన బాధ్యత జిల్లా అంధత్వ నివారణ సంస్థ చేపడతామని నగేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం గుమ్మలక్ష్మీపురం మండలం పరిధిలో వున్న గొటివాడ సచివాలయంల పరిధిలో వున్న గ్రామాలలో నిర్వహించిన కంటి వైద్య శిభిరం లలో కేటరాక్ట్(అంతర కుసుమం) టేరిజియం(కొయ్యకండ) వున్న వారిని గుర్తించి వారికి ఉచితంగా సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రులకు తరలించి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని తెలిపారు.వీరందరికీ ఉచిత రవాణా,వసతి, భోజనం, కళ్ళ జొల్లు,మందులు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా శస్త్ర చికిత్సలు కు వెళుతున్న రోగులకు పలు సూచనలు,జాగ్రతలు వివరించారు. ఈ కార్య క్రమం లో కంటి వైద్య సహాయకులు సన్యాసమ్మ, ఆరోగ్యకార్యకర్త మరియు ఆషా కార్య కర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా సాగునీటి సంఘాల ఎన్నికలు

–ఎన్నికల తీరును పరిశీలించిన మండల స్పెషల్ ఆఫీసర్, ఐసిడిఎస్ పిడి నూర్జహాన్ రాణి

గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్





మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఈ మేరకు పలు గ్రామాల్లో ఎన్నికల ప్రక్రియను పరిశీలించేందుకు మండల సాగునీటి సంఘాల ప్రత్యేక అధికారి, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం ఎన్ రాణి శనివారం ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ ఆదేశాలకు అనుగుణంగా, ఎన్నికల ప్రక్రియను సజావుగా ప్రశాంతంగా పూర్తి చేసేందుకు ఇంతకుముందే పలు సూచనలు జారీ చేశారు. ఈ మేరకు గుమ్మలక్ష్మీపురం మరియు బోద్దిడి లో ఉన్న చెక్ డాం కు ప్రెసిడెంట్ గా మండంగి రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ గా మండంగి శేషగిరి లు ఎన్నికయ్యారు. అలాగే ఢుమ్మంగి రిజర్వాయర్కు అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా పాలక కృష్ణారావు, మండంగి నాగేశ్వరరావు, మండల గడ్డ ఆనకట్టకు అధ్యక్ష ఉపాధ్యక్షుడిగా పాలక భాస్కరరావు, తాడంగి పకీరు, అలాగే మందగడ్డ ఆయకట్టుకు అధ్యక్ష ఉపాధ్యక్షులుగా మండంగి కళావతి, కుంభీరిక ఆరన్న, మంగళాపురం ఆయకట్టుకు అధ్యక్ష ఉపాధ్యక్షులుగా మండంగి బలరాం గూనగెంజి మన్మధ రావులు ఎన్నికయ్యారు. అలాగే రేగిడి గ్రోయిన్ కు అధ్యక్ష ఉపాధ్యక్షులుగా తోయక మిన్నారావు, తోయక జయ ,సీమలగూడ ఆనకట్టకు అధ్యక్ష ఉపాధ్యక్షులుగా ఎప్పరిక మన్మధురావు, మండంగి ఉషా, టోంగలగేడ్డ ఆనకట్టకు అధ్యక్ష ఉపాధ్యక్షులుగా మండంగి కోటేశ్వరరావు, మండంగి శ్యామల రాములు ఎంపికయ్యారు. అలాగే వంజరాపు గూడ చెక్ డాం కు అధ్యక్ష ఉపాధ్యక్షులుగా పువల జోగులు, వంజరాపు లక్ష్మణరావు, ఊర ట్యాంక్ కు అధ్యక్ష ఉపాధ్యక్షుడిగా గౌడు మంగులు, తోయక రాఘవులు, ఎర్ర ట్యాంకుకు హోరిక కుసుమ గౌడ్ నేలకొండలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తాసిల్దార్ శివన్నారాయణ, డిప్యూటీ తాసిల్దార్ ఎన్.శేఖరం లు తెలిపారు. ఎన్నికలు పూర్తయిన తర్వాత గెలుపొందిన సంఘాల అధ్యక్ష ఉపాధ్యక్షులకు ఎన్నికల అధికారులు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎంపీడీవో ఎస్ సాల్మన్ రాజు, ఏ టి డబ్ల్యూ ఓ బి సురేష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి సిహెచ్. ప్రసాద్ రావు, విఆర్వోలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలల పనితీరు భేషుగ్గా ఉన్నాయి

– కోరాపుట్ జిల్లా ఉన్నత పాఠశాల టీచర్, స్టేట్ రిసార్ట్స్ పర్సన్ బాసిక్ నాయక్



గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పాఠశాలల పనితీరు చాలా భేషుగ్గా ఉన్నాయని ఒడిస్సా రాష్ట్రం, కోరాపుట్ జిల్లా హైస్కూల్ టీచర్, స్టేట్ రిసోర్స్ పర్సన్ బాసిక్ నాయక్ కొనియాడారు. శు క్రవారం ఆమె తమ పాఠశాలను సందర్శించి పాఠశాలలో పనితీరు, విద్యార్థులకు బోధిస్తున్న తీరును చూసి ఆకర్షితులయ్యారు. పాఠశాల సమయం, ప్రేయర్,పరిసరాలు,ఎడ్యుకేషన్ ను చూసి ఎంతో ఆనందించారు. విద్యార్థులు చేసిన ప్రేయర్ చూసి ఎంతో ఆనందించారు.ఇంత ఇంటీరియర్ లో కూడా ఈ విధంగా పాఠశాలల పనితీరు ఉందంటే చాల సంతోషంగా ఉందని అన్నారు. పాఠశాల ఆకర్షణీయంగా ఉందని, విద్యార్థుల క్రమశిక్షణ కూడా బాగుందని కొనియాడారు. ఆంధ్రలో స్కూల్స్ చక్కగా ఉన్నాయని అభినందించారు. ఈ విధంగానే తమ ప్రాంతాల్లో కూడా పాఠశాలల పనితీరు అభివృద్ధి పరచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాలక దేవానంద్, ఉపాధ్యాయులు గణేష్,మరియు మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులు ఉన్నారు.

# చింతాడ సాగునీటి సంఘం ఎన్నిక వాయిదా

మిగిలిన సాగునీటి సంఘాల ఎన్నికలకు ప్రశాంతంగా జరిగాయి: బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు

బొబ్బిలి, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్



బొబ్బిలి మండలం లో శనివారం జరిగిన 18 సాగునీటి సంఘాల ఎన్నికలకు గాను చింతాడ మినహా మిగిలిన 17 సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతాడ సాగునీటి సంఘం ఎన్నికలకు సంబంధించి ఇరు వర్గాలు ఒక అంగీకారం కుదరక పోవడం తో ఎన్నికల లో పాల్గొనలేదు. ఈ ఎన్నిక ఎప్పుడు జరుగుతుందో తరువాత తెలియ చేస్తామని చెప్పారు. మిగిలిన 17 సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఎం. శ్రీను, ఎన్నికల డిటి గౌరీ శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# వెంగళరాయ సాగర్ ఛానల్ సాగునీటి సంఘం చైర్మన్‌గా వాసిరెడ్డి



బొబ్బిలిరూరల్, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్

మండలం లోని వెంగళరాయ సాగర్ ఛానల్ సాగునీటి సంఘం చైర్మన్ గా తెలుగు దేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని డిటి దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ మేరకు దిబ్బగుడ్డివలస గ్రామంలో శనివారం సాగునీటి సంఘాల ఎన్నికలు జరిగాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ చైర్మన్ గా వాసిరెడ్డి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు గా వడ్డీ కామేశ్వరి ఎన్నికయ్యారని చెప్పారు. ఎన్నికైన వారికి ధృవీకరణ పత్రాలను దుర్గా ప్రసాద్ అందజేశారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్ వాసిరెడ్డి మాట్లాడుతూ రైతులకు సకాలంలో సాగు నీరు అందజేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనకు ఈ పదవి రావడం పట్ల ఎమ్మెల్యే బేబినాయన కు కృతజ్ఞతలు తెలిపారు.

# మరణానంతరం జీవం

– ఉపాధ్యాయురాలు ఆరంగి విజయ్ కుమారి దాతృత్వం

శ్రీకాకుళం, డిసెంబర్ 14 , మేజర్‌న్యూస్



వైద్య విద్యార్థుల ప్రయోగాలకు తన పార్థివదేహాన్ని దానం చేస్తూ ఆరంగి విజయ్ కుమారి (58) అనే ఉపాధ్యాయురాలు మానవతా దృక్పథానికి నిదర్శనంగా నిలిచారు. తాను మరణించిన తర్వాత తన భౌతిక దేహాన్ని ఎంబీబీఎస్ విద్యార్థుల ప్రయోగాలకు అందజేయాలని 2023లో ముందే నిర్ణయించుకున్నారు. తన మరణానంతరం తన భౌతిక దేహాన్ని వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ప్రయోగాల నిర్వహణకు అందజేయాలని అంగీకార పత్రం సమర్పించి ఉన్నారు. శ్రీకాకుళం వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. సి. రవి వెంకటాచలం ఈ విషయాన్ని తెలియజేశారు. ఆరంగి విజయ్ కుమారి కుటుంబం గతంలో కూడా ఇలాంటి దాతృత్వం ప్రదర్శించినట్లు తెలిపారు. ఈ నెల 14న ఉదయం ఆమె కుమారుడు ఆమె పార్థివదేహాన్ని రిమ్స్ వైద్య కళాశాల అనాటమీ విభాగానికి అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఆమె చికిత్స పొందుతూ అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె తీసుకున్న ఈ నిర్ణయం వైద్య విద్యార్థులకు ఉపయోగపడటమే కాకుండా, ఇతరులకు ఆదర్శంగా నిలిచింది. ఈ సందర్భంగా వైద్య కళాశాల సిబ్బంది డాక్టర్ కెవి రాంప్రసాద్, డాక్టర్ ఎం హేమ రాధిక, డాక్టర్ తరణి, అధ్యాపకులు, సిబ్బంది ఆరంగి విజయ్ కుమారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ లోక్ అదాలకు 56 కేసులు పరిష్కారం

గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్

కురుపాం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టుకు సంబంధించి జాతీయ లోక్ అదాలత్ ను శనివారం స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో నిర్వహించారు. ఈ మేరకు లోక్ అదాలత్ చైర్మన్ స్థానిక ఫస్ట్ క్లాస్ కోర్టు మెజిస్ట్రేట్ జే.శౌమ్య జోసిఫిన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ లోక్ అదాలత్ లో కురుపాం కోర్టుకు సంబంధించిన 54 కేసులను పరిష్కరించారు. ఇందులో ఎక్సైజ్ శాఖకు సంబంధించి 22 కేసులను, ఐపిసికి సంబంధించిన కేసులలో 4, పి ఎల్ సి కి సంబంధించినవి 2, ఎస్టిటి సి కి సంబంధించిన 26 కేసులను, దీనిలో పరిష్కరించారు. జాతీయ లోక్ అదాలత్ సభ్యులుగా స్థానిక కోర్టు న్యాయవాది బరాటం చంద్రమౌళి, ఎస్జీవో గౌటారి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన సహస్ర పూర్ణచంద్ర మహోత్సవం

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్



శ్రీకాకుళం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్

శ్రీకాకుళం పిఎన్ కాలనీలో వరసిద్ధి వినాయక పంచాయతన దేవాలయంలో శనివారం ప్రారంభమైన సహస్ర పూర్ణచంద్ర దర్శన శతాభిషేక మహోత్సవ కార్యక్రమంలో శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు, పండితులు స్వాగతం పలికి వేదమంత్రాలతో అర్చనలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సహస్ర పూర్ణచంద్ర దర్శన మహోత్సవ కార్యక్రమం శని, ఆది, సోమ మూడు రోజులపాటు పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారని ప్రత్యేక పూజలులో కూర్చున్న డాక్టర్ నిక్కు అప్పన్నదంపతులు, వేదపండితులు నిర్వాహకులు తెలియజేశారు. ఈ పూజ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, నిర్వాహకులు, స్థానిక కూటమీ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్కులపేట సాగనీటి సంఘం ఎన్నిక ఏకగ్రీవం



ఆమదాలవలస రూరల్, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్

ఆమదాలవలస మండలంఅక్కులపేట సాగునీటి సంఘానికి శనివారం ఎన్నికలు నిర్వహించగా, ఏకగ్రీవం జరిగాయి. ఈ సంఘానికి మొత్తం 11ప్రాధేసిక సభ్యులు తెలుగుదేశం పార్టీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది సంఘ చైర్మన్ గా తమ్మినేని శ్రీధర్, ఉప చైర్మన్ గా సంపతీరావు నరేష్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతి, టీడీపీ నాయకులు బొడ్డేపల్లి లక్ష్మీనారాయణ, సంపాతిరావు మురళి, శ్రీరాంమూర్తి, నాగేశ్వరావు, జ్యోతిశ్వరావు, అప్పారావు పాల్గొన్నారు.

# కిల్లాం సాగునీటి సంఘ అధ్యక్షులుగా శిమ్మ చంద్రశేఖర్

నరసన్నపేట, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్

నరసన్నపేట మండలం కిల్లాం సాగునీటి వినియోగదారుల సంఘం సభ్యుల ఎన్నిక ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారి ఉప్పాడ శాంతారావు తెలియజేశారు. 12 టీసీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులు, సాగునీటి సంఘ అధ్యక్షులుగా శిమ్మ చంద్రశేఖర రావు, ఉపాధ్యక్షులుగా ఎట్రాజు కేశవరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసిన అధ్యక్ష, ఉపాధ్యక్షులు సాగునీటి కాలువల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు.





# ఉత్తమ అధ్యాపకుడు అప్పన్నకు ఎమ్మెల్యే ఘన సన్మానం



నరసన్నపేట, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్

నరసన్నపేట జూనియర్ కళాశాలలో వృక్ష శాస్త్ర అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న ఆరంగి అప్పన్న నవంబర్ 11వ తేదీ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డును అందుకున్నారు. కాగా శనివారం నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ఆరంగి అప్పన్నను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఉత్తమ అధ్యాపక అవార్డు మరింత బాధ్యత పెంచిందని విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఆరంగి అప్పన్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నీటి సంఘం అధ్యక్షురాలుగా రాజరత్నం

మెలియాపుట్టి, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్



మెలియాపుట్టి మండల కేంద్రంలో చింతల గాదింగల చెరువు నీటి సంఘం ఎన్నికలలో నీటి సంఘం అధ్యక్షురాలుగా అనపాన రాజరత్నం, ఉపాధ్యక్షులుగా గేదెల జీవరత్నం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి పీ.వీ. నాని బాబు తెలిపారు. అలాగే మెంబర్లుగా ఎరుసు నల్లయ్య రెడ్డి ,మాడుగుల ఉపేంద్రరావు, ఉర్లాన హరికృష్ణ, ఎన్ని చిన్న బాబు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికలలో విజయం సాధించిన వారికి మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అనపాన రాజశేఖర్ రెడ్డి , ఏరుసు శ్రీనివాస్ రెడ్డి, మాలతి శ్రీధర్ రేఖానవాసు, పమ్మిన చంద్రశేఖర రావు, కర్రీ రాము , సచివాలయ ఉద్యోగస్తులు, రైతులు తదితరులు అభినందనలు తెలిపారు.

# కోర్టులచుట్టూ తిరుగుతూ ఎంతో విలువైన కాలాన్ని, వ్యయాన్ని వృథా చేసుకోకండి

ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, చైర్మన్, జూనైద్ అహ్మద్ మౌలానా

శ్రీకాకుళం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్




కోర్టులచుట్టూ తిరుగుతూ ఎంతో విలువైన కాలాన్ని, వ్యయాన్ని వృథా చేసుకోకుండా, పంతాలు పట్టింపులు వీడి రాజీపడి లోక్‌అదాలత్ ల ద్వారా కేసులు పరిష్కరించికోవాలని శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, చైర్మన్, జూనైద్ అహ్మద్ మౌలానా కోరారు. శ్రీకాకుళం జిల్లా న్యాయస్థానం ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ప్రజలు లోక్‌అదాలత్ లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా మొత్తం మీద 19 బెంచీలు నిర్వహించామని అలాగే రాజీ పడదగ్గ క్రిమినల్ మరియు సివిల్ కేసులు జిల్లా అంతటా అదాలత్ ల్లో పరిష్కారం అయ్యాయని అన్నారు. లీగల్ సర్వీసులను ప్రజల వద్దకు చేరేలా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమ్స్ వారిని, పారా లీగల్ వాలంటీర్స్ నియమించామని వీరి ద్వారా ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కరించేందుకు మార్గం సుగమం అయిందన్నారు. గత మూడు నెలల క్రితం నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్ ద్వారా 1700 కేసులు పరిష్కరించడం జరిగిందని అదే తరహాలో ప్రస్తుతం భారీ సంఖ్యలో కేసులు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. లోక్‌అదాలత్ ల్లో ఇచ్చిన తీర్పులు అంతిమతీర్పులు అని వీటిపై అప్పీల్ చేసే అవకాశం ఉండదని జిల్లా జడ్జి స్పష్టం చేశారు. అనంతరం కచ్చిదారులకు ఆహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి న్యాయ సేవాధికార సంస్థ ఆర్ సన్యాసినాయుడు , నాలుగవ అదనపు జిల్లా జడ్జి ఎస్ఎం ఫణి కుమార్, సీనియర్ న్యాయవాది ఇందిరా ప్రసాద్, వివిధ న్యాయస్థానాల న్యాయమూర్తులు, న్యాయవాదులు, కక్షి దారులు పాల్గొన్నారు.

# ఏడుంపులుగెడ్డ నీటి సంఘ అధ్యక్షునిగా తాడ్డిశ్రీనివాసరావు

రామభద్రపురం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్



మండల పరిధిలో కోటశిర్లము ఏడుంపులగెడ్డ సాగునీటి సంఘ నీటి అధ్యక్షునిగా తాడ్డిశ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సంఘానికి ఆరు టీసీలు ఉండగా ఏకగ్రీవగా ఎన్నుకున్నారు వైస్ ప్రెసిడెంట్ గా టి శ్రీనివాసరావు ఆరికతోట డైరెక్టుగా అంపోలు ఉమా నాయుడు కేంగవ సింగణపల్లి నారాయణదుప్పలపూడి బొబ్బిలి రమేష్ మామిడి వలస రథాల అప్పలనాయుడు బూసా యవలస 6టీ సీలు ఈ ఏకగ్రీవంగాఎన్నికఅయినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు.శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే సాగునీటి కాలువలు పంట పొలాలకు నీరు వచ్చే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారుఏడుంపులు గెడ్డ ద్వారా ప్రతి రైతుకు నీరు వచ్చేలాగా నా వంతు కృషి చేస్తానని అన్నారు నన్ను అధ్యక్షులు ఎన్నుకున్నందుకు ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు ఈ కార్యక్రమంలో రైతుల 50 మంది పాల్గొన్నారు.

# కొత్తూరు మండలంలో నీటిసంఘాల ఎన్నికలు ప్రశాంతం







కొత్తూరు, డిశంబర్ 14, మేజర్‌న్యూస్

కొత్తూరు మండలంలో నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయ24 నీటి సంఘాలకు వసప 1కి ఒకటి నుండి ఆరు, కొత్తూరు టి సి 2, అంగూరు టి సి 4, వెంకటాపురం టి సి 2, మాతల టి సి లు 2 ,3,4,లకు ఎన్నికలు జరిగాయి.మిగిలిన సంఘాలకు ఏకగ్రీవం గా ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బహిష్కరించింది. మండల కేంద్రమైన కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులుగా గోగుల చిట్టిబాబు, వైస్ చైర్మన్ గా లోతుగెడ్డ ఆనందరావు, కర్లెమ్మ సంఘానికి అధ్యక్షులు గా బోర శ్రీరాములు, ఉపాధ్యక్షులు పడాల వెంకటకృష్ణ, వసప 1 అధ్యక్షులు ఒలు రౌతు వెంకటరావు, ఉపాధ్య క్షులు గేదెల కాంతా రావు, నేరడి గేదెల భాస్కర రావు, పడాల తిరుపతి, గురండి 1బోర రాజేశ్వరరావు , ముంజేటి ప్రకాశరావు ,గురండి 2 అంబటి నరసింహు లు, జి విశ్వనాధం, కడుము కిల్లారి జగన్నాధం బూరాడ భాస్కరరావు , కడుము 2, బూరాడ లక్ష్మీనారాయణ, బూరాడ వరహాలు ,రాయల సబ్బి రమేష్ బలగ గణపతి, ఖురిగాం 2 పొత్తర కొండ భీమరాజు, పతివాడ శేఖరరావు ,ఖురిగాం గెల్లంకి అప్పారావు సదర కాంతారావు , మాతల కే చంద్రశేఖరరావు ఆర్ రమేష్, వెంకటా పురం బుచ్చి సోమేశ్ సన్నిబోయిన లక్ష్మణరావు , సిర్సువాడ యన్ భాస్కారరావు రత్నాలమ్మ ,సిర్సువాడ వి చిట్టీన్న పిన్నింటి రఘుపతి నాయుడు , ఆకుల తంపర 1 బండి దాలయ్య , చల్ల మురళీధర రావు, ఆకులతంపర 2,జి జోగారావు మంగి ఈశ్వరరావు, బమ్మిడి గూన చలపతి రావు వి శ్రీనివాసరావు ,లబ్బ బామిడి సుందరరావు వాలిపల్లి దశిమి, కుంటిభద్ర ఏ లక్ష్మణరావు టి ఆనందరావు,మదనాపురం అంపిలి రఘువరం కొంచాడ లోకనాధం నాయుడు ,అంగూరు వాన ఈశ్వరరావు జంక భుజంగరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# పేకాట శిబిరంపై దాడి..



నరసన్నపేట, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్

నరసన్నపేట మండలం జమ్మూ గ్రామంలో ఒక రైస్ మిల్లు వద్ద నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఎస్సై దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేసి ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 1300 రూపాయలు నగదు ఒక సెల్ ఫోను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.